కీర్తిశేషులైన శ్రీ కందుల శ్రీమన్నారాయణగారిచే స్థాపింపఁబడియె.

సంపుటము. II | ఆగష్టు 1912. | సంచిక. 4.

# మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

## సచిత్ర మాసపత్రిక

రాజమహేంద్రవరము

పత్రికాసంపాదకులు

నాళము కృష్ణారావు

సత్యవోలు అప్పారావు.

సత్యవోలు అప్పారావుచే

శ్రీవిద్యానిలయ ముద్రాశాలయందు

ముద్రింపించి ప్రకటింపబడియె.

రాజమహేంద్రవరము.

1912.

# విషయములు

## I. పద్యములు.


| | | |
|---|---|---|
| 1. | ఆనందశతకము | సూరాబత్తుల సూర్యనారాయణగారు. |
| 2. | ఆర్యసూక్తిముక్తావళి | సత్యవోలు అప్పారావుగారు. |
| 3. | ఆశుధార | శతావధాని, పిశుపాటి చిదంబరశాస్త్రిగారు. |
| 4. | అనసూయ | మంగిపూడి వేంకటశర్మగారు. |
| 5. | నీతిబోధకచంపకమాలిక | శ్రీపతి భాస్కరశాస్త్రిగారు. |


## II. సారస్వతము.


| | | |
|---|---|---|
| 6. | అనాథాభ్యుదయము | కవుకొండల వేంకటరావుగారు. |
| 7. | పున్నాబాయి | సత్యవోలు అప్పారావుగారు. |
| 8. | ధర్మజపట్టాభిషేకము | అయ్యంకి వేంకటరమణయ్యగారు. |


## III. వాఙ్మయము.


| | | |
|---|---|---|
| 9. | కురుపాండవదాయభాగవిమర్శనము | కవిరాజు, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు. |
| 10. | ఆంధ్రశాకుంతలవిమర్శనము | " " " |
| 11. | ఆంధ్రశాకుంతలవిమర్శనిరసనము | తోలేటి వేంకటసుబ్బారావుగారు. |


## IV. మతము—సంఘము.


| | | |
|---|---|---|
| 12. | బ్రాహ్మసమాజచరిత్రము | పులగుర్తి వేంకటసుబ్బారావుగారు. |
| 13. | దేవేంద్రనాథచారిత్రము | అత్తిలి సూర్యనారాయణగారు. |


## చిత్రపటములు.


శ్రీ కృష్ణ రా య భా ర ము

ధ ర్మ జ ప ట్టా భి షే క ము

## రాజపోషకులు

1. శ్రీరాజా రావువేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు.
2. శ్రీరాజా నాయని వేంకటరంగారావుబహద్దరువారు. మునగాల.

## పోషకులు

1. శ్రీయుత శ్రీకొవ్వూరి చంద్రారెడ్డిగారు, జమీందారు. నిడదవోలు.
2. ,, శ్రీకలిదిండి వేంకటరామరాజుగారు ,, ,,
3. తమ్మన మాణిక్యముగారు ఏలూరు.
4. శ్రీరాజా కాళేపల్లి అచ్యుతరామయ్య బహద్దరుగారు. యాదవోలు.
5. ,, శ్రీమోతే గంగరాజుగారు. జమీందారు. ఏలూరు.

## అభిమానులు

1. శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు. ఏలూరు.
2. ,, శ్రీఉయ్యూరు మైనరు జమీందారుగారు. చెన్నపురి.
3. ,, చుండూరు శ్రీరాములుగారు. ఏలూరు.
4. శ్రీరాజా వెలుగోటి ముద్దుకృష్ణయాచేంద్ర బహద్దరు. వేంకటగిరి.
5. ,, బులుసు బుచ్చిసర్వారాయడుబహద్దరు. కపిలేశ్వరపురము.
6. శ్రీయుత డి. పానకాలరావుగారు. కోయంబత్తూరు.
7. ,, రావుబహద్దరు రఘుపతి వేంకటరత్నమునాయుడుగారు. కాకినాడ.

# చందా వివరము.

| | | |
|---|---|---|
| చందాదారులకు | వత్సరమునకు | రు 3 |
| అభిమానులకు | ,, | 5 |
| పోషకులకు | ,, | 10 |

రాజపోషకుల యాదరణము వారియనుగ్రహాధీనము.

మాదిరిపత్రిక వలయువారు 4 అణాల పోస్టుబిళ్ళలఁ బంపవలయును.

# ప్రకటన పద్ధతి

| | పుటకు. | | | అరపుటకు, |
|---|---|---|---|---|
| వత్సరమునకు | రు 30 | ... | ... | రు 18 |
| అర్ధ వత్సరమునకు | 18 | ... | ... | 10 |
| మూడుమాసములకు | 10 | ... | ... | 6 |
| మాసమునకు | 3-8 | ... | ... | 2-8 |

శా. నే నీలోకమునందు మంచికొఱకై నిక్కంబ వర్తింపఁగాఁ
బూనన్మేలును బొందవచ్చు నను మన్ బుద్ధిన్ విచారించి యెం
తే నిర్దోషపుఁగృత్యముల్ సలిపినన్ జిక్కుల్ తటస్థించె న
య్యా! నిర్మూలముఁ జేయఁ దోడుపడవే! యానందతేజోమయా!

మ. భవనాశా! భువనైకపోష! సుఖదా! బాహ్యాంతరవ్యాపకా!
రవికోటిప్రతిమానతేజ! వరదా! రాజత్కృపాసాగరా!
భువనాధార! పరాత్పరా! హితకరా! పూర్ణప్రభాశ్రీకరా!
యవివేకప్రవిభంజనా! నుతగుణా! యానందతేజోమయా!

శా. ఏలీలన్ జరియింప నీకు ముదమో యేలీల నెం దుందువో
యేలీలన్ నిను గొల్వఁ దృప్తి యగునో యేలీల గాన్పింతువో
యేలీలన్ గృప జూపి కావఁ గలవో యేలీల నిన్ జేర్తువో
యాలోచించి వచింపవయ్య వరదా! యానందతేజోమయా!

మ. మనుజుం డై జనియించినందులకు దుర్మార్గంబునన్ బోక పా
వనచారిత్రముతోడ జ్ఞానమయుఁ డై వర్తించి నిన్ గొల్చినన్
మును దాఁ జేసినపాతకం బెడలఁగా ముక్తుం డగున్ జుమ్మి యే
యనుమానంబును లేదు దీన నిఁక నో యానందతేజోమయా!

శా. నాకర్మంబు బలీయ మౌకతన సాద్రిం బైనయాపత్తు నన్
సోకన్ బాధ సహింప లేక మదిలో శోకించుచున్ మూఢతన్
జీకాకొందుచునుంటి దానిఁ దొలఁగం జేయంగదే ప్రాప వై
యాకార్యం బన నెంత నీకు విను వో యానందతేజోమయా!

మ. మితి లే కున్నవి చెడ్డకార్యము లహో మే లంచు నేఁ జేసినన్
వెతలన్ మున్గుచుఁ జింతతోడను సదా వేసారి వేసారి యే
గతి లేమిన్ జెడిపోదుఁ గానఁ గొలుతున్ గాపాడి దుర్బుద్ధులన్
హతమున్ జేయుచుఁ జిక్కు దీర్పఁ గదవే యానందతేజోమయా!

శా. నాక్రోధంబు నడంప శాంతగుణమే నా కున్న నెందేని భూ
చక్రంబందున శత్రు వుండఁ గలఁడా? స్వామీ! యపాయంపుఁదా
వాక్రోధం బెడలించి శాంతగుణ మీయం జూడుమా ప్రాపవై
యాక్రందించెద దాని కేను సదయా! యానందతేజోమయా!

మ. లసు వౌమాటలచేత మిక్కుటముగా లాలించి విశ్వాస మొం
తో ఘటిల్లంగను సంచరించి తుదకున్ ద్రోహం బొనర్పంగఁ బొం
చి ఘృణన్ దూరము చేసి మానవుల గాసిం బెట్టుదుర్మార్గ లో
యఘనాశా! పర మందఁ గల్గుదురొకో! యానందతేజోమయా!

శా. ఈపాపిష్టపుజన్మముల్ మొదట నాకిష్టంబు నేఁ గోరుచున్
నీపాదంబుల నాశ్రయించితినొకో నిష్కల్మషా! చెప్పు నా
కీపాట్లేటికి తెచ్చిపెట్టితివి నీ కేయోగ్గు గావింపలే
దాపావిల్లినచొట్ట బాపఁగదవే యానందతేజోమయా!

మ. గణుతింపన్ శతవర్షముల్ మిత్తిగఁ బల్కన్ వింటిమా చూడఁగన్
క్షణమైనన్ సత మంచు నమ్మఁ జన దీజన్మంబు సాటించి స
ద్గుణమొందింపక బుద్ధి చూపక సదా దుర్బుద్ధితో నుండి ని
న్నణుమాత్రంబు తలంపఁబోరు చెపువా రానందతేజోమయా!

శా. నీకున్ జెప్పెడి దేమి లే దయిన నానిర్భాగ్యచిత్తంబు తా
రాకాపిం బలె పట్టు వట్టి యిడుముల్ రానీకుమా యంచు నీకున్
లోకాధీశ్వరు వేడఁగా దొడఁగె నాలోపంబు మన్నించి నీ
వాకోర్కెన్ నెరవేర్చి కావఁ గదవే యానందతేజోమయా!

మ. పతితున్ ధార్మికుఁగా నొనర్త వనుచున్ బల్కంగ నాలించి స
మ్మతితో నీపదదాస్యమే నెపుడు నేమం బొప్పఁ గావింతు స
ద్గతిఁ జూపించి మదంబు నించి కృపతోఁ గాపాడు మోరక్షకా!
యతిదీనుండ నుపేక్ష సేయకు సుమీ! యానందతేజోమయా!

# ఆర్యసూక్తిముక్తావళి.

క. శరణం బని వచ్చిన భీ । కరశత్రుని నయినఁ బ్రీతిఁ గావఁగ వలయుం
గరుణాపరుల తెఱం గిది । యిరవుగ సరి గావు దీని కేధర్మంబుల్.

క. వినుఁ దుర్వినయాత్మకుఁ డగు । జనుఁ దుజ్జ్వల మైనసిరియు సద్విద్యయుఁ గ
ల్గిన నదియు మెలఁగ నేరక । చెనఁటి తెఱంగునకుఁ జొచ్చి చెడిపోవుఁ దుదిన్

తే. పిఱికితనము నేమఱుటయు మఱపతనము । మెత్తఁబాటును గార్యంబు నెత్తిఁ
నేరమియు విషయంబులఁ గూరుటయును। గలుగుపతికి నుండదు సిరి దొలఁగి

క. క్రమమున బాహ్యేంద్రియక । ర్మము లెల్లను వదల విడిచి మహితసమాధి
క్రమదశ నుండె నివాత । స్తిమితం బై వెలుఁగు చున్నదీపముపోలెన్.

క. క్షమయు నహింసయు సత్యము। సమతయు నింద్రియజయంబు శమముఁ బరి
గమును దపోలక్షణములు । గ్రమమున నిన్నియును నూర్ధ్వగతికారణముల్.

శా. అన్యాయార్జిత మైనవిత్తమునఁ జేయం బూనుదానంబు మూ
ర్ఖన్యాయం బది దావఁ జేసి ఫలపాకం బేమియున్ లేదు యు
క్తన్యాయార్జిత మించుకంత యయినం గాలంబు దేశంబు స
మ్మాన్యం బై తగఁ బాత్రియోగమున సౌమ్యం బై ఫలించుం దుదిన్.

ఆ. ఆత్మధర్మనిరతు లైనపుణ్యాత్ములు । దుర్లభులు సమస్తదురితములును
శాంతిఁ బొందు వారిసంసర్గమునఁ దీర్ఘ । భూతమతులు వారు భూతలమున.

ఆ. ప్రియము నప్రియంబుఁ బె ల్లగుసౌఖ్యదుః । ఖములుం భూతభావికార్యములును
నెవ్వనికి సమంబు లివి సర్వథని యనఁ। బరఁగుఁ జువ్వె యట్టి భవ్యుఁ డనఘ.

క. మన్నన నుబ్బక యవమతి । ద న్నొందిన నుక్కఁ బడక ధరణీశుకడఁక
ము న్నున్నయట్ల మెలఁగివ। యున్నరునకు శుభము లొదవు నాపద లడఁగున్.

ఆ. యోగ్యతృష్ణఁ దగిలి యుచితంబు గొలఁది మై । నడచునట్టివారు బెడిదములకు
నంత సొత్తు శెట్లు సంతాపకారుల । క్రాక పెనఁకువలు సుఖంబు లగునె.

క. బలవంతుఁడు పై నెత్తిన । బలహీనుఁడు, ధనము గోలుపడినయతఁడు, మ్రు
చ్చిల వేచువాఁడుఁ, గాముఁ । కులచిత్తుఁడు నిద్ర లేక కుందుదు రధిపా.

క. కోపము, నుబ్బును, గర్వము, । నాపోవకయునికియును, దురభిమానము, ని
ర్వ్యాపారత్వము ననునివి । కాపురుషగుణంబు లండ్రు కౌరవనాథా.

# ఆర్యసూక్తిముక్తావళి.

క. నడవడి యనుమున్నీటిం । గడవం బెట్టంగ నోడ కరణిం దగి తా
నోడఁగూడదు ననిన సత్యము । గడచినగుణ మింక నొండు గలదే యరయన్. 166

ఆ. కమియఁ బండ కుండఁ గాయఁ గోసినఁ జవి । చేటె కాదు విత్తుచేటుఁ గలుగుఁ
బక్వ మగుడుఁ గోయ ఫల మిచ్చుఁ జెడదు బీ । జంబుఁ గార్యసిద్ధిచంద మిట్లు. 167

తే. మాలకరిపుష్పములుగోయుమాడ్కిఁ దేఁటి । పువ్వుఁ దేనియఁ గ్రోలెడుపోల్కి నెదురు
గందకుండఁగఁ గొనునది కార్యఫలము । బొగ్గులకుఁ బోలె మొదలంటఁ బొడువఁ జనదు. 168

ఆ. కలహ మగుడు లక్ష్మి గావించుఁ బ్రాణహా । నియును జేయు నింత నిక్కువంబు
పలువు రొకని కోడి పొటుట బల్లిదు । లనదచేతఁ జెడుటయును ఘటించు. 169

క. పగవారియింటఁ గుడిచిన । నగుఁ దమ కనుమాన మమృత మైనను దారం
బగతురకుఁ గుడువఁ బెట్టఁగఁ । దగ దొడళుల కెప్పు డెవ్విధము వాటిలునో. 170

క. దొరఁకొని పుణ్యముఁ బాపము । నరుఁ డర్థిం జేయుచుండ నడుమ నొకంటన్
వెర వెడలి తప్పినను ద । త్పరిణతిఫల మొందు నండ్రు ధర్మవిధిజ్ఞుల్. 171

ఉ. సారపుధర్మమున్ విమలసత్యముఁ । బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొంద లేక చెడఁ బాలివి యైనయవస్థ దత్సు లె
వ్వార లుపేక్ష సేసి రది వారలచే టగుఁ గాని ధర్మని
స్తారక మయ్యు సత్యశుభదాయక మయ్యును దైవ ముండెడున్. 172

క. బలవంతులబలములు న । గ్గల మగుబల మెదురఁ గలుగఁగాఁ గీడ్పడు నే
కొలఁదులవారికి గర్వము । నిలుచునె నయమార్గవృత్తి నిలిచినభంగిన్. 173

చ. బవరము సేయు చుండియును భాషణముల్ దగఁ బల్కుచుండఁగా
నవినయవృత్తి మై వలవ దాయుధ మార్చుటఁ దాఁకి పడ్డఁ గై
దువు వడినం దొలంగినను దోర్బల మేది భయంబుఁ బొందినం
గవియక బీఱు వోయినను గాదు వధింపఁగ నెట్టిశత్రునిన్. 174

క. పురుషుఁడు సెడు నను వాఁడును । బురుషుఁడు సెఱుచు నని పలుకుపురుషుండును న
య్యిరువురు యవివేకుల య । ప్పురుషుఁడు సెఱుపండు సెడఁడు భుజవీర్యనిధీ 175

క. జ్ఞాతులు దమలోఁ బొందినఁ । జేతోమోదమున వెలిఁగి చెలువొందుదు ర
న్నీతిం బాసిన విగతవి । భూతిం గడకొఱవులట్లు పొగయుదు రధిపా. 176

# ఆశుధార

[శతావధాని, పిశుపాటి చిదంబరశాస్త్రి]

ఉ. తప్పులు లేక మార్దవము దప్పక చిప్పిల సద్రసమ్ము పెం
పొప్పఁగఁ శయ్యా వృత్తి జయ మొప్ప విలాసము గుల్కరింపఁ దా
మొప్పఁగ సత్కవిత్వము నహో యని పండితు లెల్ల మెచ్చఁగాఁ
జెప్పినఁగాక సద్యశము జేకురునే యిసి! బట్టుకైతచే ?

ఆ. వర్ణనీయ మేదొ వర్ణనీయము గాని
దేదొ యంచెఱుంగ కేదొ నోఁట
వచ్చునట్లు పేలువారలు కవు లైనఁ,
గవులు గానివారు గలరె భువిని?

ఉ. ఆశుకవిత్వ మన్న నిపు డందఱకుం బరిహాసపాత్రమై
పేశలభావశూన్య మయి వృత్తుల కామడదూర మై గ్రహా
వేశము రీతిఁ బట్టి పలవింపఁగఁ జేయుచుఁ గొందఱున్ వృథా
దేశము లెల్లఁ ద్రిప్పెదు క్షితిన్ నిరపత్రపవృత్తి నక్కటా!

గీ. యతులు గనిపెట్టి చూడ దుర్గతుల నొందెఁ
బ్రాసములు చూడఁ జూడ సన్న్యాసులయ్యె
ధర్మధర్మివిభేదంబు దగ్ధ మయ్యె
నార! నీ కెట్టిగతి పట్టె నాశుధార!

గీ. పదపటుత్వమ్ము నీకడఁ బనికిరాదు
సరసవాక్యమ్ము నా నీకు విరస మగును
రస మనెడిపల్కు విన్న నీరసము గల్గు
నార! నీ కెట్టిగతి పట్టె నాశుధార!

గీ. పద్య మని చెప్పుటకు నిన్ను వలను పడదు
గద్య మని చెప్పుటకుఁ గూడఁ గాన రాదు
చరణములు లేమి సరస మాసరణి లేమి
నార! నీకెట్టిగతి పట్టె నాశుధార!

గీ. పుల్లియాఁకులు గాని చీపురులు గాని
చెప్ప రా నట్టియది గాని సీ! యి దేమి
కాలమహిమమ్మొ! నీకు లక్ష్యమ్ము లయ్యె!
నార! నీ కిట్టిగతి పట్టె నాశుధార!

గీ. "ఇట్టినిర్భాగ్యసరణిమైఁ బుట్ట నేల?
పుట్టితిని బో మహాత్ములఁ బట్ట నైతి
నెట్టిగతి బట్టె" నంచు నీ వేడ్వఁ బోకు
మాశ్రియమ హేతు వన్నిఁటి కాశుధార!

ఉ. పండితు లైనవారలు శబా సని మెచ్చని కైత మేటి కిం
దుండెడుదప్పు లెన్నొ గణియింపఁగ శక్యము కాదు బ్రహ్మకే
నొండు సమర్థుఁ డౌనె తగుయోజన సేసిన దీనికన్న వే
రొండపకర్ష ముండ దని యూహమెయిన్ వచియింతు నిచ్చలున్

ఉ. ఎవ్వనిఁ బల్కరించిన "నీ దేమికవిత్వము? మూల నుండుమా
యవ్వ వచింప లేదె? రసమా? పదసౌష్ఠవమా? మృదుత్వమా?
నవ్వనివార లుందురె వినంగనె? దీని నిఁ కిట్టియాశువున్
బ్రవ్వ వచించి పామరులమ్రోల గడించుఁడు ద్రవ్య" మం చనున్

గీ. రసము పాండితియుఁ బదమార్దవము భావ
హావహేలలు భాసిలునట్లు కయితఁ
జెప్పసత్కవు లిట్టినిం జేర నీరు
హా! యిఁ కేఁటికి నీబ్రదు కాశుధార!

మ. అవధానమ్ముల ధారణాపటిమ యత్యాశ్చర్యసంధాయకం
బవురీతిన్ బ్రకటించి పండితులు వహ్వా! యంచు శ్లోకింప నుం
డ వలెన్ లేనియెడన్ రస మ్ములుక గ్రంథమ్ముల్ రచింపన్ వలెన్
నవ్వు లౌ వారికి రెండుపద్ధతుల యిక్కాలమ్ము నం దర్హముల్

# అనసూయ

## మంజరీద్విపద.

అనసూయతయె సద్గుణావళిలోన
నెరగుణం బని యెంచి నీతల్లిదండ్రు
లది నీకుఁ దప్పక యలవడుఁ గాక!
యని కోరుకొనుటనో యది గాక నీకుఁ
బొలుపారుసద్గుణపుంజంబులోన
ననసూయతాగుణం బభిమానజనక
మగుచు రంజిలుటనో యనసూయ యనుచుఁ
జిన్ననాఁటనె నీకుఁ బే రిడినారు
సంకల్పసిద్ధులు సత్యసంధులును
నైననీపితరులయామనోరథముఁ
దీరుచుటయొ గాక త్రిజగదీడ్యంబుఁ
బరమపావనమును భద్రపదంబు
నగుప్రభావమున కిమ్మై పతివ్రతల
తలమానికంబ వై తరుణులలోన
స్థిరకీర్తిఁ గాంచి భాసిల్లితి వహహా!
సాధ్వీమణీ! నీదుసద్గుణగణము
సంస్తుతింపఁగ సరస్వతి కైన వశమె!
నీదుపాతివ్రత్యనిరవద్యమహిమ
శుద్ధచిత్తములతో శోధింపఁ గోరి
తివిరి నీయింటి కేతెంచినయట్టి
యాత్రిమూర్తులను మహానుభావులను
జగములు సృజియించి సరణి రక్షించి
సమయింపఁ గలదివ్యశక్తియుక్తులను
మహిమను స్పృశించుమహితవర నుల

బాలకులను జేసి పాలిచ్చి పెంచి
వారలయిల్లాండ్రిప్రార్థనల్ గాంచి
వాసవాదులకయినారముల్ గాంచి
యామువ్వురును దొంటియాకారములను
దాల్చునట్టులు చేసి తన్మహామహుల
వినుతికిం బాత్రి యై విలసిల్లి తహహా!
వెండియును వారు నీవిమలపరిభావ
సంపదకును మెచ్చి సరసాత్ము లగుచు
మాతరో! నీశక్తి మమ్ము సంతోష
చిత్తులం గాం జేసెం జెలువు రాజిల్ల
వర మిచ్చెదము కోర వలయు నటన్న
వారిపరిసన్నభావమున కుప్పొంగి
కరములు జోడించి కర మర్థి మ్రొక్కి
యోసురేశ్వరులార! యోదివ్యులార!
మాతరో! యని నన్ను మన్నించి మీరు
గరిమం బిల్చినపిల్పు కల్ల గాకుండ
మీప ల్కమోఘ మై మీరెడునట్లు
రహిమీర నాదుగర్భమునన్ జనించి
నాముచ్చటలు దీర్చి నాజన్మపావ
నముం జేసి నన్ను ధన్యను జేయ వలయు
నని వేడి యీశ్వరునంశ దూర్వాసుం
డావిష్ణునంశ దత్తాత్రేయుం డల్ల
బ్రహ్మాంశమున శశి పరిభవింప నవ్వ
యానందమున మించి యాత్మేశుం డైన
యత్రిమహాముని కతికౌతుకంబుం
గూర్చిన నీభవ్యగుణము లెన్నంగం
దలంచుట హాస్యాస్పదం బగుం గాదె!

శుభశీల!' నీవంటి సుగుణవ్రతులును
ననసూయలును మహోదారచిత్తలును
భవ్యవృత్తలుఁ బతివ్రతలు వేవేలు
భరతవర్షమునందుఁ బ్రభవంబు నొంది
కమనీయతరకీర్తిఁ గందురు గాంత!
చంద్రుని గేరెడు సౌమ్యమూర్తులును
మెరసి దత్తాత్రేయు మీరుసాత్వికులు
ఘనుని దూర్వాసుఁ బల్కనితపోధనుల
నైన సత్పుత్రు లార్యావర్తమందు
నవతార మెత్తి సర్వావని మెచ్చ
వర్ధిల్లి ప్రఖ్యాతి వహియింత్రు గాంత!
భారతస్త్రీ లెల్ల భక్తిసంయుక్తి
నీపుణ్యచరితంబు నిరతంబుఁ జదివి
యాలరి నీసుగుణంబు లలవర్చుకొనుచు
భారతాభ్యుదయంబు భావింత్రు గాంత!
భారతీయస్త్రీలె పతిభక్తి యెల్ల
జగతికి నేర్పి పూజ్యతఁ గాంత్రు గాంత!

మం. వేంకటశర్మ.

# నీతి బోధక చంపక మాలిక

కుదురు సుమీ స్వరాజ్య మని గోరినవారు విశిష్టసేవఁ గు
ల్కుదురు సుమీ దృఢత్వము నకుంఠితశక్తిని దైవభక్తి సొ
క్కుదురు సుమీ సమిష్టిని సఖు ల్మది మెచ్చఁ గృపారసంబుఁ జి
ల్కుదురు సుమీ శ్రుతిస్మృతులలోఁ గలయర్థ మెఱింగి వేడ్కఁ బొ
ల్కుదురు సుమీ తపోనిధులకున్ వినయోక్తుల సత్కరించి మ్రొ
క్కుదురు సుమీ పరోపకృతి గొబ్బున సల్పుచుఁ గీర్తిసౌధ మె
క్కుదురు సుమీ సునీతి గలకోవిదు లెన్నఁగ సత్పథంబు బ్రొ
కుదురు సుమీ మహీసురులకున్ ధనసంపద లిచ్చి రక్తి ని
క్కుదురు సుమీ వినోదములకున్ వృథ బుత్తురు కాల మన్న సొ
ల్కుదురు సుమీ యధర్మమునఁ గోటి లభించినఁ జేత నంట జం
కుదురు సుమీ దురాత్ములనుఁ గోపము రేపుచు వీలు జూచి సూ
కుదురు సుమీ నయంబు గనుఁగొందురు నీచులఁ గన్నచోట గొం
కుదురు సుమీ బలాధికులకున్ వెనుదీయక వారిఁ గోట నొ
క్కుదురు సుమీ యుపాయము నిగూఢత సల్పుచు వైరిఁ గెల్చి త్రొ
క్కుదురు సుమీ దరిద్రులకుఁ గోర్కె లొసంగుచుఁ బ్రేమ మీర సొ
కుదురు సుమీ విచక్షణులగోష్ఠిసుధాంబుధి నోలలాడి క్రిం
కుదురు సుమీ సువార్తలనుకూలత వించు నరిష్ట మన్నఁ బొ
క్కుదురు సుమీ వివేకమును గూరిమి గల్గినసంఘ మెంచి వి
క్కుదురు సుమీ పరాంగనలకున్ విముఖత్వము నొంది యాత్మ స్రొ
క్కుదురు సుమీ తలం బెఱిఁగి కొమ్మని హుమ్మని వైరిసేనఁ దా
కుదురు సుమీ తనూజులను గొంటెతనంబున వర్తిలంగఁ గం
కుదురు సుమీ బుధావళిని గొల్చుచు దుర్గుణజాల మెల్ల డె
క్కుదురు సుమీ యడంకువలకున్ సమకూడనిదుష్టకోటిఁ గ్రు
క్కుదురు సుమీ నయాన్నములు కూరిమిమిత్రులతోడఁ గూడి మె
క్కుదురు సుమీ సుగీతసుధఁ గ్రోలుచు హా యని సంతసిల్లి సొ
క్కుదురు సుమీ యరిం గెలువ గుర్తెఱుంగుచు మిత్రునింట న
క్కుదురు సుమీ విపద్దశలఁ గుందెడిమిత్రులఁ జూచి తాము చి
క్కుదురు సుమీ యసత్పథముఁ గూడిన దుర్గుణకంటకాళిఁ జె
క్కుదురు సుమీ సభాస్థలిని గోష్ఠి యొనర్చుచు నీతియుక్తి జె
ఙ్కుదురు సుమీ యభీప్సితము కొల్లగొనం దగి మిత్రరత్నమా!

# అనాథాభ్యుదయము

## చతుర్థరంగము

[ఒకభవనము—వితంతువు ప్రవేశించుచు]

క. ఈనాఁటికి వినఁగల్గితి
వీనులకున్ విందుగాఁగ వెలఁదులు హిందూ
స్థానంబున ఘనకార్యము
లూని కృతార్థతను గాంచ నుండి రటంచున్.

ఆహా! నా కుత్సాహంబుఁ గొల్పుచు మత్సోదరీమణులు వివిధస్థలంబులనుండి వ్రాసంపినయీలేఖలం జూచుకొలంది నానందము డెందంబునఁ గ్రిందుకొనుచున్నది.

(అని యొకయుత్తరమును విప్పి)

అహో! గుణవతీ! బాలికోన్నతపాఠశాలాప్రథమోపాధ్యాయినీ! ఏ మని వ్రాసితివి?

"నెచ్చెలీ! ఈపాఠశాల బాలేందురేఖలీల దినదినాభివృద్ధిం దనరారుచున్నది. పురుషులు నిశ్శంకతోఁ దమబాలికలను బడికిఁ బంపుచుండిరి. గరిత లెట్టియరమరలును లేక విద్యలఁ గఱచుచుండిరి. అచిరకాలములో నియ్యది నిరుపమౌన్నత్యముం గాంచి సురుచిరకీర్తితో విలసిల్లును."

కా కేమి? గుణవతీ!

చ. అలఘువివేకముం గని మహోన్నతశీలవిశోభితాఢ్యలై
వెలఁదులె పాఠశాలలను విద్యల నేర్పుచు నుండఁ, బూరుషుల్
వెలఁదుల నంపఁగా నెటుల వెన్కకుఁ దీసెదువార? లింక న
వ్వెలదులు మాత్ర మేగతిని వెన్కకుఁ దీసెద రేగుదెంచఁగన్?

(మఱియొకజాబుం గొని)

కళావతీ! కళాశాలాప్రబోధినీ! ఏమని యంపితివి?

"సహోదరీ! ఈభవనంబునకుఁ బెక్కుమందియువతు లనుదినంబును దమకు వలనగు సమయంబుల నరుదెంచుచుఁ బనుల నేర్చుకొనుచున్నవారలు. అనేకులు తమకుమారీరత్నంబుల నిందుఁ జేర్చుచున్నవారు. దీనివిషయమై సవిస్తరముగా మఱియొకజాబునం దంపెద."

చెలీ! నిజము.

ఆ. వె. తీఱిక యగువేళ నూఱక కొఱగాని
నుడువులఁ బలుకుచు గడపుకంటె
కళల నేర్చు టొండె గ్రంథపఠన మొండె
కలిగి యుంట సతికిఁ గరము మేలు.

(మఱియొకజాబుం గొని)

ఆహా! అశ్వినీ! వైద్యశాలాప్రధానభిషజ్మణీ! ఏమని పల్కుచుంటివి?

"సోదరీమణీ! ఈదృశోద్యమంబు ప్రప్రథమం బైనను నత్యాశ్చర్యంబుగ యశస్సుఁ గాంచుచున్నది.

సీ. ఎవ్వేళ వలసిన నవ్వేళ విసువక రోగులయిండ్లకు నేగుకతన
నెద్దాని నడిగిన నద్దానికిని మాతృభాషనే వారితోఁ బలుకుకతన
నేరీతివ్యాధుల కారీతి ననుకూలము లగుమందుల నీయఁ గలుగుకతన
నెవ్వారు వచ్చిన నవ్వారలను బ్రీతి గలసి మెలసి యొద్ద మెలఁగుకతన
గీ. మే మొనర్చెడివైద్యంబె మే లటంచు
మే మొసంగెడుమందులె మెచ్చుకొనుచు
స్త్రీలు బాలురు నీవైద్యశాలయందె
యౌషధంబులఁ గొనుచుందు రనవరతము.

మఱియు నోసఖీమణీ! సంగీతము, చిత్రవస్తుప్రదర్శనము మున్నగువానిచే రోగార్తుల కార్తిని నివర్తింపఁ జేయుచున్నారము.

# అనాథాభ్యుదయకేళి.

అప్పు డప్పుడు గృహంబుల కరిగి స్త్రీలకుఁ బారిశుద్ధ్యము, శిశుపోషణము, శ
మున్నగువానిం గూర్చి బోధించు చున్నారము. కొలఁదికాలములో దీని కుపశా
నెలకొలిపి యెక్కుడుపనిఁ జేయ నున్నారము.''

అశ్వినీ! నీచర్య నుతింప పాతరంబు కాదు: మన మనుకొనినదానికంటె నధికం
బుని చేయుచున్న దానవు:

(అని మఱియొక జాబుం దీసి)

ఓహో! గంభీరవాణీ! వాక్సుధానిధీ! ఏ మని వాక్రుచ్చుచుంటివి?

"సహోదరీరత్నమా!

ఉ. పల్లెలు గ్రామముల్ మఱియుఁ బట్టణముల్ దగ సంచరించుచున్
దల్లుల కేను బోధన శతంబును సల్పుచు నుంటిఁ జేసి వా
రల్లము రంజిలంగ మనయుద్యమముల్ గ్రహియించి "యమ్మ! మే
మెల్లర మీకుఁ దోడ్పడుదు మిందుల'' కంచు వచించి రెంతయున్.

మన మొనర్చుకృషి యంతయు మనము ముందు స్థాపింపఁ బోవుసంఘమున
బునాది యై యొప్పఁ గలదు.''

సఖీ! నేనును నీజాబునకే యెదురు చూచుచుంటిని. త్వరలో నిన్నుఁ
మాటలాడెద. మనము స్థాపింపఁ బోవుసంఘమును గూర్చి నేఁడు సభఁ గావించి
నింప నుంటిని.

ఆహా! నేఁటికిఁ గదా మాకోర్కె లీడేర నున్నవి!

ఆహా! తమజన్మంబులు నిరర్థకంబు లని మనంబులఁ గుందుచు దుఃఖాంబ
మునింగినయనదలజన్మంబులు మాతృదేశోపకారకరంబు లయ్యె. కొఱగానితలఁ
నెలవు లగుమూర్ఖచిత్తులచిత్తంబు లుత్తమోద్దేశంబుల కాస్థానంబు లయ్యె. వంతల
కడలేనిచింతలఁ గాసిలి యుండుకాంతులకు మఱింతవంతఁ గొల్పునవివేకపతులు
కనువగుయోజనలం గూర్చుచు ధైర్యంబొసఁగూర్పఁ దగినవార లై చిఱుతపా
బెల్ల సోమరితనంబున వ్యర్థపుచ్చుబాలికలమానసంబులు జ్ఞానవికసితము లయ్యె. మా
బున మునింగి యుండుసంగనలు, దేశోద్ధారకు లగుపురుషులకుఁ దోడ్పడఁ దగువీరా
లైరి. వేయేల? వనితలు తమస్వీయధర్మంబుల నెఱింగి దేశమునకు వాసి
నర్హురాండ్రైరి.

ఆహా! దయాసింధూ! జగద్బంధూ! నీదయచే,

—ఉత్సాహము—

సతులు విద్య నేర్చి సకలసద్గుణములఁ జెలఁగుచున్
పతులమన్ననలను బ్రీతిఁ బడసి, కాంచి భవ్యసం
తతిని భరతఖండమునకు ధవళయశముఁ దెచ్చి సం
తతము సర్వదేశవినుతిఁ దనరుచుండ్రి గావుతన్

(నిష్క్రమించును.)

ఇట్లుండ నొకనాఁడు వనవీరుఁడు దేవలనగరమున మహారాజైన జయపాలునకు వర్తమాన మంపి యాతని తనవద్దకు రావించి సగౌరవముగ నాదరించి యొక పీఠముపైఁ గూర్చుండఁ బెట్టి చిఱునగవు మోమునఁ జెంగలింపఁ జల్లనిపలుకులతో “సఖా! రసపుత్రస్థాన మంతయుఁ జక్కఁగ బాగు చేయించి మార్గస్థులకు వర్తకులకు నెట్టియిక్కట్టులు లే కుండ రాజమార్గములు విశాలములుగఁ జేయించితిని. పల్లియల సరోవరంబులు బొడ్డున బావులు మున్నగుజలాశయంబుల నన్నిఁటిని త్రవ్వించి నిర్మలవారిపూరంబులతోఁ దాంపేన మాడించితిని. అందందు వసియించుప్రజలును మున్నెన్నఁడు నెట్టిసౌకర్యములు లే వనియు నేఁడు తమభాగ్యవశంబునఁ జేకూరిన వనియుఁ దలంచి సౌఖ్యసంపదలఁ దులతూఁగుచుండిరి. ఇట్లు ప్రజలు సంతసించునటుల రాజ్య మేలుచున్నను నాహృదయమును నొక్కవిచార మనువినమును బీడించుచున్నయది. లోకులు కాకు లని మిముబోటిధీమంతు లనుట నెఱింగియు నడుమ నడుమ లోకాపవాదమునకు జంకుచుంటి” నని పలుక జయపాలుఁ డావచనముల నాలించి వాని రాజనీతికి సంతసించి తనభావమును మాటుపఱచి వనవీరునితో నిట్లనియె.

“అయ్యా! లోకాపవాదమును బాపుకొనుట కర్తవ్యము. దేశమున కెన్ని యుపకారములు చేసినను నపవాదు పాలైనవా రపజయమునకు లోనౌదురు. కావునఁ దగుప్రయత్నములఁ జేసి యెట్లైన నది నివారించుకొనుట మంచిది”

వన— నేను దగుప్రయత్నములఁ జేయుచుంటిని. పాపము విక్రమజిత్తు పరిపాలించుటకుఁ దగనివాఁడే యైన మిక్కిలి మంచివాఁడు. నోరెఱుంగని పసిబాలుని యుదయసింగును విక్రమజిత్తును వారివంశమువారిని నా పగవా రెవ్వరో నడిరేయికి బరిమార్చి యాయపకీర్తి నానెత్తిపైఁ బెట్టినారు. నిజము నిలకడమీఁదఁ దెలియఁ గలదు. ఉదయసింగును సింహాసనమునఁ గూర్చుండఁ బెట్టి వానియండ నుండి రసపుత్త్రులచే గౌరవింపఁబడుచు నుండవలయు నని తలంచిననాకోరికె వ్యర్థము చేసినారు. రసపుత్త్రులు నిజము నెఱుంగనివా రగుటచే నన్యాయముగ నాపైఁ బగఁ బూనినారు. నాఁడు చిత్తూరుపురజను లైనరసపుత్త్రులు కోటలోఁ బ్రవేశించి పరికించి చూచి నాసమీపమునకు వచ్చి తోడనే నాపై నేరము మోపి దూషించుటచే రోసముఁ జెంది వారిని నేను నిష్కారణముగ నిందించితిని. అట్లు నిందించినందునకు నేను మిక్కిలి విచారించుచున్నాను. ఏపాపమెఱుఁగనినన్ను వా రాసమయమున నట్లనుటచే నించుక కినుక వొడమ నే నవివేకత

నై సంచరించితిని. తలఁచి తలఁచి దుఃఖించిన నేమి ప్రయోజనము? ఎటు లైన నాయపవాదును వారించుకొన వలయు. కాన నాయలమట యెట్లు తీరునో తెలియఁ జేయ వలయు నని మిమ్ముఁ గోరుచున్నాఁడను.

జయ—రాజనీతివిశారదు లైనమీకు తెలియనివిషయ మొండు గలదా? పామర జనులకు మీపైఁ బ్రేమ కలుగునట్లు వర్తించుటయె యపవాదమును బాపుకొనుట.

వన—పామరజనులకుఁ గావలసినయుపకారములఁ జేయుచునే యున్నాఁడను. చారులు మారువేసములతో సంచరించుచు జనులహృదయములఁ బరీక్షించునట్లు చేయుటయు, రాజద్రోహుల శిక్షించుటయు, నీయపవాదమును దొలఁగించుకొనుటకు ముఖ్యము లని నాకుఁ దోఁచుచున్నది. ఈవిషయమున మీయభిప్రాయమును వినఁ గోరుచున్నాఁడను.

జయ—అట్లు చేయుటచేఁ గొంత మేలు కలుగును.

వన—మఱియు మంత్రిదండనాయకప్రభృతులను రసపుత్రస్థానమునఁ దిరుగునట్లు లేర్పాటు చేసి యక్కడక్కడ మహాసభలఁ గావించి ప్రజలయిక్కట్టులఁ దెలిసికొనుచుండ వలయు ననియు, వాని నివారింతు మని ప్రజలకు బోధించి మంచితనమున నడపవలయు ననియుఁ జెప్పి పంపుట యుచిత మని నాకుఁ దోఁచుచున్నది.

జయ—అట్లు పంపుటచే వారు దేశమునఁ గలజనులమనోభావముల గ్రహించి మార్చి మీయం దధికానురాగము వొడమునట్లు చేయఁ గలరు. జనులకు మీపైఁ బ్రేమ గలిగినయెడ దేశము నిర్మల మై యుండును. రాజద్రోహులు నశింతురు.

వన— దేశమునఁ గలజనులసౌఖ్యమునకై యట్లు చేయుచుంటిని గాని నేను చిర కాలము రాజ్య మేలవలయు నని కాదు. సామంతరాజులకు నేను పరిపాలించుట యిష్టము లేనియెడ నీదినముననే రాజ్యమునువీడి యెట కేని బోవుటకు సిద్ధముగ నున్నాఁడను.

జయ—హరి హరీ! ఎంతమాటాడితిరి. మిముబోటిసత్పురుషులు రాజ్య మేలు చుండ నిష్టము లే దనువా రుందురా? నే నెఱిఁగినంతవఱకు సామంతరాజు లందఱును మిమ్ముఁ బోలినవారు లోకమున లే రనియు నిఁకముం దుండ రనియుఁ జెప్పుకొనుచు ననుదినము మిమ్ము స్మరియించుకొనుచుండి రని నేను దృఢముగఁ జెప్పగలను. రసపుత్రులు మీపైఁ బగఁ బూని రనుట నిజము కాదు, మీచే మెప్పు నొందవలయు ననువారు పన్నిన పన్నుగడ కాని యది వేఱొండు కాదు. కాన నట్లు గూఢచారులఁ బంపి రాజ్యమును దుర్జనరహితముగఁ జేయ వలయు నని కోరుచున్నాను.

అని జయపాలుఁడు చెప్పినవచనముల నాలించి వనవీరుఁడు మిక్కిలి సంతసించి యట్లు చేయుటకు నిశ్చయించుకొని వానికిఁ దగినబహుమానముల నొసంగి యాదరించి తనపైఁ బ్రేమ గలుగునట్లు మెలంగుచు వివిధోపచారములఁ జేయించి దేవలనగరమునకుఁ బంపెను. జయపాలుని పంపినయనంతరము వనవీరుఁడు తాను చేయుపను లన్నియు నిర్విఘ్నము లై కొనసాగు ననియు సామంతరాజులను సామదానభేదోపాయంబుల స్వాధీనము చేసికొనుటచేఁ దనకు జయము కలుగు ననియు నమ్మి వారికిఁ దనయందు నమ్మకము కలుగునట్లు మెలంగ వలయు నని నిశ్చయించుకొనెను. ఏవిధమున నైనను శత్రుశేషము లేకుండఁ జేసికొన ఫలయు ననియు, రాజ్యమును దాను శాశ్వతముగఁ బరిపాలింప వలయు ననియు, యోజించుచు వనవీరుఁడు తగుప్రయత్నములఁ జేయుచుండెను. జయపాలుఁడును వనవీరునిమంచితనఁపునటనలను మాటలను స్మరించుకొనుచు రిచ్చపడుచుఁ బ్రయాణము చేసి తనపురమునకుఁ బోయెను.

# ఎనిమిదవ ప్రకరణము.

సీ. పరరాజులకు మది భయ మంది యెంతయుఁ బరభేదన ప్రాప్తిఁ బరగుగూఢ
చారుల సకలదేశములందు నియమించి పరులకుఁ దా భయపడుట గాన
రాకుండు నట్టినిజాకారమున నుండి పరరాజులోపలివారి నెల్ల
వశులఁ గాఁ జేసి యవ్వారిలో వారె యొండొరువుల భేదింప నెసరఁ జేసి
చారు లంపుపనుల సఫలంబు లొనరించి। వచ్చినపుడె వలయువస్తు విచ్చి
మెచ్చి జనులు తన్ను మేలు మేలుకృతజ్ఞుఁ। డనఁ బొగడ్త మెలఁగు నయ్య యెపుడు

—కిరాతార్జునీయము—

మీవారు రాజ్యమునకు లోఁబడినసంస్థానములు పదునాలు గలవు. ఆపదునాలు సంస్థానములను పాలించుసామంతరాజులకు వనవీరుఁడు చారులవలన నిట్లు సందేశ మంపెను.:—"ఉదయసింగు విదేశములలో నున్నాఁడనియు, వానిని పన్న యనుదాస పుత్రస్త్రీ పెంచుచుండెననియు, నాకుఁ దెలిసినది. ఆబాలుని వెదకి నాకడ కంపినచో సింహాసనమున నతనిఁ బ్రతిష్ఠించి వానియండ నుండి దేశమును బరిపాలింప వలయు ననియు, నాపై నన్యాయముగఁ బడినయపవాదును బాపుకొన వలయు ననియుఁ, దలంచుచున్నాను. కాన మీరు నాకుఁ దోడై నన్నుసుదినమును బరితపింపఁ జేయుచున్న యపనింద రూపు మాపఁ బ్రయత్నింతురు గాక! తొలుత నేను రాజ్యమును బరిపాలించుట కియ్యకొన కుండియు మీయందఱిప్రోత్సాహమువలనను సమ్మతించితిని కావున నన్ను మన్నించి యుదయసింగును వెదకించి నా కొసంగినచో నాయలమట తీరును. సామంతరాజులలో గొందఱకు నేను రాజవంశమును నిర్మూలించితి ననునమ్మకము కలదు. ఆనమ్మకము నే నుదయసింగును రాజ్యమునఁ బ్రతిష్ఠించువఱకు నుండును. వానిని రాజ్యమునఁ బ్రతిష్ఠించుభారము నాపై నున్నది. కావున మీ రచిరకాలములో నుదయసింగును బ్రతిష్ఠింపఁ జేయుదురు గాక! మఱియు నడవులలోఁ దిరియుచు నాబాలుఁడు సకలకష్టములఁ బడుచున్నవాఁడు. పాప మాతనిబాధల నివారించుట మీకును గర్తవ్యమే. కాన మీరందఱును దగినప్రయత్నముఁ జేసి నాకోరికె నెఱవేర్ప వలయు నని కోరుచున్నాఁడను."

అని వనవీరుఁడు సామంతరాజులకు వర్తమాన మంపుటయే గాక యుదయసింగును బట్టి తెచ్చినవారికి కొంతధనమును గొన్నిజాగీరులును నొసంగుదు నని తనరాజ్యమునఁ జాటఁ బంచెను. సామంతరాజులలోఁ గొందఱు వానిసందేశమును వినినతోడనే, పామరజనులు తనయందు నేరము లే దని నమ్ముదు రనియు, నిట్లు సామంతరాజులకు రాయబార మంపి దేశమునఁ జాటఁ బంచినచోఁ దాను ఋజుమార్గవర్తనము గలవాఁ డని జను లనుకొందు రనియు, నుదయసింగును వెదకి ధనాశ గలవారు తనకుఁ బట్టి యిత్తు రనియు, నమ్మి వనవీరుఁ డట్లు చేసె నని తలంచిరి. మఱికొందఱు వనవీరునిపైఁ గిట్టని వారు రాజకుటుంబమును నిర్మూలించి యా నేరమును వానిపైఁ ద్రోసిరే గాని వనవీరుఁ డేపాప మెఱుంగఁ డనియు, నది యెఱుంగక నిష్కారణముగ రసపుత్రవీరులు కొందఱు వనవీరునిపైఁ గత్తిగట్టి వానిని నిర్మూలింపఁ జూచుచున్నా రనియుఁ, గావున మనము వానికి బాసట యై నిలిచి యుదయసింగును వెదకి యిచ్చుట ధర్మ మనియుఁ దలంచిరి. మఱియు దేశమునఁ గలజనులలోఁ గొందఱు వనవీరుఁడు ధర్మమార్గమునఁ బరిపాలించుచున్నాఁడు. కావున నుదయసింగును వెదకించి తెచ్చి వానిని రాజ్యమునఁ దప్పక ప్రతిష్ఠించు నని నమ్మి యుండిరి. మఱికొందఱు జను లుదయసింగును వెదకి తెచ్చి వనవీరున కొసంగి బహుమానములఁ బడయవలయు నని నిశ్చయించుకొనిరి. వనవీరుఁడు చాటఁ బంచుటయే గాక తన మంత్రు లగు కేశవశర్మకుమారసింగులను సేనానాయకుఁ డగు జనార్దనసింగును వానికుమారుని భాగ్జిని మారువేసములతో మేవారురాజ్యమున సంచరింప వలసిన దనియు రాజద్రోహులఁ బట్టి శిక్షింప వలసిన దనియు నుదయసింగును బున్నను గనుఁగొని తనకడకుఁ గొని రా వలయు ననియు నాజ్ఞాపించెను. మఱియుఁ దనకు మిత్రు లై మెలంగుచుఁ దన్ను నిర్మూలింపఁ జూచుసామంతరాజులను దెలిసికొన వలయు నని యాజ్ఞాపించి వనవీరుఁడు తనకూరిమిచెలికాండ్రఁ బంచెను.

వనవీరునకు లోఁబడినసంస్థానములలో జయసాల్మీరు, జోదుపురము, జయపురము, బికనీరు, అజమీరుసంస్థానములఁ బరిపాలించుసామంతరాజులు వానిపక్షముఁ బూని పని చేయుటయే గాక సమయము వచ్చినపుడు వనవీరునకుఁ బాసట యై నిలిచి తమప్రాణముల నర్పించుటకు సిద్ధముగ నుండిరి. అజమీరుసంస్థానాధీశుఁ డైనమానసింగు తొల్లి విక్రమజిత్తుచే నవమానింపఁ బడెను. ఆకారణమున నాతనికి దగ్గరచుట్టము లైనయీసంస్థానాధిపతులు మేవారురాజులపైఁ గక్షఁ బూని వారినాశనమును గోరుచుండిరి. కాలమహిమచేఁ దమకోరికప్రకారము వనవీరుఁడు చిత్తూరుసింహాసనమునఁ బ్రతిష్ఠింపఁ బడెను.

అందుచే నారాజులు వానిపక్షముఁ బూని మఱల నావంశమువారు చిత్తూరురాజ్యమును బరిపాలింప కుండఁ జేయ వలయు నని నిశ్చయించుకొనిరి. అజమీరురాజగుమానసింగున కొకకొడుకు కలఁ డనియు వానిపే రుదయసిం గనియు నొకమారు చిత్తూరుకోటకుఁ దాను బోయినపుడు తనకొడుకును విక్రమజిత్తుతమ్ముఁ డగునుదయసింగు నొకచో నుండఁ జూచి పేరుననే గాక రూపమునఁ గూడ నిరువురకు భేదము లే దని పరిహాసముగ నజమీరురాజు పలుక విక్రమజిత్తు వాని నవమానించి కోట విడిచి పొమ్మని నిందించె ననియు, నాకారణమున వా రిరువురకు వైరము కలిగె ననియు జను లనుకొను చుండిరి. నిజముగ విక్రమజిత్తు మానసింగు నవమానించిన నవమానింపకపోయిన నతనికి యుదయసిం గనుకొమరుఁడు కలఁడు. అజమీరురాజునకు జిత్తూరురాణాపైఁ బగయుఁ గలదు.

వనవీరునిచేఁ బంపఁబడినగూఢచారులు తమనేర్పుఁ జూపి రహస్యము బయలుపడ కుండ సామంతరాజులకడకుఁ బోయి వారిమనోభావముల నెఱింగి తమయేలికకు నివేదించు చుండిరి. సామంతరాజులును దమగుట్టు బయలుపడ కుండఁ గొందఱిని మీవారురాజ్యమున సంచరించునట్లు నియోగించియుఁ, జిత్తూరునకుఁ గొందఱఁ బంపియు, వనవీరుని రహస్యములఁ దెలిసికొనుచుండిరి. సామంతరాజులలో సోనిగుఱ్ఱ దేవల జందనపురాధీశులును నాల్వారు బికనీరు భరతపురాధినాథులును దనకు వ్యతిరేకముగఁ బని చేయుచున్నా రనియు, సోనిగుఱ్ఱసంస్థానాధిపతిపంపునఁ గొందఱు పున్నను బాలుని యుదయసింగును వనములలోఁ గాఁపాడుచుండి రనియు వనవీరునకు చారులవలనఁ దెలియవచ్చెను.

కార్యగతు లిట్లుండ నొక్కనాఁ డజమీరురాజు మానసింగు సాయంకాలమునఁ గోటలోఁ దనకొలువుకూటమునఁ గూర్చుండి యుండ నొకసేవకుఁడు వచ్చి “రాజా! మీదర్శనార్థమై చిత్తూరునుండి యొకసేవకుఁడు వచ్చెను. దేవర యాన తిచ్చినవో వానిఁ దోడ్కొని వచ్చెద” నని పలికెను. తోడనె మానసింగు తోడి తెమ్మని యాన తిచ్చుటయు నాసేవకుఁడు వానిని వెంటఁ బెట్టుకొని వచ్చి రాజును జూపించి తనదారిని పోయెను. సేవకుఁడు రాజును జూచి నమస్కరించి వానియనుమతిని గూర్చుండి యుత్తరీయమునఁ గట్టినలేఖను దీసి ఱేనిచేతి కం దిచ్చెను. తోడనే మానసింగు తనప్రక్కపీఠముపైఁ గూర్చుండినతనమంత్రి యగుమాధవసింగున కాజాబు నం దిచ్చి చదువు మని యాన తిచ్చెను. మాధవసిం గాకమ్మ చేఁ బూని యిట్లు చదువఁ దొడఁగెను.

# ఏనిమిదవ ప్రకరణము

"మానధనులు రసపుత్రప్రదీపకులు ధర్మస్వరూపులు నగుమానసింగుమహారాజు గారికి-

—వనవీరుఁడు వినయపూర్వకముగ లిఖియించి పుత్తెంచినజాబు.—

మీరు నాపైఁ గలమహాభిమానము పెంపునఁ గృషి చేసి తెలిసికొనినవిషయము లన్నియు నెఱింగి చాల సంతసించితిని. పూలవర్తకుఁడు హరిదాసుఁ డనుదినము నా కొలువునఁ గేతెంచుచు నున్నవాఁడు. వానిమైత్రివలనఁ గొన్నిరహస్యములు బయలు వడు ననునమ్మకము నాకుఁ గలిగినది. రాణి కర్ణావతియుంగరమును జిత్తూరుపురవాసు లపహరించిననాఁటనుండియు నాహరిదాసుఁ డనేకవిధములఁ గృషి చేయుచు దానిని గనుఁగొనఁ బ్రయత్నించుచున్నాఁడు. మీరు యోగివిషయమై తెలియఁ జేసిననాఁట గొలె నాతనియునికియు వానిసమక్షమున నున్నవారియుద్దంతమును వినఁ గుతూహలము వొడము చున్నయది. ఆవిషయమును గూడ సాధ్యమయినంతత్వరలోఁ దెలియఁ జేసి న న్నానందింపఁ జేయుదురు గాక! యోగిని గూర్చి హరిదాసునితో ముచ్చటించితిని. అతఁడును దనశక్తి నంచన సేయక కృషి చేసెద నని చెప్పుచున్నాఁడు. హరిదాసునితో నెంతచనవుగ ముచ్చటించుచున్నను వానిగూర్చి యనుమానించుట మాత్రము మాన లేదు. అతఁడు మీరు వ్రాసినట్లు మారువేసముతో సంచరించుచారుఁ డని నాకుఁ దోఁచెడు. ఈవిషయములో మీరు వినినది సరియైనవచనము కా దని నమ్ముచున్నాను. హరిదాసుఁడు రాజనీతివిశారదుఁ డగుటచేతను గడుబీదవాఁ డగుటచేతను నాయాజ్ఞ నుల్లంఘింపక సకలకార్యముల నెఱవేర్పఁ గలఁ డని తలంచుచున్నాను. చిత్తూరుపురజను లతని కడ ననుదినమును బూలహారములు కొనుచుందురు. కావున నందఱిమైత్రిని సంపాదించి హరిదాసుఁడు వారిరహస్యముల నెఱిఁగింపఁ గలఁడు. మీ రొకతూరి చిత్తూరుకోటకు విచ్చేసినచో నన్నివిషయములను ముచ్చటించెదను. కానఁ దప్పక రావలయు నని కోరుచున్నాఁడను."

ఇట్లు, వనవీరుఁడు

అని మంత్రి లేఖను జదివినతోడనే మానసింగు జాబును బుచ్చుకొని చించి వైచెను. మానసింగు మఱల నొకజాబు వ్రాసి సేవకునిచేతి కిచ్చి యాతని బంపెను. అనంతరము మానసింగు మనమున నేదియో యోజించి శిరము పంకించి మంత్రితో నిట్లు ముచ్చటించెను.

"మాధవా! మనము విన్నది నిజమే యైనపక్షమున హరిదాసునివలనం దప్పక మోసము వాటిల్లంగలదు. మీ కావిషయము నెవ్వ రెఱిఁగించిరి?

మాధవసింగు—ఆవిషయమై దేవర యనుమానింపఁ బని లేదు. అతఁడు తప్పక గూఢచారి యై సంచరించుహరిప్రసాదుఁ డే.

మాన—బాలుఁ డగుహరిప్రసాదుఁ డింతటి నేర్పు గలాఁ డని నాకుఁ దోఁచదు. అయినను గొంతకాలము రహస్యమును వెలి బుచ్చ కుండుట మంచిది. హరిప్రసాదుఁ డీనగరమున మారువేషముతో సంచరించుచుండ నోపు. అతఁ డీపూలవర్తకుఁ డే యని యనుకొనుట యెట్లు?

మాధవ—దేవర శంకింప వలదు. ముంగు ముందు వానియుదంత మంతయు మీర యెఱుంగఁ గలరు. అతఁ డాపురవాసులమైత్రి సంపాదించుట కై యీవేషము వేసికొనియె ననియుఁ గొందఱు రాజపుత్రవీరులు వానికిఁ గూరిమిచెలికాం డ్రై యుండి రనియుఁ గూడ తెలియ వచ్చినది. రాణి కర్ణావతియుంగరము పోవుటకుఁ గారణము హరిదాసుఁ డే యని కోటలోనివారు చెప్పుకొనుచున్నారు.

మాన—పాపము. హరిదాసుఁ డాయుంగరమును హరియించె ననుట యన్యాయము. నాఁడు హరిదాసుఁ డాయుంగరమును జూచి వెంటనే తనచేతి కిచ్చె ననియుఁ బిదప దనచేత నున్నయుంగరమును మాటలసందడిలో నెతరులు పుచ్చుకొని రనియు నంతకు మున్నె హరిదాసుఁడు సెలవు గైకొని తన నెలవునకుఁ బోయె ననియు వనవీరుఁడు నను కొటి యుత్తరములో వ్రాసి యున్నాఁడు. కాన నతఁ డట్టిగూఢచారి యని నిశ్చయించుటకుఁ దగినయాధారములు లేవు- అయినను వనవీరుఁడు ర మ్మని వ్రాసినందున మన మీపురమును బయన మై పోవుదము.

అని నాఁడు కొలువు చాలించి నాలు గైదుదినములలోఁ జిత్తూరు పోవుటకు నిశ్చయించుకొనిరి. వనవీరుఁడు మానసింగునకు వ్రాసినయుత్తరమువలన దాన్కఁ వేఁటకుఁ బోయినప్పుడు దొరకినయుంగరము పోయిన దని తెలియుచున్నది. ఈయుంగరము పోవుటకుఁ గారణ మే మై యుండునా యని వనవీరుఁడు యోజింపుచు దాని నపహరించినవారిని బట్టుకొనం బ్రయత్నించుచు నుదయసింగు తనకు దొరకు నని నిశ్చయించుకొని ప్రొద్దులు పుచ్చుచుండెను.

# ధర్మరాజు పట్టాభిషేకము

పాండవులచేఁ బ్రాణరక్షణమును బొందినట్టిమయుఁడను శిల్పకళాదక్షుఁడు తన కళాకౌశలమ్ము మెప్పడ, శ్రీకృష్ణునిపనుపున నొకమహాసభాభవనము నిర్మించి ధర్మరాజు నకుఁ గానుకగ నర్పించెను. అది "సకలమనోహరంబు, లయిననానావిధయంత్రంబు లును ననవరతపుష్పఫలభరితంబు లైనతరువనంబులును వికచకమలకుముదాభిరామంబు లైనజలాశయంబులును విచిత్రపతాకావిటంకపరివేశంబులును గలిగి, దశకిష్కు సహస్ర పరిమాణాయతంబును సహస్రకిరణప్రభాప్రసరవిస్తారితభూతియును వివిధరత్నప్రభాభి శోభితంబు" నై యపూర్వం బై యుండెను. మఱియు,

"సీ. సురుచిరహరినీలకిరణజాలంబులఁ బద్మరాగారుణపద్మములకు
రాజితరాజీవరాజహంసావళుల నిర్మలసౌవర్ణహర్మ్యములను
కమనీయనైమాల్యకుసుమవంబులను వజ్రవిమానమౌక్తికనవఫేనములను
మరకతశైలోత్కరముల విలసిల్లఁ గొలనని సన్మణిస్థలముఁ జూచి
పలుగురాలమయ్యములరుమల్ గప్పిన, జలము లున్న యెడల వెలయఁ జూచి
యనుపస్థలంబు లని జను లెఱుఁగక ..................."

యుండునట్లు చిత్రవిచిత్రములచే నిండియుండెను. ఇంతియ గాక, భౌమాదిత్యుఁ డను రాజుచేత నిహితం బై సకలశత్రుభీకరం బైనయొక్క గదను భీమసేనునకును, దారుణం బైనదివ్యఘోషంబు గలదేవదత్తం బనుశంఖంబు నర్జునునకును నొసంగెను.

అంతట ధర్మజుండు పెక్కువేలమంది బ్రాహ్మణులకు పాయసాహారముల బెట్టించి, ధేనువులు మణిముద్రికాద్యలంకారదుకూలపుష్పఫలగంధంబులు మొదలగు వానిచే వారల సంప్రీతులఁ గావించి, దైవజ్ఞదత్తశుభముహూర్తంబున ధౌమ్యాదిభూసు రాశీర్వాదపుణ్యాహవాదంబు లెసంగ సభాప్రవేశము గావించెను. ఇంకను బంధువుల కును, స్నేహితులకును హృదయప్రియంబు గావించెను. అట్టిసమయమునందు శ్రీనారద మహర్షి పారిజాతుఁడు సౌమ్యుఁడు మొదలగుమహానుభావులతోఁ గూడుకొనినవాఁ డై విచ్చేయఁగా, ధర్మరాజు వారి నందఱిని నధికభక్తిం బూజించెను. నారదుఁడు రాజ్యము నందలి జనులయొక్క క్షేమాభివృద్ధులను గూర్చియు, పరిపాలనమును గూర్చియు, శత్రు రాజులనుగూర్చియుఁ బ్రశ్నింప ధర్మరాజు వాని కన్నిటికిని సదుత్తరముల నిచ్చి యి ట్లనియెను. "మునీంద్రా! ఈత్రిలోకంబులయందు మీరు చూడనిస్థలంబులు లేవు.

ఎందేని నిట్టిసభను జూచితిరే?'' యని సభను జూపింపఁగా నారదుఁడు విస్మితుం డై యి ట్లనియెను ‘‘అపూర్వ మమానుషమును విచిత్రరత్నమయమును నగునిట్టిసభను మానవలోకేశ్వరులందు నే నెన్నఁడును జూచి యెఱుంగను. యమవరుణధనేశ్వరకమలాసనుల దివ్యసభల నెల్లఁ జూచితిని. కాని యపూర్వసౌందర్యవిభవమునం దవి యెవ్వియు దీనికి సరి రావు.''

పిమ్మట ధర్మరాజు లోకపాలురసభావృత్తాంతంబుల నన్నింటిని నారదునివలన సవిస్తరంబుగ వినినవాఁ డై ‘‘యింతదనుక గతించినధరణీశులలో నెల్ల హరిశ్చంద్రమహారాజొక్కఁడే దేవపూజ్యుఁ డయి యింద్రునిసభయం దుండుటకుఁ గలవిశేషం బేమి?'' యని ప్రశ్నించెను. అందునకు నారదుఁ డిట్లు ప్రత్యుత్తర మొసంగెను. ‘‘హరిశ్చంద్రమహారాజు తనబాహుబలమున సప్తద్వీపములను జయించి నిశ్శేషితశత్రుఁ డయి ధారుణిలోఁ గలధరణీపతులు నిజశాసనంబున నిలువ నిత్యం జయనమహిమతో సకలసామ్రాజ్య మొప్ప రాజసూయంబు విరాజితంబుగఁ జేసె. రాజసూయమహాయజ్ఞము విశేషవైభవంబుతోడ జయప్రదం బై యొప్పునటుల నాచరించుటచేత నే యాతఁడు దేవేంద్రసాలోక్యంబు వడసెను.'' ఇట్లు చెప్పి, ధర్మరాజును గూడ నామహాయజ్ఞము నాచరించుటకుఁ బ్రోత్సహించి శుభచింతనముల నొసంగి యమ్మునీంద్రుఁడు వేంచేసెను.

ఇట్టిమహాయజ్ఞమును గావించుట కర్హత గలిగి యుండుటకై, యుధిష్ఠిరుండు రాజ్యమునం దున్నజనులయొక్క క్షేమము నభివృద్ధి పరచుటకుఁ దనశక్తి నంతను వినియోగించెను. అర్జునునిబాహుబలమువలనను, భీమునికార్యదక్షతవలనను పక్షపాతరాహిత్యమైనసహదేవునిన్యాయవిమర్శనమువలనను జనులు శాంతిని భాగ్యభోగ్యములను గలిగి తమతమధర్మములను నిర్వర్తించుకొనుచుండిరి. సోదరులను సభ్యులను ఋషులను బిలిచి ‘‘యాగము చేయుటకుఁ దగినస్థితియం దుంటినా'' యని యుధిష్ఠిరుఁడు ప్రశ్నించఁగా వా రందఱును నేకగ్రీవంబుగ ‘‘తగుదువు. తగుదు'' వని చెప్పిరి. అయిన నాతఁ డంతటితోఁ దృప్తి నొందక శ్రీకృష్ణమూర్తిని బిలువ నంపి యాతనియభిప్రాయమును గూడ యడిగెను. దానికి శ్రీకృష్ణుం డిట్లు నుడివెను:- ‘‘మహారాజా! రాజసూయయాగమును జేయుటకు వలయుసర్వసన్నాహములును నీయందు మూర్తీభవించి యున్నను నొక్క యాటంకము మాత్రము గలదు. ఎద్ది యనిన, హంసుఁడు డింభకుఁడు ననునామంబులతోఁ బరగుచుండునిద్దరుగొప్ప సేనాపతులసహాయమువలన జరాసంధుఁ డనురాజు

పూర్వదక్షిణదిశలయం దున్నయనేకదేశముల జయించి, యాయారాజులను బట్టి చెఱఁబెట్టియున్నాఁడు. నీవు రాజసూయమహాయాగమును జేయ వాంఛించితి వేని, ప్రథమమున జరాసంధుని సంహరించి యారాజుల నందఱిని విడిచిపుచ్చుము.'' యుధిష్ఠిరుండంత నీవిషయమును గ్రహించినవాఁడై భీమార్జునులను కృష్ణుని నాపనికి నియోగింప భీముఁడు జరాసంధుని మల్లయుద్ధమున మృతుని గావించెను. పిమ్మట రాజసోదరులగుభీమార్జుననకులసహదేవు లపారచతురంగబలసమేతులై బయలుదేరి చతుర్దిశలయం దుండుభూపాలుర నందఱిని జయించి, యింద్రప్రస్థసింహాసనమునకు సామంతరాజులనుగఁ జేసి, గొప్పకప్పమును గొని వచ్చిరి.

ఈప్రకారము జతుర్దిశలయం దుండుభూభాగము లన్నియు యుధిష్ఠిరునిసార్వభౌమత్వమునకు లోఁబడి యుండుటచే శాంతప్రతిష్ఠయు నైశ్వర్యసమృద్ధియు నయ్యెను. సార్వభౌమునియొక్క రక్షణమువలనను, నిత్యసత్యవ్రతదీక్షవలనను, శత్రుసంహారదక్షతవలనను జనులు తమకు నియతంబు లగుకృత్తులయందు బ్రవేశించి మెలఁగఁ జొచ్చిరి. సర్వజనులమీదను సమానముగఁ బన్నులను విధించి న్యాయశాస్త్రానుసారముగ వారిని పరిపాలించుటవలన మేఘములు సస్యానుకూలంబుగ వర్షింపఁ జొచ్చె. అందుచేతఁ బల్లెలును పట్టణంబులును గూడ నైశ్వర్యసమృద్ధంబులై యొప్పుచుండెను. సార్వభౌమునిసధర్మాచారానుసారంబు లగుకార్యంబులవలన పరిపాలనయందు ప్రతిశాఖయు మంచిదశయం దుండెను. గోగణమును వ్యవసాయవర్తకములును మహోన్నతస్థితియం దుండెను. ఆదినములయందు దొంగలును, మోసగాండ్రును నబద్ధ మాడువారును గానరా రైరి. అతివృష్టి, యనావృష్టి మొదలైనయీతిబాధలు గాని, యంటుజాడ్యములు మహామారి మొదలగువ్యాధులు గాని, కాలవిపరీతంబు లగుమృత్యువులు గాని యాకాలమున లేనే లేవు. సామంతరాజులు సార్వభౌముని సద్భక్తిభావములతోఁ బూజించెడివారు గాని, వారిహృదయములయందు విరోధభావములు జనించెడివే కావు.

అంతట, న్యాయమార్గంబున ధనాగారము లన్నియు ననుపమధనరాసులచే నిండింపఁబడెను. అప్పుడు సార్వభౌముఁడు తనయైశ్వర్యము నంతను జూచినవాఁడై రాజసూయయాగమును నిర్వర్తింపఁ గృతనిశ్చయుఁడై సహదేవుని, తనమంత్రివర్గమును దానికి వలయుసకలసన్నాహముల సమకూర్ప నియోగించెను. ఈప్రకారముగా రాజసూయయమునకుఁ గావలసినయేర్పాటు లన్నియు జరుపఁబడిన పిమ్మట ననంతవేదమూర్తు లైన

ధౌమ్యులు హోతలుగను, యాజ్ఞవల్క్యుం డధ్వర్యుండుగను, నింకను నితరఋషుల నాయాపనులయందు నియోగించి ద్వైపాయనుండు తాను బ్రహ్మగా నేర్పడి యాగమును నిర్వహింప గడంగెను. స్వర్గతుల్యంబు లై యాగకార్యములకు బ్రత్యేకముగా నిర్మింపఁబడినమండపములయందు బ్రాహ్మణులు పలువిధము లైనయాహుతులను జేసిరి. అంతట శుభముహూర్తంబున ధర్మరాజు రాజసూయమహాయజ్ఞమును బ్రారంభించెను.

భూతలంబున నున్న భూనాథు లెల్లరు నీయజ్ఞమున కాహ్వానము గావింపఁబడిరి. విరాట ద్రుపద శిశుపాల గాంధారరాజులును, ప్రాగ్జ్యోతిషంబునకు బ్రభువును మహావీరుఁడును నగుభగదత్తుండు, శక యవన సాల్వబృహద్బల చంద్రసేన సముద్రసేన కుంతిభోజన పౌండ్రక వాసుదేవులును, బలదేవాది యదు వృష్ణి భోజాంధకవరులును, అంగ వంగ కళింగ కాశ్మీర కాంభోజ గౌడాంధ్ర సింహళ కేరళ కుంతల ద్రవిడ మరు యవన పతులును, పార్వతేయులును, సాగరద్వీపవాసులు నాదిగాఁ గలచతుస్సముద్రముద్రిత ధరాచక్రంబునం గలరాజచక్రంబును విచ్చేసిరి. మఱియు నిఖిలమహీతలంబునం గల సమగ్రవేదవేదాంగవిదు లయినయగ్రజన్ములును, సత్కర్మనిరతు లయినవైశ్యశూద్రులును రప్పింపఁబడిరి. ఉద్యానవనములతోను తటాకములతోను నావరింపబడి యుండిన దివ్యమందిరములయందు సామంతరాజు లందఱును విడిసి యుండిరి. ఆమందిరము లన్నియు విశేషవైభవోపేతంబు లై, వివిధరత్నమయము లైనసద్మములు గలిగి వెలయుచుండెను.

పితామహుం డగుభీష్మునకు, గురువరేణ్యుం డగుద్రోణునకును ధర్మరాజు సాష్టాంగదండప్రణామంబు లొనర్చి, వారిని కృపాశ్వాసామనుర్యోషనాదులను యాగమును నిర్విఘ్నముగను జయప్రదముగను జేయుటకు సహాయము జేయు మని ప్రార్థించెను. మఱియు హిరణ్యరజితరత్నదానదక్షిణావిషయంబులందు గృపాచార్యుని, కృతాకృతపరిజ్ఞానంబునందు భీష్మద్రోణులను, సమస్తవస్తువ్యయంబులందు విదురుని, నానాదేశాగతు లయినరాజులు దెచ్చినకానుకలు గైకొన దుర్యోధనుని, భక్ష్యభోజ్యాదివినియోగంబునందు దుశ్శాసనుని, సమస్తరాజన్యబృందంబుల కాతిథ్య మిచ్చుటకు సంజయుని నియోగించెను. బ్రాహ్మణులకుఁ గావలసినసమస్తసౌఖ్యములను సమకూర్చుటకు నశ్వత్థామ బూనుకొనెను. బ్రాహ్మణులపాదంబుల కర్ఘ్య మిచ్చుటకు శ్రీకృష్ణమూర్తి తనంతతన తానుగ నేర్పడెను.

ప్రతిసామంతరాజును తనదానితోడనే యజ్ఞము పరిసమాప్తి గావలెనని విశేషవిత్తములను కానుక పెట్టెను. యాగప్రదేశమునం దనంతములుగ మందిరములు నిర్మింపంబడినవి. వానిమధ్యమునఁ గుంతీతనయునిమందిరము ప్రకాశించుచుండెను. ఈమందిరశిఖరము లన్నియు నాకాశమునందు విహరించుచున్నవాయువిమానములను దాకుచున్నవో యనున ట్లుండెను.

ఈప్రకారముగా రాజసూయమహాయాగము జయప్రదముగ యుధిష్ఠిరమహారాజుచే పూర్తిగావింపఁబడెను. రాష్ట్రమునం దున్నజనులందరును తమతమవాంఛితములను బడసిరి. వ్యయపడినయాహారపదార్థములకును, భుజించినమనుజులకును, దానముల క్రింద నొసంగఁబడినద్రవ్యమునకును, లెక్కయే లే దయ్యెను.

కురుక్షేత్రమహారణరంగ మంత ముగింపఁబడినపిమ్మట హస్తినాపురమునందు ధర్మరాజు పట్టభద్రుం డయ్యెను. దానివర్ణన మీక్రింద వివరింపంబడినది:-

"ధర్మజుండు మనంబునం గలకలంకంబు డించి, బాలసూర్యునివలె వెలుంగుచు నుదయపర్వతంబునుం బోలె నున్నసింహాసనం బెక్కి మహావిభవంబున దేవేంద్రునిం దిరస్కరించుచుఁ దూర్పుమొగం బై కూర్చుండె. ఆతని యెదుట సపరంజిపీఠంబుపై సాత్యకితోడ కృష్ణుండు వసియించె. ఆతని యిరుప్రక్కలయందును రత్నపీఠంబులపై శంఖచక్రములవలె భీమార్జునులు విశ్రమించిరి. ఆకృష్ణునకు వెనుకతట్టున నేనుగుదంతపుబంగారుపీఠమున నకులసహదేవులతోడ వీరమాత యగుకుంతీదేవియు, దక్షిణపుదిక్కున నున్నపెద్దపీఠంబుపై ధృతరాష్ట్రుండును, ధృతరాష్ట్రునకుం దూర్పున తెలంగాణపీఠములపై విదురుఁడును ధౌమ్యుండును, ఆతనికి వెనుక నున్న గద్దియపై గాంధారియు, యుయుత్సుండును సంజయుఁడును వసియించిరి. ఇంకను మిగిలినవా రందఱును దమతమస్థానంబులయందాసీను లై యుండిరి. ఆవల నారాజచంద్రుఁడు తెల్లనిపువ్వులను, నక్షతలను, బంగారమును, వెండిని, భూమిని జేతితోఁ దాకెను.

"పండితులసమూహములను, నానాదేశములరాజులను, రాజకార్యములు నడుపుజనులును, ధనముం జేతఁబట్టుచు బొక్కసముపై నధికారులుగా నుండువారును, నానావిధము లగునుపచారములు సేయుకొలువుడుకాండ్రును వైశ్యులు మొద లగుపురజనులును పెద్దకాపులును, పల్లెలయం దుండుసామాన్యజనులును, వీణ వాయించువాండ్రును, కంఠమునఁ బాడెడువారలును, పిల్లనగ్రోవులతోఁ బాడువారును, భోగముకుఁడుచులును మొదలుగాఁ గలసర్వజనులు మిక్కిలి ప్రేమ గలవారై యేతెంచఁగా యుధిష్ఠిరునికొలువు మిగుల రమణీయం బై యొప్పుచుండెను.

# ధర్మజపట్టాభిషేకము.

“ఇట్లు పట్టాభిషేకమునకు వలసినపదార్థము లన్నియు జేర్పఁబడఁగాఁ గృష్ణుని యనుమతిఁ బొంది ధౌమ్యుండు తూర్పుతట్టును నుత్తరపుతట్టును వాలుపుగా నున్నతిన్నెను జందనము మొదలగుశోభనపదార్థములతో నలంకరించి, దానిపై దృఢ మగుకాళ్ళు గలిగి నవరత్నములును బొదగఁబడిన దగునపరంజిపీఠమును బెట్టించి దానిపైఁ బులితోలుతోఁ జేయబడినపలుపును వేయించి పూజించి, బంగారుతీగెలతోఁ జుట్టబడినగొప్పశంఖమును జతురముగా నలుకఁబడినతిన్నియపై నిలిపి దానిచుట్టును గొన్నిమంటికడవలును బంగారుకుండలును వెండిపనటులును రత్నమయము లగుగడిగెలును నిలిపి వానియందు బవిత్రము లగుగంగోదకములఁ బోసి నిండించి యాపూర్ణకుంభముల కన్నిఁటికి గంధంబు పూసి యాగంధమున రత్నములు పొదిగి, మామిడిచిగుళ్ళతోడను బుష్పములతోడను వాని నలంకరించి, గోమయగోమూత్రక్షీరదధిఘృతంబులను పంచగవ్యములను మంత్రములచేఁ బరిశుద్ధము చేసెను. అనంతరము మహాశక్తిని గలవి యగుమంత్రముల నుచ్చరించుచు బ్రాహ్మణులతో ధర్మజుని వెంటబెట్టుకొని పోయి శుభకర మగునొక్కపీఠముపై నునిచి, సొంపు గులుకునట్లు మనోహరముగ నలంకరింపఁబడి యున్నద్రౌపదిని ధర్మజుని యెడమప్రక్కనాపీఠంబుపై నునిచి, యగ్ని నాయత్తంబు చేసి హోమకార్యంబు లెల్ల దీర్చికొని యుండునంతలో శుభలగ్నంబు సమీపించెను. శ్రీకృష్ణుండు గరంబు సంతసంబున గంగాపుణ్యోదకముచే నిండినపెద్దశంఖంబుం దనచేత నెత్తికొని దయారసంబు చిలుకుచు, “ధర్మజా! యీభూమండల మంతయు నేలుచు, మహదైశ్వర్యసంపన్నుండ వై, నన్ను మఱువక సుఖంబుగ నుండు” మని ధర్మజునిశిరముపై నభిషేకము చేసెను.

“అప్పుడు ధృతరాష్ట్రుండు, స్థిరపడినమనస్సు గలవాఁడై శాంత మగుమోముతో మంత్రములచేఁ బవిత్రము లై యచ్చట నిలుపఁబడి యున్నపూర్ణకలశములలో నొక్క రత్నమయం బగుకలశంబు నెత్తి ధౌమ్యుండు దనచేత నియ్యఁగా నందికొని, ధర్మజా! భూమిని సుఖంబుగా నేలు మని యాతనిశిరంబుపై నభిషేకము సేసె. పుణ్యాత్ము లగు రాజులు గొందఱును, పెద్దలనాటనుండి తమ్మాశ్రయించి యుండినయుద్యోగులు గొందఱును యుధిష్ఠిరున కభిషేకము చేసిరి. పదునెనిమిదివాద్యములును రమ్యము లయి మ్రోసె. ఇట్లు సర్వజనసమ్మతంబుగాఁ బట్టాభిషిక్తుం డయినధర్మజుండు బ్రాహ్మణులకును బీదలకును దిక్కులేనివాండ్రకును సంతుష్టి గలుగునట్లు ధనంబుల నిచ్చె. అనంతరము మిక్కిలి యడకువతో గాంధారీధృతరాష్ట్రుల గృహంబులోని కనిపి, పురజనులను, గ్రామాంతరములనుండి వచ్చియున్నప్రజలను మిక్కిలి ప్రేమతో విచారించి స్వదేశంబుల కంపి, తనతమ్ములతో ధర్మజుండు రాజ్యపరిపాలనమును జేయుచుండెను.

శ్రీరస్తు.

# కురుపాండవదాయభాగవిమర్శనము

బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు నన్నయభట్టారకచరిత్రము వ్రాయుచు నందు ద్వితీయభాగములో ద్వితీయప్రకరణమున నొకభాగముగాఁ గురుపాండవదాయభాగవినిర్ణయము చేసి యందు విద్యావినోది పనప్పాక్కము- అనంతాచార్యులవారి వ్రాతలను ఖండించుచు నన్నయభట్టారకుఁడు భారతమున "ఇట్లు బ్రహ్మోత్తరంబుగాఁ బ్రజాభివృద్ధియు సస్యసమృద్ధియు నగుచుండ నాంబికేయుఁ డైనధృతరాష్ట్రు రాజ్యాభిషిక్తుఁ జేసి భీష్ముఁడు దనకు విదురుబుద్ధియును సహాయంబులు గా రాజ్యంబు రక్షించుచున్నంత" అని వ్రాసినవ్రాతలు స్థిరపడఁ ధృతరాష్ట్రరాజ్యపట్టాభిషేకమును సిద్ధాంతీకరించినారు. బ్రహ్మయ్యశాస్త్రిగారు సంస్కృతాంధ్రహూణభాషాసాహిత్యసంపత్తి గలవారును, బహుగ్రంథశోధకులును, గాలి ప్రోవు చేసి సౌధములుగ నిర్మింప సమర్థులును, మంచివిమర్శకులు నగుటం బట్టియే నానావిధధర్మశాస్త్రవేత్తలు నున్నతన్యాయస్థానన్యాయవాదులలో నగ్రగణ్యులు నై ప్రసిద్ధి వహించిన శ్రీమదనంతాచార్యులవారికిఁ బ్రతిఘటింపఁ జాలిరి గాని యితరు లైనం గాఁ జాలుదురా? ఇట్టివా రట్టివిమర్శకులవ్యాసముపై నన్నుఁబోటు లెట్లు వ్రాయఁ దలపెట్టినను బరిహాసపాత్రు లగుదు రనుట కింతయును సందేహము లేదు.

అయినను నేను బ్రస్తుతము వ్యాసభట్టారకప్రణీతమహాభారతము నాంధ్రీకరించుచున్నాఁడను గావున భిన్నదేశప్రతు లయిదాఱు సంగ్రహించి విమర్శపూర్వకముగా భారత మొక్కింత చదివి పిమ్మటఁ గురుపాండవదాయభాగవినిర్ణయమందు గొన్ని సంశయములు పొడకట్టినను నాయసమర్థతం బురస్కరించుకొని యంతదనుకఁ దూష్ణీంభావ మూహించియుఁ బ్రస్తుతము తత్తద్భాగవిరచనమం దవసరము పడి సమర్థుఁడను గా కున్నను దొంటి నాసంశయము లెల్లం దీర్చుకొన నెంచి యీవ్యాసము రచించితిని గాని మఱియొకటి కాదు. బ్రహ్మయ్యశాస్త్రిగారివ్యాసోక్తులు వేదములే యనుకొందును గాని వారు తమ గ్రంథాదిని "ధర్మనిర్ణయార్థమై... రెండుపక్షములును వినినతరువాత గదా తీర్పులు తము ప్ప నీయవలయును గాన... నేను రెండవపక్షము వాదింపఁ బోవుచున్నాఁడను".

అనియు, ‘‘నన్నయభట్టారకునిచారిత్రము వ్రాయుచున్నవాఁడ నగుటచేతను నాచార్యుల వారు నన్నయభట్టారకుని గూడఁ బ్రతివాదులలోఁ జేర్చి యధిక్షేపించుటచేతను నా పక్షుఁడు నిర్దోషి యని వాదించుట నా కవసర మైనది’’ అనియు వ్రాయుటం బట్టి నేను సందేహింప వలసినవాఁడ నై నాభారతమును జక్కఁ జేసికొనుట యనుఫల మపే క్షించి పెద్దలయభిప్రాయ మరయఁ గోరి కురుపాండవదాయభాగవినిర్ణయముం గూర్చి విమర్శించి వ్రాయుచున్నాఁడను. ఆచార్యులవారు వ్రాసినపుస్తక మెప్పుడో చదివి తిని గాని యది నా కంత జ్ఞాపకములో లేదు. లే కున్నను నాదియు నదేమార్గ మయి మఱల ఖండింపఁ బడునో యని భయంపడుచుఁ బండితదృఢనిశ్చితాభిప్రాయ మిదమిద్ధ మని తేలఁ గల దని నన్నయభట్టు ధృతరాష్ట్రుని రాజ్యాభిషిక్తుం జేసె నని వ్రాసినవచన మునకుఁ గేవలము వ్యతిరేకముగా నున్న నాభారతములోనిపద్యము వ్రాసి ప్రస్తుతాంశ మునకు వచ్చుచున్నాను.

శా. పత్యాంబానుమతి న్నదీసుతుఁడు రాజ్యం బేలుచున్ రాజుగా
జాత్యంధున్ నిలుపంగ రా దనుచుఁ బ్రజ్ఞావంతుఁడున్ లోకసం
స్తుత్యస్వాండును విజ్ఞుఁ డైనవిదురు న్యోజించి సర్వంసహా
నిత్యైశ్వర్యము నొందఁ బాండునృపతి న్నిల్పెం బ్రభుత్వప్రభన్.

నే నీపద్యము వ్రాయునప్పుడు సకలభాషావాగనుశాసనుం డగునన్నయభట్టార కుం డట్లు వ్రాయుట కేదేనికారణ ముండునో యని విచారించి వేయిసంవత్సరముల నాఁటిగ్రంథము గనుక యిది లేఖకపాఠకప్రమాదజనిత మే యని యభిప్రాయము పడితిని గాని కురుపాండవదాయభాగవినిర్ణయగ్రంథముఁ జూచుటతోడనే యాయభి ప్రాయమును, నన్నయభట్టు మార్చినచక్కినచోట్లలో నాపడినయభిప్రాయమును మార్చు కొని మఱల భిన్నదేశప్రతులలో మూలమును జదివి చర్చించుకొనినవిషయ మంతయుఁ బెద్దలయభిప్రాయముం గోర యిట వ్రాయుచుఁ దొలుత:—

‘‘శ్లో॥ ధృతరాష్ట్రస్త్వచక్షుష్ట్వాద్రాజ్యం నప్రతిపద్యత
పారశవత్వాద్విదురో రాజాపాండుర్బభూవహ॥’’

(ధృతరాష్ట్రుఁడు గ్రుడ్డివాఁ డగుటచే రాజ్యమును బొంద లేదు. విదురుఁడు శూద్రక్షేత్రజుఁడు గాన రాజ్యమును బొంద లేదు. పాండురాజు (కురుదేశమునకు రా జయ్యెను.)

అనునీశ్లోకము నాచార్యులవా రుదాహరించినట్లు బ్రహ్మయ్యశాస్త్రిగారు ప్రథమ పత్రియందు వ్రాసిరి గాని దాని కర్థ మట్లు కా దని కాని యది ప్రక్షిప్తమని కాని యను బంధము దైనను వ్రాసి సమర్థింపక యివియును బ్రజలమాటలే యనునట్లు సూచించి మాత్రము వ్రాసిరి కాని యుక్తియుక్తోత్తర మిచ్చి యున్నవారు కారు. ఇవి ప్రజల వాక్యములు కావు గావున నన్నయభట్టు మూలవిరుద్ధముగాఁ దెలిఁగించె నని వ్రాసిన యనంతాచార్యులవారివ్రాతలు ఖండితములు గాక మండితములే యగుచున్నవని ఋజువు చేయుచుఁ దొలిదొల్త ధృతరాష్ట్రాదులజన్మాదికముం గూర్చి వ్రాసి పిదప దాయభాగ నిర్ణయాదికముం గూర్చి చర్చించుచున్నాఁడను.

శంతనుసంతానవిచ్ఛేద మయి యున్నయప్పుడు సత్యవతి వేదవ్యాసుల నాహ్వానంబు చేసి కార్య మెఱిఁగించి,

"శ్లో॥ తయోరుత్పాదయాపత్యం సమర్థో హ్యసి పుత్రక
అనురూపం కులస్యాస్య సంతత్యాః ప్రసవస్య చ॥

(కుమారా! అంబికాంబాలికల కిద్దఱకును గులానురూప మగుసంతానముఁ గలిగింపుము) అని కోరఁగా వ్యాసభగవానులు:—

॥శ్లో॥ భ్రాతుఃపుత్రాన్ ప్రదాస్యామి మిత్రావరుణయోస్సమాన్
వ్రతంచ రేతాం తే దేవ్యౌ నిర్దిష్టమిహ యన్మయా
సంవత్సరం యథాన్యాయం తతశ్శుద్ధే భవిష్యతః॥

(తమ్మునికి నేను మిత్రావరుణసము లగుపుత్రుల నిచ్చెద. రాజపత్ను లిద్దఱును నేఁ జెప్పిన ట్లొక్కసంవత్సరము వ్రతము చేసిన విశుద్ధ లగుదురు.) అని చెప్పెను. ఇది యి ట్లుండ దాయభాగవినిర్ణయములో "నియోగ మనునది వంశమును నిలుపుపూజ్యఘనకార్యము నిమిత్త మేర్పడినది ... నియోగవిధులలో 'ఏక ముత్పాదయేత్పుత్రం నద్వితీయం కథంచన' అని నొక్కి చెప్పఁబడి యున్నది" అని వ్రాయించినారు. ఇది యేనియోగవిధియో యేధర్మశాస్త్రమం దిట్లున్నదో కాని విదుషి యగు సత్యవతి "తయోరుత్పాదయాపత్యం" (ఇద్దఱకును సంతానము గలిగింపుము) అనఁగా, వ్యాసులు— "భ్రాతుఃపుత్రాన్ ప్రదాస్యామి" (అనేకులను బుత్రుల నిత్తును) అనియుఁ జెప్పిన ట్లిందుఁ గన్పట్టుచున్నది. నియోగవిధికి భిన్నముగా నామె కోరుటయు నట్టిమహర్షి యిట్లిచ్చుటయు జరిగినది. కావున నియోగవిధులు పెక్కు తెఱంగు లని గ్రహించునది.

"ఏక ముత్పాదయేత్" అని బ్రహ్మయ్యశాస్త్రిగారు వ్రాసినవిధి యేవిధియో కాని శ్రీమహాభారతమందుఁ బాండురాజు కుంతిని బోధింపుచు శారదండాయని గురునియోగంబున ద్విజు నొకని వరించినప్పుడు:— "తత్రత్రీన్ జనయామాసదుర్జయాదీన్మహారథాన్" (ముగ్గురుకొడుకులను బుట్టించెను.) అని చెప్పి "పుత్రాన్ గుణసమాయుక్తా నుత్పాదయితుమర్హసి" అని ప్రార్థించెను. కుంతికి ముగ్వురు పుట్టినవెనుక పాండురాజు మఱియును సంతానమును గోరఁగాఁ గుంతి— "నాతఃచతుర్థప్రసవమాపత్స్వపివదంత్యుత అతఃపరం స్వైరిణీస్యాత్ బంధకీపంచమేభవేత్" అని చెప్పినది. మఱియు నిట్టినియోగములన నొకానొక స్త్రీకిఁ బదుండ్రు ముప్పండ్రు పుట్టినట్టు మన భారతమందే పెక్కుతావులఁ జూపట్టెడిని. కావున ధర్మశాస్త్రవిచార మిట దురవగాహ మని విమర్శకులు తెలిసికొందురు గాక. ఈధర్మ ముద్దాలక శ్వేతకేతునికాలమునఱకును వచ్చినది. అమ్మహానుభావుఁ డిది దోషముగా నిర్ణయించి కొట్టివేసినాఁడు. ఈధర్మశాస్త్రముమాట కేమి గాని మహానుభావుఁ డై యాచవులఁ దపము చేసికొనువ్యాసుఁ డంతటివాఁ డిట్టిపాడుపని కీయకొనియె నని మన మొప్పుకొనుచున్నప్పుడు రెండుమూఁడుతడవలకు సందేహించి చర్చింపవలసి యున్నదా? ఇట్టిచో మనవాద మంతయుఁ దుష్టాఖననమే కదా! అప్పుడు సత్యవతి వ్యాసునితో:—

> "శ్లో॥ సద్యో యథా ప్రపద్యేత దేవీ గర్భం తథా కురు
> అరాజకేషు రాజ్యేషు ప్రజానాథా భవిష్యతి॥"

(రాజు లేకున్నఁ బ్రజ లనాథలై చెడిపోవుదురు గావున సద్యస్కాలమున నే దేవి గర్భవతి యగునట్లు చేయుము) అని కోరఁగా వ్యాసుఁడు వల్లె యని యంబికకు గర్భమనుగ్రహించి తన్నుఁ జూచి భయపడి కన్నులు మూసికొన్నది గావునఁ గ్రుడ్డివాఁడు పుట్టు నని పలికి పోవుచుండ గా సత్యవతి గుణవంతుఁడు రాజపుత్రుఁడు పుట్టునా యని యడుగ వ్యాసుఁడు:—

> "శ్లో॥ నాగాయుతసమప్రాణో విద్వాన్ రాజర్షిసత్తమః
> మహాభాగో మహావీర్యో మహాబుద్ధి ర్భవిష్యతి
> కింతుమాతుస్సవైగుణ్యా దంధఏవ భవిష్యతి॥"

(బలము గలవాఁడు విద్వాంసుఁడు బుద్ధిమంతుఁడు పుట్టును గాని తల్లిదోషంబున వాఁడు జనుపాంధుఁ డగును) అని చెప్పగా నామె గ్రుడ్డివాఁడు రాజ్యార్హుఁడు గాఁడని విర్ణయించుకొని—

"శ్లో॥ నాథః కురూణాంనృపతి రనురూప స్తపోధన
జ్ఞాతివంశస్య గోప్తారం పితౄణాం వంశవర్ధనం
ద్వితీయం కురువంశస్య రాజానం దాతు మర్హసి॥"

(కురుదేశముల కధిపతియు, మహారాజును పితృవంశవర్ధనుఁడు తగినవాఁడు నగు రెండవపుత్రుని దయచేయుము) అని ప్రార్థింప నట్ల యగుంగాత మని ముని నిర్గమించి వత్సరాంతమున వచ్చి తల్లినియోగంబున నంబాలికకడం బొడసూప నాయమ:—

"శ్లో॥ వివర్ణా పాండుసంకాశా సమపద్యత భారత
వ్యాస స్సత్యవతీపుత్రో ఇదంవచన మబ్రవీత్
యస్మా త్పాండుత్వ మాపన్నా విరూపం ప్రేక్ష్యమామిహ
తస్మాదేష సుతస్తే వై పాండు రేవ భవిష్యతి
నామచాస్యైతదేవేహ భవిష్యతి శుభాననే॥"

(నన్నుఁ జూచి డిల్లపడి తెల్లపోయి యున్నదానవు గావున నీకుఁ బాండుదేహము గలపుత్త్రుఁడు పుట్టును.) అని పలికి వ్యాసు లావృత్తాంతము తల్లికి నివేదించిన నామె అంబాలికకుఁ బుట్టినవాఁడు రాజ్యార్హుఁడని తెలిసికొనినను అంబికకుఁ గుడ్డివాఁడు పుట్టెఁగదా కోడ లెంత చింతించుచుండునో మఱియొకనిం గోరుదునని వ్యాసుం జేరి:—

"శ్లో॥ తంమాతా పునరేవాన్య మేకంపుత్రో మయాచత
తథేతిచ మహర్షి స్తాం మాతరం ప్రత్యభాషత॥"

(మఱల నొకపుత్రు ననుగ్రహింపు మని కోరగా వ్యాసులు వల్లె యని తల్లియను మతి నంబికయింటికిం బోగా నామె దాదిం గైసేసిపుచ్చె నంత దానికి విదురుఁడు పుట్టెను. సత్యవతి తొల్లి ప్రార్థించినప్పుడు "నాథః కురూణా నృపతిః" అని కోరెను. పిమ్మట మట్లు కోరక "పునరేవాన్య మేకం" అని కోరినది. పాండుఁడు రాజ్యార్హుఁడు కాఁడనినపక్షమునఁ దొంటివలెనే రాజునే కోరును. అట్లు కోరక యిట్లు కోరుటచేత వంశాభివృద్ధి నపేక్షించియ కాని మఱియొకటి కాదనుట నిశ్చయము. "ఏక ముత్పాదయే త్పుత్రం" అనునియమవిధిని గుఱించి మున్నే నిర్ణయింపఁబడి యున్నది,

ఇంకఁ బాండు వన నేమి? అది కుష్ఠమా **(Leprosy)**? అదికలవాఁడు రాజ్యార్హుఁ డగునా? కాఁడా? రాజ్యానర్హు లెట్టివారు? పాండురా లెట్టివారు? వీనిం గూర్చి చర్చింతము.

“ఈపాండుత యనునది బొల్లి కాదు. కుష్ఠమే” అని బ్రహ్మయ్యశాస్త్రిలుగారు వ్రాయించినారు! పాండు వన్నను, బొల్లి యన్నను భేదము లేదు. బొల్లి మచ్చ కాక రోగ మైనప్పుడు కుష్ఠములోఁ జేరినది యగును గదా; “బొల్లి కాదు కుష్ఠమే?” యనుదానిలో విశేష మేమియో? “హరిణః పాండురః పాండుః” అని యమరము. తెలుపు పచ్చ గలిసినవర్ణము పాండు వందురు. ఈవర్ణము తఱుచుగాఁ బారసీక దేశస్థుల శరీరములం జూడ నగు. ఇట్టిరంగు మేనికి మిక్కిలి చక్కదనముం దెచ్చును. ఇది కుష్ఠ మెప్పటికిని గాదు. కుష్ఠము:—18 విధములు—అందు మహాకుష్ఠములు 7. క్షుద్రకు ష్ఠములు 11. అవి:—1 కపాలకుష్ఠము 2 ఔదుంబరకుష్ఠము 3 మండలకుష్ఠము 4 ఋష్య జిహ్వాకాకుష్ఠము 5 పుండరీకకుష్ఠము 6 సిధ్మకుష్ఠము 7 కాకణకుష్ఠము 8 గజచర్మకుష్ఠము 9 టిట్టిభకుష్ఠము 10 నైపాదికకుష్ఠము 11 విచర్చికాకుష్ఠము 12 దద్రుమండలకుష్ఠము 13 విస్ఫోటకకుష్ఠము 14 కచ్ఛపకుష్ఠము 15 శతారుష్యకుష్ఠము 16 శ్విత్రికుష్ఠము 17 పరిసూతికుష్ఠము 18 శ్వేతకుష్ఠము—అని. ఇందేదియును బాండురాజున కున్నట్లు లేదు. ఇందు శ్వేతకుష్ఠమే పాండురాజు నాశ్రయించినరోగ మని యనఁ బోవుదు రేని యట్లు భారత మం దెచటను లేదు. పాండుత్వము పాండువు, అని మాత్రమే చూపట్టెడిని. ఇంక పాండువులు 5 విధములు. 1 వాతపాండువు 2 పిత్తపాండువు 3 కఫపాండువు 4 సన్ని పాతపాండువు 5 అసాధ్యపాండువు—అని రోగములు.

వాతపాండువు:—

శ్లో॥ త్వఙ్మూత్రనయనాదీనాం రూక్షకృష్ణారుణాభతా।
వాతపాండ్వామయే కంపతోదానాహభ్రమాదయః॥

పిత్తపాండువు:—

శ్లో॥ పీతమూత్రశకృన్నేత్రో దాహతృష్ణాజ్వరాన్వితః।
భిన్నవిట్కోఽతిపీతాభః పిత్తపాండ్వామయీ నరః॥

కఫపాండువు:—

శ్లో॥ కఫప్రసేకశ్వయథుస్తంద్రాలస్యాతిగౌరవైః।
పాండురోగీ కఫాచ్ఛుక్లైస్త్వఙ్మూత్రనయనాననైః॥

సన్నిపాతపాండువు:—

శ్లో॥ సర్వాన్నసేవనా త్సర్వే దుష్టాదోషా స్త్రిదోషజం।
లింగైకుర్వంతి దోషాణాం పాండుర్గోగం సుదారుణం॥

అసాధ్యపాండువు:—

శ్లో॥ శూనాక్షికూటగండభ్రూః శ్యూనపన్నాభిమేహనః।
కృశికోష్ఠాతిసార్యే తమలంచాసృక్క్షయాన్వితం।
పాండురోగ శ్చిరోత్పన్నః ఖరీభూతో నసిధ్యతి॥

ఇవియే పాండురోగములు. ఇం దేపాండువు పాండుమహారాజున కున్న దని విమర్శకులు చెప్ప సాహసింతురో? ఈరోగములు అతివ్యవాయవాదిస్వప్నాదులం బుట్టి శరీరమున జీర్ణించి తుదకు పాండురోగములోఁ జేరును. రోగికి జ్వరము జీర్ణించి పాండించిన దని చెప్పుటయు విని యున్నారము. దీనిం బట్టి పీతాకృష్ణారుణాదివర్ణములం గూడి పైఁ జెప్పినదుష్టలక్షణయుక్త మైనపాండురోగము పాండురాజునకు లే దనియు, శరీరమునకు సౌందర్యమును గలిగించుపాండువర్ణము మాత్రమే కల దనియు సిద్ధాంతీకరింపఁబడుచున్నది. పాండువర్ణము గలవాఁడు మహాసౌందర్యవంతుఁడు గాని కురూపి కాఁడు. అట్టివాఁడు రాజ్యార్హుఁడు కా డనుట మహాసాహసము. పారసీకులు, హూణులు మొదలగుపాండుదేహములు గలవారు రాజ్యసింహాసనార్హులు కా రనిన నెంతపరిహాసపాత్రమో యిదియు నంతపరిహాసపాత్రమే.

దాయానర్హులు—రాజ్యానర్హులు:—

యాజ్ఞవల్క్యస్మృతి

"శ్లో॥ క్లీబోధపతితస్తజ్జఃపంగురున్మత్తకోజడః
అంధోచికిత్స్యరోగాద్యాః భర్తవ్యాస్స్యుర్నిరంశకాః॥"

మనుస్మృతి—

"శ్లో॥ అనంశౌక్లీబపతితౌజాత్యంధబధిరౌతథా
ఉన్మత్తజడమూకాశ్చ యేచకేచిన్నిరింద్రియాః॥"

నపుంసకుఁడు, పతితుఁడు, జాత్యంధుఁడు, ఉన్మత్తుఁడు, జడుఁడు, మూఁగ, మొదలగువారు దాయార్హులు కారు. రాజ్యార్హులును కారు.

పాండురాజు పార్వతీశ్వరునిం బోలినతెల్లనిసుందరతరవిగ్రహుఁడు మనోహరుఁడు గాని విమర్శకులు వ్రాసినట్లు పాండురోగము (కుష్ఠము) గలవాఁడును పాండువుచేత దేహము భిన్నభిన్నము లై పోయినవాఁడును గాఁడు. "పాండుత యనునది బొల్లి కాదు కుష్ఠమే. కావుననే పాండుని దేహము భిన్నభిన్నము లై పోవుట తటస్థించినది. ఇంకను నీపాండుత సౌందర్యమునకు లోపము తేలేదు." అని వ్రాయించిరి.

దేహము కుష్ఠముచే భిన్నభిన్నము లై పోయినప్పుడు సౌందర్యము కళ లోపము లేదనుట యెట్టిస్వభావమో తెలియకున్నది. పాండునిశరీరము భిన్నభిన్నము లై పోయినట్లెచ్చట నున్నదియో వెదకం దగు. «పాండులక్షణసంపన్నం దీప్యమానం నరశ్రియా» అని వ్రాయించి «పాండురాజు కాంతిచే దీప్యమానుఁ డయినట్లే కాన్పించుచున్నది. ఇఁక నీతనియం దేలోప మున్నది? రాజ్యానర్హతను గలిగించుకుష్ఠరోగము» అనిరి. ఈ వాక్యము పరస్పరవిరుద్ధము. కుష్ఠరోగము మేనికాంతిని బోఁగొట్టును. పాండురాజు కాంతిచే దీప్యమానుఁ డని యంగీకరించినారు. పాండులక్షణసంపన్నం» అని చెప్పి యుండుటచే చక్కనిపాండువర్ణము కాని కుష్ఠము కా దని గ్రహింతురు గాక.

మఱియుఁ గుంతిభోజునికూఁతురు కుంతిస్వయంవరమున కాహూతుఁ డై పాండురాజు పోయి రాజచక్రమధ్యగతుం డై యున్నసమయంబునఁ గుంతి యటకు వచ్చి:

«శ్లో॥ దదర్శ రాజశార్దూలం పాండుం భరతసత్తమం
సింహదర్పం మహోరస్కం వృషభాక్షం మహాబలం
ఆదిత్యమివ సర్వేషాం రాజ్ఞాం ప్రచ్ఛాద్య వై ప్రభాః
తిష్ఠంతం రాజసమితౌ పురందర మివాపరం
పాండుం నరవరం రంగే హృదయేనాకులాభవత్
తతః కామపరీతాంగీ సకృత్ప్రచలమానసా
వ్రీడమానా స్రజం కుంతీ రాజ్ఞః స్కంధే సమాసజత్॥»

(రాజశార్దూలుఁడు, సింహదర్పుఁడు, మహోరస్కుఁడు, వృషభాక్షుఁడు, సూర్యుఁడు వలెఁ గాంతులచే రాజుల నెల్లరం గప్పి వెలుఁగుచున్నవాఁడు, రెండవయింద్రుఁడు వలె నున్నవాఁడు, సౌందర్యవంతుఁడు నగుపాండురాజును జూచి హృదయములోఁ జలించి కామపరీతాంగి యై మోహించి వరించి యాతని మెడలోఁ బుష్పమాలిక వైచెను) అని భారతమందే యున్నది. కావున నతఁడు నవమన్మథునివంటి సుందరుఁ డని తేలుచున్నది. అట్లు కాక కుష్ఠరోగియే యైనచో నందఱుమహారాజులు వచ్చియున్నప్పుడు «కన్యావరయతే రూపం» అనుటచే కుంతి రూపవంతుని వెదకుకొనునదియే గనుక యితని వరింపదు. ఆరాజమండలిలో నింతకన్న సుందరుఁడు లేఁడు గనుకనే యాతని వరించెను. దీనిం బట్టి విచారింపగాఁ బాండురాజు కుష్ఠముచే భిన్నభిన్నము లైనశరీరము గలవాఁడును గురూపియు రాజ్యానర్హుఁడును గా డని త్రిశుద్ధిగం దేలుచున్నది.

19 ఘనుఁడగు లక్ష్మీనరుసునకును — ఇందు ఘనుఁడనుదాని మొదట గుర్తు పెట్టి క్రింద, ఘనుఁడు = గొప్పవాఁడు, మేఘుఁడు, అని టీక వ్రాయించినారు. మేఘుఁడని వ్రాయుట కేమి కారణమో? మేఘుఁడు దాత గనుక యీ మేఘునివంటివాఁడగు రామబ్రహ్మము వినయాన్వితదాత యనుటకా యీ శ్లేష? ఆహా! యిది యెంతచక్కని శ్లేషయో! "తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదం" చిత్తగింపుఁడీ ఘనుఁడు శరద్భవుఁడని పోలఁదోఁచెడిని.

లక్ష్మీనరుసునకును — ఇంగ్లీషునఁ బిల్లలను బెంచుదాదులకు నరుసు లని పేరు. కొన్ని దేశములలో వారిని లక్ష్మి యనియుఁ బిలుచుట కలదు. ఇట లక్ష్మి యను నరుసా? లేక యిది స్త్రీయొక్క గాని పురుషునియొక్క గాని నామమా? ఏనామ మైనను "నరుసునకును మనుమఁడు" ఇందు 'ను' అనునది సముచ్చయమా? ద్వితీయమునకుఁ బ్రకృతి భాగమా? ఏభాగ మైనను రమ్యాభాసముగానే యున్న దని చెప్పవచ్చును. సాంతకయిత మందుఁ గూడ నిట్టిప్రయోగములా! ఇవియా సరసకవితాధురంధరత్వము !!

20 ధనదసమునకుఁ గృష్ణమకుం దనయుఁడు — ఈయిద్దఱును (ధనదసమకృష్ణమలు) రామబ్రహ్మముగారితండ్రియును దల్లియునా? లేక ధనదసమునకుఁ అనునది కృష్ణమకు విశేషణమా? కృష్ణమ ఆఁడుదియా? మగవాఁడా? ఆఁడుది యైనచో నిట్టివిశేషణంబు నొప్పునా? మగవాని కిట్టిపే రుండునా? వాడుకలో నున్నను గృష్ణయ యని కాని మఱియొకలాగునఁ గాని మార్చి వ్రాసినచో నిట్టిసందేహములకుఁ జోటియ్యదుగదా! వాడుకలో నున్న పేళ్లనే మనతోఁటికవు లెన్నెన్నివిధములుగా మార్చి యుపయోగించుకొనిరో చిత్తగింపుఁడు. మార్చిన నిటుఁ బ్రమాదము సంభవింపదు.

21 వినుచుందుముగా — దీనికే కొసవిసు రని పేరు. హా, అహా, ఆహా, షా, జా, సూ, గా, ఇత్యాద్యు లాకృతిగణంబులు. చూ. దోషప్రకరణము. మఱియు వినయాన్విత దాత మొదలగుపదములం బట్టి చూచినను నీకంపము అత్యాశుధారాప్రవాహమందుఁ గొట్టుకొనివచ్చిన ట్లున్నది.

22 మఱియు నీనాందిలో నటీసూత్రధారసంభాషణమున — సూత్రధారుఁడు నటిని సుందరీ, భాసురాంగీ, రసికురాలా, ప్రియురాలా, సన్నుతాంగీ, ముద్దియా, అని సంబోధింపించినారు. "శ్లో॥ నటామాత్యాగ్రజావిప్రానటీచార్యపదోచితాః" అని చెప్పుటచే

నటీసూత్రధారులు పరస్పర మార్యశబ్దవాచ్యులు' అని దశరూపకాదిగ్రంథములయం దున్నది. కావున సూత్రధారుఁడు నటిని ఆర్య యని పిలువవలయునె కాని యిట్లు పిలుచుట శాస్త్రము కాదు. ప్రస్తుతము మనకవు లానియమమును బాటింపక నాటకములు వ్రాయుచున్నారు. ఎవ రెట్లు వ్రాసినను కాళిదాసశాకుంతలమును, సరసముగాఁ దెనిఁగించినసుబ్బారాయఁడుగారివంటిప్రాజ్ఞు లిట్లు వ్రాయుట యనుచిత మశాస్త్రీయ మని చెప్పుచున్నాను.

23 “నటి—ఆర్యా! సుశిక్షితప్రయోగులగు, తమ కేపాత్రమువలనఁ గాని యేను మాత్రము కొదవ యొదవనేరదు” మూ— “సుశిక్షితప్రయోగతయా ఆర్యస్యనకిమపి పరిహాస్యతి” చక్కఁగఁ బ్రయోగము నడచుటచేత ఆర్యునకు నే లోపమును జరుగ నేరదు. అని యర్థము. సుబ్బారాయఁడుగారి తెలుఁగులోఁ “దమ కేపాత్రమువలనఁ గాని”.. యని పడినది. ఇట్లు వారు చూచినమూలములలో నున్నదో లేక నటి చెప్పినసూత్రధారునివాక్యమునకు సమాధానము గాన నిట్లు చెప్పించినారో? కాని— “నాటకాదౌ నిఖిలవాక్యానాం ప్రకృతపర్యవసాయీ కర్తవ్యతా దార్యస్య దుష్యంతస్య సుశిక్షిత ప్రయోగతయా గాంధర్వవివాహస్య శాస్త్రీయత్వా దతిశబ్దశక్తిమహిమ్నా సూచ్యతే; అత్ర త్రిగతంనామ వీథ్యంగముక్తం తదుక్తం దశరూపకే.

శ్లో॥ శబ్దశ్రుతేర నేకార్థయోజనం త్రిగతం త్విహ।
నటాదిత్రితయాలాపపూర్వరంగేత ఇష్యతే॥

అని చెప్పియుండుటంబట్టి, “తమ కేపాత్రములవలనఁ గాని” యని ప్రయోగించుట చేత ఆర్యశబ్దకావ్యార్థసూచకమును, నాటకలక్షణ మగుత్రిగత మనువీథ్యంగమును లోపించినవి.

24 తమ కేపాత్రము:—ఇందుఁ ‘దమకు’ ఏపురుషము? ప్రథమపురుషమా? మధ్యమ పురుషమా? ఇట దీని కర్థ మేమి? చూ. బాలవ్యాకరణము.

మూ. సుభగసలిలావగాహాః పాటలసంసర్గసురభివనవాతాః।
ప్రచ్ఛాయసులభనిద్రా దివసాః పరిణామరమణీయాః॥

అర్థము—జలకమాడుట కిష్టమును గూర్చునవియు, కలిగొట్టుపూలకలిపిడిచే వలచు వనవాతములు గలవియు, నీడలందు సులభముగా నిద్రఁ బుట్టించునవియు, కొనల రమణీయము లయినవియు నగుపగళ్ళు. క్రియ అధ్యాహారము. దీనికిఁ దెలుఁగు:—

చ. సలిలవిగాహనంబులు భృశంబు మనోజ్ఞము లెందుఁ బాటలం
బులచెలిమిన్ వనీపవనముల్ నెరపున్ సురభిప్రచారముల్
సులభత నాసపిల్లెడుఁ బ్రసుప్తి సుఖంబుగ నీడలందు నీ
లలితము లైనవాసరములం బరిణామమనోహరంబులన్.

25 భృశంబు, ఎందు, ప్రచారముల్, సుఖంబుగ, లలితము లైన, ఇత్యాదు లిందు యతిప్రాసపాదపూరణములు. ఇట్లు జల్లిపదములతో నింపింపఁబడి వచ్చినది. చిన్న పద్యమును పెద్దపద్యములో వ్రాయుట లనవే యని యెఱుంగునది.

26 మనోజ్ఞములు — సుందరములు "సుందరం రుచిరం చారు సుషమం సాధు శోభనం కాంతం మనోహరం రుచ్యం మనోజ్ఞం మంజు మంజులం" అమరము. ఇది సుభగ శబ్దమునకు వచ్చినది. స్నానములు అంపములుగా నున్నవి యని చెప్పుట సగసో క్తియా? "సుభగసలిలావగాహాః" జలావగాహయోగ్యము లైనవి అని గదా యభిప్రాయము.

27 పాటలంబుల...ప్రచారముల్ — పాటలముల స్నేహముచేత వనీవాయువులు పరిమళప్రచారములను నెరపును. విస్తరింపఁ జేయును. ఇందుఁ బ్రచారముల్ అనుట కర్థ మేమి? చూ. మూలార్థము.

28 సులభత...నీడలందు — సులభత్వముచేత సుఖముగా నీడలందుఁ బ్రసుప్తి యాసపిల్లును. చిత్తగింపుఁడీవాక్యప్రయోగము. ఇందు సులభత కర్థము సుగమన్యు. ఇదియే సరసము.

23 సుఖంబుగ — ఇది మూలమం దున్న యేపదమునకు వచ్చినదియో? చూ. మూ. "ప్రచ్ఛాయసులభనిద్రాః"

30 "పరిణామమనోహరంబులన్ — ఇవి వాసరముల ననుదానివిశేషణము" అని లఘుటీకలో వ్రాసినారు. లఘుటీకలో విశేషవిశేష్యములు లోకువవి గూడఁ జెప్పుదురా? చెప్పవలయునా? మఱియొకకవిత్వమందు నవసరము లేదు గాని వీరికవిత్వమందు ముఖ్యముగాఁ జెప్పవలయును. అట్లు చెప్పకున్నచో 'వాసరంబులన్' అనినవెనుక 'బరిణామమనోహరంబులన్' అని పద్యములోఁ బడినది. గనుక యీద్వితీయలు సమ్యగర్థబోధకములు గావున విశేష్యము చెప్పినపై విశేషణము చెప్పఁబడి యున్నది గాన నిటఁ బండితుల కైన నర్థము కావుట దుర్లభము కావున నిట్లు చెప్పినారు. ఇది యొకటియే కాదు వీరికవిత్వ మంతయు నిట్లే యుండును. కావున లఘుటీక యత్యావశ్యక మనియే చెప్పవచ్చును. మఱియు 'నిట సందిగ్ధ సమాస, పునరా...

శ్లో॥ సందిగ్ధం తన్మతం యత్స్యాత్సందిగ్ధార్థ ప్రతీతికృత్॥
శ్లో॥ సమాప్యపునరాదానే సమాప్తపునరాత్తకం॥
ఇందు మనోజ్ఞమనోహరశబ్దంబులు కోశదృష్టపర్యాయము లని గ్రహించునది.

## 6 వపుట.

మూ॥ ఈషచ్చుంబితానిభ్రమరైస్సుకుమారకేసరశిఖాని।
అవతంసయంతిదయమానాః ప్రమదాశ్శిరీషకుసుమాని॥

అర్థ — భ్రమరములచేఁ గొంచెము కొంచెము చుంబింపఁ బడినవి గనుకనే సుకుమారము లైనకింజల్కములకొనలు గలిగినదిరిసెనపూవులఁ గడుం గడు దయతోఁ బ్రమదలు (స్త్రీలు) కర్ణభూషణములుగఁ జేసికొనుచున్నారు.

## తారుమారుపద్యము.

తే. గీ. కమ్రసుకుమారకేసరాగ్రములు గలిగి
తుమ్మెదలచేత దరచుంబితమ్ము లగుశి
రీషకుసుమములను దయాహృదయ లగుచుఁ
దాల్తు రింతులు కర్ణావతంసములుగ.

**31** కమ్ర...గలిగి— "అత్రభ్రమరైః ఈష చ్చుంబితత్వేన దరవికాసిత్వం ద్యోత్యతే అతఏవకేసరాణాం సౌకుమార్యం చిరవికాసేతు కేసరాణాం మ్లానతా భవతి" అని వ్యాఖ్యానము. ఈషచ్చుంబితములు గనుకనే సుకుమారములు అని మూలమున నున్నది. అట్టిస్వారస్యమును జెడఁగొట్టి తెలుఁగులోఁ గమ్రసుకుమార యని పద్యము తారుమారు చేసి ప్రారంభింపఁ బడి పాడు చేయఁ బడినది. "భ్రమరై రీషచ్చుంబితానీత్యనేన నాయికాయాః కన్యకాత్వేనా ప్రగల్భతయా యౌవనజనితవిలాసాల్పతా ధ్వన్యతే. సుకుమారకేసరశిఖానీత్యనేన కరతలాంగులిప్రభృతితత్తదవయవానామతి సౌకుమార్యం వ్యజ్యతే. శిరీషకుసుమత్వారోపేణనాయికాయాః పద్మినీజాతితా సూచ్యతే, ప్రమదానామవతంసకరణేనసర్వనాయికాశ్రైష్ఠ్యం వ్యజ్యతే." కాళిదాసకవిత్వ మిట్లు వ్యంగ్యప్రధాన మై రసవత్తరముగా నుండును. దానిలో నేయింతశబ్దము వ్యత్యయవినిమయాదులం బొంది తెలిఁగింపఁ బడినను రసాభాస మగు నని వేఱ చెప్పవలయునా?

# ఆంధ్రశాకుంతలవిమర్శనిరసనము

ఉపోద్ఘాతమున నేను గనఁబఱిచిన దేశోషకార్యాంశములవలన శాస్త్రిగారి పాండిత్యప్రకర్ష మెల్లరకు విశదమగుచున్నది కదా! ఇట్టివారివిమర్శనాభాసమునకు బదులు వ్రాయఁ బూనుట, యొకవిధమున హేయముగాఁ దోఁచినను, సామాన్యులకుఁ గలుగు దుర్భ్రాంతిని బరిహరించుటకై ప్రత్యుత్తర మీయ వలసి వచ్చినది. శ్రీ. కృ. శాస్త్రిగారు తమవిమర్శనాభాసమునకు ముఖమండనముగా నొకపీఠికను వ్రాసి, యందులో విమర్శనములు వ్రాయుటయందలికుతూహలము తమ కధికతర మైనట్లు వ్రాసికొన్నారు. కుతూహల మధికతర మైనంతమాత్రమున నేమిలాభము? అందులకుఁ దగినశక్తి కూడ నుండవలయును. శక్తికి మీఱినపరుగు లెత్తుట పరిహాసాస్పదము గదా?

"విమర్శనగ్రంథములు లోకోపకారకము లని యిప్పటి కెల్లవారికిని నిశ్చయముగాఁ దెలిసియున్నవిషయమే" యని శాస్త్రిగారు వ్రాసికొన్నారు. ఈవాక్యములో "ఇప్పటికి" ననుమాట యపార్థకము. ఇప్పటి కన నేల? ఇఁక ముందు మాత్ర మవి లోకోపకారకములు గావా? ఇప్పటి కనుమాటఁ దొలఁగించి యీవాక్యమును జదివిన యెడల, నందలియర్థభేదము చదువరులకు గోచరింపఁ గలదు.

శాస్త్రిగారు వేణీసంహారాదినాటకవిమర్శనములు తాము చేసి యున్నట్లు గూడ వ్రాసికొన్నారు. విమర్శనములమాట కేమి గాని, వారు క్రొత్తగా వేణీసంహారము నే తెలిఁగించి ప్రకటించుకొన్నారు. అందువలన శాస్త్రిగారి కెట్టువంటిపేరు వచ్చినదో వారిచిత్తమునకే విశదము. వేణీసంహారమునకు విమర్శనము గూడ వ్రాసినార మని చెప్పుకొనెడుశాస్త్రిగారు తెలిఁగించినవేణీసంహారములోనియొకపద్యము వసురాయఁడుగారిపద్యముతోఁ గూడ నీక్రింద వ్రాయుచున్నాను. రెంటిని జదివిచూచి, శాస్త్రిగారి కవిత్వసామర్థ్యమును జదువరులు తెలిసికొందురు గాక. శాస్త్రిగారిపద్యమున ముఖ్యముగాఁ జివరపాదము జాగరూకతతోఁ బరిశీలింపుఁడు. ఇట్టిపొఁడుగుబాదములు శాస్త్రిగారికిఁ గ్రొత్తలు గావు.

చ. ఘటజుఁడు గావ నున్నఁ గినుకం దలఁ గొట్టెఁ గిరీటి సైంధవున్
గటకట ! దుస్ససేను హరిణంబును బోలెను జీల్చె భీముఁ డె
క్కటిప్రతినల్ లఘుక్రియను గాఁ బగవారికిఁ జేయు దైవ మి
ప్పటికిని గోర్కె దీరఁ గురువంశపరాఙ్ముఖతన్ విడఁ డంచు నెంచెదన్.

శ్రీ॥ కృ॥ చతుర్థాంకము 2 పద్యము

చ. దొరఁకొని సింధురాజు తలఁ ద్రుంచెఁ గిరీటి గురుండు గాచినన్;
హరిణమునట్లు చీరె నిపు డక్కట ! భీముఁడు దుస్ససేను; దు
ష్కరపుఁబ్రతిజ్ఞలున్ సులువుగాఁ బగవారికి నెగ్గఁ జేసెడున్;
గురుకులమందు నింక విధి క్రూరతఁ బాయఁడ యంచు నెంచెదన్. వ॥ సు॥.

వసురాయఁడుగారు తమశాకుంతలపీఠికలో “నాకంటె నెక్కుడుసామర్థ్యము గలవా రనేకు లీవఱలో నీయభిజ్ఞానశాకుంతలమును వేలు వేలు గాఁ దెలిఁగించి ప్రకటించి యున్నారు. కాని, వానియందు సందిగ్ధస్థలముల భావివివరణాదులు లే కుండుటచేత, మూలమునందలిచమత్కారములనేకములు గ్రహించి యానందించుభాగ్యము పెక్కండ్రకు దుర్లభ మగుచున్నందువలన, కొందఱు మిత్రులు ప్రోత్సాహపఱుపఁగాఁ బూర్వోక్త రీతిని లఘుటీకాసమేతముగా దీనిని ముద్రింపించి ప్రకటించితి” నని వ్రాసి యుండఁగా, వీ శాస్త్రిగారు పైవాక్యములోని “నాకంటె నెక్కుడుసామర్థ్యము కలవా రనేకులు” అను మొదటిభాగమును, “కొందఱు మిత్రులు ప్రోత్సాహపఱుపఁగాఁ బూర్వోక్త రీతిని లఘుటీకాసమేతముగా” ననుచివరభాగము కొంతయును, దీసివేసి “అనేకు లీవఱలో నీయభిజ్ఞానశాకుంతలమును వేలు వేలు గాఁ దెలిఁగించి ప్రకటించి యున్నారు కాని, వానియందు సందిగ్ధస్థలముల భావవివరణాదులు లేనందుచేత మూలమందలిచమత్కారము లనేకములు గ్రహించి యానందించుభాగ్యము పెక్కండ్రకు దుర్లభ మగుచున్నందువలన ....... దీనిని బ్రకటించితిని” అని యనువదించి యున్నారు. ఈయనువాదములో వాక్యముమొదటఁ గొంతభాగము తీసివేసినట్లు సూచించుచిహ్నము లయినను వేసి యుండ లేదు. ఆవాక్యమునం దారెండువిషయములు శాస్త్రిగా రెత్తివేసి యాలాగున ననువదించుట, తన్మూలమున వసురాయఁడుగారియందు దోషారోపణ మేదేనిఁ జేయుటకే యని, సరి యయినపీఠికావాక్యమును జదివినవార లిపుడు గ్రహించుకో లేక పోదురా? ఈవ్రాఁతవిమర్శనమా, విమర్శనాభాసరూప మయినప్రతారణమా? లఘుటీకతోఁ గూడఁ దమగ్రంథమును బ్రకటించి చదువరులకు సాయపడుట వసురాయఁడుగారి కొక దోషమా?

"కలరు గదా విమర్శకులు గ్రంథవిశుద్ధికి" నని, వసురాయఁడుగారి కృత్యాదిపద్యములలోని యొకపద్యమందలి మూఁడవపాదములోని మొదటివాక్యమును దమవిమర్శనోద్యమమునకుఁ గారణముగా శాస్త్రిగారు వ్రాసికొన్నారు. "పానకంబునన్ నలుసులు దాఁగుటల్ పొసఁగునా యెసఁగన్ వడిగట్టువ స్త్రిముల్" అనుతత్పద్యశేషమును గూడఁ బైవాక్యముతోఁ జేర్చి చదివినయెడల, గ్రంథమందలిరసమును లేశమును గ్రహింప లేక, కొన్ని యచ్చుతప్పులను, గొన్ని తమకు బొత్తిగఁ దెలియనిసంగతులను, గొన్నితమసందేహములను, విమర్శన మని పేరు పెట్టి ప్రకటించుకొనునీశాస్త్రిగారెట్టివిమర్శకులుగా నుందురో, యందలియుపమానమువలననే తేటపడఁ గలదు.

కాళిదాసుమూలమునకుఁ గూడ వసురాయఁడుగారు వంకఁ బెట్టినట్టు లీశాస్త్రిగారు విని, కని, యున్నారఁట. కేవలము వినియే యున్నచోఁ, నయ్యజ్ఞానము చెప్పినవారిమీఁదఁ బడిపోయి యుండును. కనియున్నట్టు గూడ వ్రాసికొనుటచే నది యిప్పుడు శాస్త్రిగారిమీఁదికి సైతము చల్లగా జాఱినది. శాస్త్రిగారికిఁ గాని, మఱియొకరికిఁ గాని, యట్టివిపరీతార్థ మెక్కడఁ దోఁచినదో నాకుఁ దెలియదు. కాని, వసురాయఁడుగారు మాత్రము కాళిదాసుమూలమున నెక్కడను వంకఁ బెట్టి యుండ లేదు. అట్టివిషయ ముండిన శాస్త్రిగారు చూపవలయును.

వసురాయఁడుగారిశాకుంతలగ్రంథ మామూలాగ్రముగాఁ దాము చదివినట్టు శాస్త్రిగారు వ్రాసికొన్నారు. కాని యామాట యసత్యము. వీరు వసురాయఁడుగారి తెలుఁగుశాకుంతలము కాని, మూల మగుకాళిదాసశాకుంతలము గాని, యామూలాగ్రముగాఁ జదివి యుండ లేదు. నిజముగా నం దొకటి యైనఁ బూర్ణముగా శాస్త్రిగారు చదివియే యున్నయెడల, దుష్యంతునిరాజధాని హస్తినాపుర మని వసురాయఁడుగారు పీఠికలో వ్రాసినవిషయ మీశాస్త్రిగా రాక్షేపించుచు "ఇ ట్లైభారతమునం దున్నదో కాళిదాసశాకుంతలములోనే యున్నదో" యని ప్రశ్నించి యుండరు. "ప్రియంవదా- (కర్ణందత్వా) అనసూయే! త్వరయ ౨. ఏతేఖలు హస్తినగరగామినో ఋషయః శబ్దాయంతే" అని కాళిదాసశాకుంతలములోనే యున్నది. చదివి చూచుకొనుఁడు. హస్తినాపురము దుష్యంతరాజధాని యనుటను గూర్చి శాస్త్రిగారికి సందేహ మున్నదంట. ఆసందేహము తమకు వసురాయఁడుగారు తీర్పవలయు నంట! సందేహము తీర్చుకోఁ గోరునెడల, వారియొద్దకుఁ బోయి విధేయతతో నడుగవలయును. అంతే కాని యీ విమర్శనాభాసమా, యట్టిసంశయములను దీర్చుకొనుటకు సాధనము?

"సందిగ్ధములు కలుగ కుండ గ్రంథములు వ్రాయుదు మని ప్రతినఁ బట్టినవారికి" నని వసురాయఁడుగారికి శాస్త్రిగారొక విశేషణము వేసినారు. వసురాయఁడుగారట్టి ప్రతిన యెచ్చటను జేసి యుండ లేదు గాని, "నాకంటె నెక్కుడుపాండిత్యము గలవారనేకు" లిత్యాదిపూర్వోక్తవాక్యమునందు, ముందువెనుకల శాస్త్రిగారు చేసిన యింద్రజాలమువలనఁ జదువరుల కట్టియర్థము తోఁపవచ్చును. అట్లు తోపించుటకే యట్టి మోసము నాయన కావించిన ట్లిక్కడ స్పష్టపడుచున్నది. ఇది ప్రతారణము కాదా? "సందిగ్ధములు గలుగ కుండ" నని వ్రాసికొన్నమాట "సందేహములు గలుగ కుండ" నని శాస్త్రిగారు దిద్దుకొనుట మేలు. విరుద్ధార్థము గల్పించుతలంపుతో శాస్త్రిగారు కొన్నిమాటలు దీసివేసి యనువదించినవాక్యములో "సంధిగ్ధస్థలంబుల" నని వసురాయఁడుగారు ప్రయోగించుటఁ జూచి, వీ రీమాట నాడినట్లు తోఁచుచున్నది. అది విశేషణము గనుక నచ్చట సరిపడి యున్నది. ఇచ్చట విశేష్యము కావలెను గనుక నది పొసఁగి యుండదు. ఈప్రయోగము "రాజే! తవముఖాంభోజే" యనుపురాతన విషయమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది.

"మఱియు నీనాటకము మొదలఁ గవిగారిష్టదేవతాప్రార్థనాదిక మని కొన్ని సొంతపద్యములు వ్రాసినారు. శాకుంతలనాటకమును విమర్శించుటే ప్రధాన మనుకొంటిని గావున, నవి విడిచిపెట్టఁబడినవి......నే నీగ్రంథము విమర్శింపఁ బూనుట కాళిదాసగ్రంథమునందలిభావ మెట్లు వివరణము చేసినారో చూత మనియే కాని కవిని దిరస్కరింపవలయు నని కా దని విన్నవించుచున్నాఁడ" నను నీవాక్యములతో శాస్త్రిగారు దమపీఠికను ముగించినారు. పైనియమమువలన శాస్త్రిగారు కాళిదాసశాకుంతలనాటకాంశములు తెలుఁగున నెట్లున్నవో యనువిషయమును గూర్చియే కాని వసురాయఁడుగారు సొంతముగా వ్రాసినవానిం గూర్చి తాము వ్రాయఁ బూనుకొననట్లు స్పష్టపడుచున్నది గదా! శాస్త్రిగారు తా మేర్పఱచుకొన్నయాకట్టులో నిలఁబడి యున్నారా? లేదు. కృతిమొదలిపద్యములు వసురాయఁడుగారు సొంతముగాఁ జేసినవి గాన వానిని విడిచితి నని చెప్పుకొనుచు, నాపద్యములకంటె పూర్వమం దున్నపీఠికలోని హస్తినాపుర మనుమాటను గూర్చి తమకొత్తపాండిత్య మెంతో చూపుకొన్నారు. ఇది పూర్వాపరవిచారణాశూన్య మైనయసందర్భప్రవ్రాత కాదా? ఇఁక ముందు గూడ వీరు తమ నియమ మెంతవఱకుఁ బాటించినారో పరిశీలింతము.

యాసృష్టిస్స్రష్టురాద్యా, వహతి విధిహుతం యాహవి, ర్యాచహోత్రీ,
యే ద్వే కాలం విధత్తః, శ్రుతివిషయగుణా యాస్థితా వ్యాప్య విశ్వం,
యా మాహు స్సర్వభూతప్రకృతి రితి, యయా ప్రాణినః ప్రాణవంతః,
ప్రత్యక్షాభిః ప్రపన్న స్తనుభి రవతు వ స్తాభి రష్టాభి రీశః॥

"అష్టమూర్తి (శివుఁడు) మిమ్ము రక్షించుఁ గాక యని దీనియభిప్రాయము" అని శాస్త్రిగారు సులభముగా నొక్క వాక్యములోఁ బయిశ్లోకమునకు వ్యాఖ్యానము చేసివేసినారు. మూర్ఖప్రతారణముగా నేవో కొన్ని * యథాతులు వేసి, వసురాయఁడు గారికవిత్వమునందలిగుణములను దోషములుగా సమర్థింప వలయు ననుకుతూహలమే గాని, కాళిదాసకవిత్వమందలి నైనను గుణము గ్రహించి దానిని వెల్లడించుశక్తి యీ శాస్త్రిగారి కున్నట్లు కంచుదివియలు గొని వెదకినను గానరాదు గదా! శాస్త్రిగారు ప్రకటించినయాస్వల్పాభిప్రాయమే తనలోనిసారాంశమయినయెడల, నీశ్లోకము సకలమహీమండలమండనాయమాను లయినసమస్తవిద్వత్ప్రకాండులచేతను సర్వనాటకోత్తమ మని యేకగ్రీవముగాఁ బ్రశంసింపఁబడునభిజ్ఞానశాకుంతలమునకుఁ దిలకముగా నుండఁగలదా?

శ్లో॥ "కాళిదాస గిరాంసారం కాళిదాస స్సరస్వతీ
చతుర్ముఖోథవా సాక్షా ద్విదు ర్నాన్యేతు మాదృశః"

---

* పూర్వము విద్యాగంధశూన్యుఁడయి లక్షాధికారి యయినయొకవైశ్య నాశ్రయించి పండితుఁడ నని పేరు పెట్టుకొని పామరుఁ డగుపాఱుఁ డొకఁడు బ్రదుకుచుండెడివాఁడు. ఒకప్పు డావణిజునొద్దకు యాచనాపరుఁ డొకవిద్వాంసుఁడు రాఁగా, నాస్థానపండితుఁ డయినబాపనయ్యా కావిద్వన్మత్తేభముతోఁ బ్రసంగింప వలసి వచ్చినది. అప్పుడు క్రొత్త పండితుఁ డర్థవిచారణమునకు "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" యనుసూత్ర మెత్తుకోఁగా, దుండగీఁ డగునయ్యథాజాతుఁడు గ్రక్కు దిప్పకుండ "నథాతో తండ్రి జిజ్ఞాసా, అథాతో తాతజిజ్ఞాసా, అథాతో తాతతండ్రి జిజ్ఞాసా, అథాతో తాతతాత జిజ్ఞాసా" అని యిట్లు పెక్కుసారు లథాతో యనుశబ్దము వినఁబడునట్లు బిగ్గరగా నఱవఁగా నప్పండితసింహము దెల్లపోయెను. మూఢుఁ డగునమ్మాఁడసకొలమునాతఁడును వానిపరివారమును, మనపండితుఁడే అథాతు లెక్కువ వేసినాఁ డని సంతోషించి వానిని దొంటికంటె నెక్కుడుగా సన్మానించినా రఁట. నాఁటనుండియుఁ బండితమానుల ప్రతారణోక్తుల కథాతు లనువ్యవహారము రూఢమయినది.

కాళిదాసునివాక్సారము కాళిదాసునకు, సరస్వతికి, బ్రహ్మకు, సరిగాఁ దెలియును గాని యితరు లగుమావంటివారికిఁ దెలియ దని వ్యాఖ్యాతృశిరోమణి పెద్దిభొట్లుగారు ప్రశంసించినారు. అపారరసబహుభావగంభీర మైనయీనాందీశ్లోకము నాలోచింపఁగాఁ, గామధేనుకల్పవృక్షైరావతోచ్చైశ్శ్రవశ్చంద్రమోప్సరఃకౌస్తుభాదిరత్నగర్భ మగుపాలకడలి స్ఫురించుచున్నది. కాళిదాసవాక్సారమును గూర్చి పెద్దిభొట్లుగా రన్నమాట సత్యమే. దిగినవారికిఁ గాని లోఁతు దెలియదు.

నాందియందు నెనిమిది గాని, పండ్రెండు గాని, పదునెనిమిది గాని, యిరువదిరెండు గాని, పదము లుండ వలయు ననియు, నందుఁ జంద్రాదిమంగళపదము లుండ వలయు ననియుఁ, గావ్యార్థము గూడ నందు సూచింపఁ బడ వలయు ననియు, నియమమున్నది. తన్నియమమునకు భంగము గలుగ కుండ నద్భుతప్రతిభాభాసురుం డగు కాళిదాసు దనకుఁ బ్రియ మయినస్వభావోక్తితో రచియించినపయిశ్లోకమున కర్థాదులీక్రింద వివరించుచున్నాను.

భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, సూర్యుఁడు, చంద్రుఁడు, యజమానుఁడును (సోమయాజి) శివునియష్టమూర్తు లని చెప్పుదురు. కావున నీశ్లోకమునఁ గవి యట్టిప్రత్యక్షము లైనయష్టమూర్తులతోఁ గూడినశివుఁడు మిమ్ము రక్షించుఁ గాక యని ప్రేక్షకుల నాశీర్వదించుచున్నాఁడు. ఎట్లనఁగా:—

౧ యాసృష్టిస్స్రష్టురాద్యా = ఏది బ్రహ్మయొక్క మొదటిసృష్టియో—(ఆదియందు జలమే బ్రహ్మ సృజించినాఁ డని యుండుటచేత దీన శివునిజలమూర్తి తోఁచుచున్నది.)

౨ వహతి విధిహుతం యా హవిః = విధిచేత వేల్వఁబడు (నేయి మొదలగు) హవిస్సు నేది వహించునో—(అగ్నిని హుతవహుఁ డందురు గాన దీన శివుని తేజోమూర్తి దోఁచుచున్నది.)

౩ యా చ హోత్రీ = ఏది (ఆజ్యాదిహవిస్సును) హోమము చేయునో—(దీన యజమానరూప మయినశివమూర్తి చెప్పఁబడినది.)

౪ యే ద్వే కాలం విధత్తః = ఏరెండు కాలమును సలుపునో—(కాలము నిత్య మయినను దద్విభాగము చేయుచున్నవారు సూర్యచంద్రులు గావున శివునివి యగునారెండు మూర్తులు దీనఁ దోఁచుచున్నవి. మఱియు నాందీశ్లోకమున వక్తవ్య మగుచంద్రాభిధానము గూడ దీనఁ బ్రతిపాదింపఁ బడినది.)

౫ శ్రుతివిషయగుణా యాస్థితా వ్యాప్య విశ్వమ్ = ఏది శబ్దగుణము గల దై యంతట వ్యాపించి యున్నదో—(దీన శివునియాకాశమూర్తి దోఁచుచున్నది. "శ్రుతివిషయగుణా" యనుటచేతనే యాకాశమూర్తి దోఁచుచుండఁగా "స్థితా వ్యాప్య విశ్వ" మ్మని కూడఁ జెప్పఁ బడుటకుఁ గారణము వ్యాఖ్యాతలు నానావిధముగా వ్రాసి యున్నారు. తద్విచార మిట గ్రంథవిస్తరహేతువు.)

౬ యామాహు స్సర్వభూతప్రకృతి రితి = దేనిని సర్వపదార్థములకుఁ గారణ మందురో—(చరాచరరూపము లగునెల్లపదార్థములకు నేదో యొకవిధమున భూమి కారణ మగునని చెప్పుదురు గావున దీన శివుని పృథ్వీమూర్తి దోఁచుచున్నది.)

౭ యయా ప్రాణినః ప్రాణవంతః = దేనిచే జంతువు లుత్కృష్ట మగుజీవనము గల వగునో—(వాయువు జగత్ప్రాణుఁడు గాన, శివునియనిలమూర్తి దీనఁ దోఁచుచున్నది.)

౮ ప్రత్యక్షాభిః ప్రపన్న స్తనుభి రవతు వ స్తాభి రష్టాభి రీశః = అట్టిప్రత్యక్షము లగు (ఇంద్రియగోచరము లగు) నెనిమిదితనువులతోఁ గూడినశివుఁడు మిమ్ము రక్షించుఁగాత మని ప్రేక్షకుల కాశీర్వచనము.

ఆవనుమాటతో నావును దెలిపినట్లు, గడ్డి తినునది, పాలిచ్చునది, కొమ్ములు గలది, లోనుగాఁ గలవాక్యములలో దేనితో నయిన దానిఁ దెలుపుట యశక్యము గదా! ఈ శ్లోకమున శివమూర్తు లగుజలాదులను జలాదిపదములతోఁ గాక "యాసృష్టి" రిత్యాది వాక్యములతోఁ దెలుపుటచేఁ గాళిదాసునియలంకారశాస్త్రపాండిత్యము ప్రకట మగుటయే కాక, కావ్యమునకు జీవప్రాయ మయినధ్వని కూడ నిందుఁ బూర్ణముగాఁ బోషింపఁ బడుచున్నది. పద్యమునందు నాల్గిటికంటె నెక్కువపాదములను, బ్రస్తుతనాందియం దెనిమిదింటికంటె నెక్కువవాక్యములు నుండుటకు వలను పడనందున, యజమానరూపమూర్త్యర్థక మయినమూఁడవవాక్యము తక్కినమూర్తులను దెలుపువాక్యములవలె విపులముగను గూఢార్థముగను జెప్పఁ బడక పోవుటయు, నాలుగవవాక్యములో రెండుమూర్తు లిమిడ్చి చెప్పఁ బడుటయుఁ, దటస్థించినట్లు లూహింప నయ్యెడిని.

ఈశ్లోకమునఁ బంచభూతముల ననులోమక్రమమునఁ గాని, విలోమక్రమమునఁ గాని, కాక, కవి వానిని దాఁటుమాఱుగాఁ జెప్పుటకుఁ గారణ మూహింప వలసి యున్నది. జలభూత మనులోమ్యక్రమమున నాల్గవదియు, విలోమక్రమమున రెండవదియుఁ గావలసిన దయినను సృష్టిక్రమము ననుసరించి కవి దానిని మొట్టమొదటను, దానియందుఁ బుట్టిన దని తదనంతర మగ్నిని, అగ్ని నవిచ్ఛిన్నముగాఁ గాపాడుచు నుపాసించువాఁ డని తదనంతరము యజమానుని, యజమానునికి హోమాదిక్రియాకాలమును బోధించువాఁ డని

తదనంతరము సూర్యచంద్రులను, ఏతత్క్రియాకలాపము వేల్పులను గూర్చి కావున నావేల్పులస్థాన మని కాని, సూర్యచంద్రులకు సంచారస్థాన మని కాని, తదనంతరము దివంబును, రోదసీ యంతరము నేకాండ మగుటచేఁ దదనంతర మధోభాగ మయినభూమిని, భూమ్యాకాశములు సకలజంతునివాసయోగ్యంబు లగుటచేఁ దదనంతరము తజ్జంతుజీవనహేతు వయినవాయువును గ్రమముగ వర్ణించినాఁ డని తోఁచుచున్నది.

"సృష్టిస్స్రష్టుః, వహతి విధిహుతం యా హవిః, ప్రాణినః ప్రాణవంతః, ప్రత్యక్షాభిః ప్రపన్నః, తనుభి రవతు వ స్తాభి రష్టాభి" యనుచోట్ల శబ్దాలంకార మనుప్రాస మూహించునది.

ఇంక నిందుఁ గావ్యార్థసూచనావిషయము విచారింపఁ బడుచున్నది. అత్యంతసౌందర్యవతి యనుటకు మేఘసందేశములో "సృష్టిరాద్యేవ ధాతుః = బ్రహ్మయొక్క మొదటిసృష్టివలె" నని కాళిదాసు వర్ణించి యున్నాఁడు గనుక, తద్భావానుసారముగా "యా సృష్టిస్స్రష్టురాద్యా" యనువాక్యముచే, నిరుపమానసౌందర్యము గలది యని కాని, సృష్టికిఁ బ్రతిసృష్టిఁ జేసి బ్రహ్మీభవించినవిశ్వామిత్రునికూఁతు రని గాని, శకుంతలయు,

"వహతి విధిహుతం యా హవిః"—దీనివలన శకుంతల గర్భము ధరించుటయు,

"యా చ హోత్రీ"—దీనివలన కణ్వమహర్షియు,

"యే ద్వే కాలం విధత్తః"—దీనివలన శకుంతలను రాజు ఆనవాలుపట్టుటకుఁ దగినవిధము నామెకుఁ దెలియఁ జేసినయనసూయాప్రియంవదలును,

"శ్రుతివిషయగుణా"—దీనివలనఁ, దద్వాక్యములోని గుణశబ్దము మూఁడనుసంఖ్యను దెలియఁజేయునది గాన, దుష్యంతునిచెంతకి కణ్వసందేశమును వేయఁ బోయిన గౌతమీశార్ఙ్గరవశారద్వతులు ముగ్గురును,

"యా స్థితా వ్యాప్య విశ్వమ్"—దీనివలన విశ్వవ్యాప్త మయినశకుంతలాపాతివ్రత్యకీర్తియును,

"యా మాహుః సర్వభూతప్రకృతి రితి"—దీనివలన సర్వ (సత్వ) దమనుఁ డని పేరు పొందినశకుంతలాపుత్రుఁ డగు భరతుఁడును,

"యయా ప్రాణినః ప్రాణవంతః"—దీనివలన దుష్యంతునిధర్మశాసనమునఁ బ్రజలు సుఖముగా జీవించుటయును, "ప్రత్యక్షాభిః ప్రపన్న స్తనుభి రవతు వ స్తాభి రష్టాభి రీశః"—దీనివలన వష్టదిక్పాలకాంశసంభూతుఁ డయినదుష్యంతచక్రవర్తియు సూచింపఁ బడుచున్నారు. మఱియు నీకడపటివాక్యమువలన మారీచాశ్రమమునం దదితి, కశ్యపుఁడు, మేనక, దుష్యంతుఁడు, శకుంతల, భరతుఁడు, మాతలి, కశ్యపశిష్యుఁ డగుగాలవుఁడు ననునీయెనమండ్రును నాటకాంతమున రంగమునఁ దోఁచువిషయము గూడ ధ్వనించుచున్నది. మేనక తనయొద్దనే యున్నట్టు లదితి చెప్పుచున్నవిషయ మిట యోజింపవలెను.

రామమోహనుఁడు రచించినగ్రంథములనామంబుల బట్టియే యం దనేకము లుపనిషత్తులభాషాంతరము లని విశదపడఁ గలదు. మఱియు నాగ్రంథము లనేకభాషలలోఁ బరివర్తన మొనరింపఁ బడుటచే, నాతని కాయాభాషలయందుఁ గలనిరుపమానపాండితియు మతవ్యాపనమునం గలప్రజ్ఞావిశేషములును దెల్ల మగుచున్నవి. రామమోహనుఁ డుపనిషత్తుల భాషాంతరీకరించుటకుఁ గారణము లేక పో లేదు. అతఁడు సంస్కృతవాఙ్మయముం బరిశోధించునెడ నుపనిషత్తులయందలినిష్కళంకము లగుపరిశుద్ధాస్తికమతసిద్ధాంతము లాతనిదృష్టిపథము నాకర్షింప, విగ్రహారాధనాపరు లై యజ్ఞానాంధకారమున మునిఁగియున్నస్వదేశీయులకు సత్య మై నిత్య మై స్వాభావిక మైనమతసిద్ధాంతములఁ బ్రబోధించి యేకదైవతారాధనముయొక్కప్రాశస్త్యమును వెల్లడించుట కీయుపనిషత్తులే ప్రధానసాధనము లని యెంచి వానిని బరివర్తించెను. ఈగ్రంథములు వెలువడినతోడనే హిందూసంఘమున పెద్దసంక్షోభము జనించి నానాదేశంబుల వ్యాపించెను. పూర్వాచారపరాయణులక్రోధానలంబు ప్రజ్వరిల్ల వా రంద ఱొక్కుమ్మడి రామమోహనునిపైఁ దలపడి యాతనిఁ బలుతెఱంగుల బాధింపఁ దొడంగిరి. పూర్వ మాతనితోడునీడ లై నిలిచియున్నయనుచరు లంద ఱొక్క రొక్కరె చేవిడుచుటచే నాతఁ డసహాయుఁ డై యొక్కరుఁడె రణరంగమునఁ బ్రవేశించి యుద్ధము గావింప వలసి వచ్చెను.

సత్కార్యాచరణమునకై కంకణము గట్టుకొనినమహాత్ములు ప్రపంచ మంతయు నొక్కటి యై యొక్కుమ్మడిఁ బ్రతిఘటించినను జలింపరు గదా! రామమోహనుఁడు తనకుఁ బ్రతిపక్షులు గావించినకష్టపరంపరల నెల్ల శాంతముతోడను ధీరతతోడను సహించి భగవంతునిపై భారము వైచి పూనినకార్యమును సాధింపఁ గడంగెను. ఈవిషయమును గూర్చి తనవేదాంతసారమునం దాతఁడె యిట్లు వ్రాసికొనియున్నాఁడు:—

“మనఃపూర్వక మై యంతరాత్మప్రబోధిత మగుమార్గము ననుసరించుటచే, బ్రాహ్మణకులమున జన్మించిన నేను నాబంధుమిత్రులయాక్షేపములకుఁ దిరస్కారమునకును లో నయితిని. అయినను నాయల్పప్రయత్నములు న్యాయదృష్టితోఁ బరిశీలింపఁ బడి కృతజ్ఞతాపూర్వకముగఁ జేకొనఁబడునుదిన మెన్నఁటి కైన రాక యుండునా యనుదృఢవిశ్వాసమున శాంతముతో నోర్చి యుండఁ గలను. ఏది యె ట్లైనను నెవ్వ రేమి యన్నను, న న్నీయుపశాంతి మాత్రము విడువదు. ఎవ్వఁడు మనకార్యముల రహస్యమునఁ గనుఁగొని ప్రత్యక్షమున వానికిఁ బ్రతిఫలముల నొసంగునో, యట్టిపరాత్పరునకు నాయాశయములు హితములుగ నున్న నా కంతియే చాలును.”

## రామమోహనుఁడు జీసనుసిద్ధాంతములఁ బ్రచురించుట.

1820వ వత్సరమున రామమోహనుఁడు క్రొత్తమార్గమును ద్రొక్కి తనమిత్రులను శత్రులను గూడ నాశ్చర్యమగ్నులుగఁ గావించెను. ఇంతదనుక నాతఁడు స్వదేశీయుల బ్రబోధించుటకు హిందూశాస్త్రములనె ప్రమాణముగఁ గైకొనెను. ఇప్పు డాతఁడు క్రొత్తపద్ధతి నవలంబించి 'జీసనుసిద్ధాంతము' లనునూతనగ్రంథమును బ్రచురించెను. క్రైస్తవవేద మయినబైబిలునందలినాలుగుసువార్తలలోనియమానుషచర్యల దిగవిడచి నీతి పారమార్థికవిషయముల బోధించువాక్యము లీగ్రంథమున సంగ్రహింపఁ బడెను. ఆకాలమునందు హిందువులకు క్రైస్తవమతముపై దురభిమానము మెండుగ నుండెను. అయ్యది యీక్రిందియంశమువలనఁ దెలియఁ గలదు.

1830వ వత్సరమున అలగ్జాండరు డఫ్ అనుసుప్రసిద్ధక్రైస్తవమతప్రచారకుఁడు కలకత్తానగరమునందు మొదటిక్రైస్తవపాఠశాలను స్థాపించుటకై విశ్వప్రయత్నములఁ గావించెను. హిందువులు తమ కాంగ్లేయవిద్య యత్యంతావశ్యక మని గ్రహించినను, క్రైస్తవమతమునందలిద్వేషముచేఁ దమబాలుర నందుఁ జేర్చుట కీయకొన రైరి. తుద కాతఁడు రామమోహనునిసాహాయ్యమును వేడి యాతనిప్రోత్సాహముచే నాలుగురు విద్యార్థులను సేకరించి పాఠశాల ప్రారంభించుట యెంతో దుర్ఘట మయ్యెను.

క్రైస్తవమతముపైఁ బ్రజల కింతటిదురభిమానము ప్రబలి యున్నయాదినములలో రామమోహనుఁడు జీసనుసిద్ధాంతములఁ బ్రచురించెను. "యదార్థవాదీ లోకవిరోధీ" యన్నట్లుగ రామమోహనుఁడు సత్యమును వెల్లడించుటచే నిప్పుడు క్రైస్తవులకుఁ గూడ విరోధిఁ డయ్యెను. ఈశ్వరదత్తగ్రంథ మని తాము నమ్మినతమబైబిలును సాంకర్య మొనర్చి దాని కపార్థములఁ గల్పించుటకై రామమోహనుఁ డీగ్రంథమును వ్రాసె నని శ్రీరామపురమునందలిబాప్టిస్టుమతప్రచారకు లాతనిపై నపవాదమును మోపి కాఫరుఁ డని యాతని నిందింపుచుఁ బత్రికలలో దూషింప సాగిరి. "సువార్తలయందలియమానుష క్రియాశూన్యము లైనకేవలనీతిపారమార్థికవిషయములు జనులకు మోక్షము నొసంగఁ జాల" వని వారు పత్రికలయందు వాదములు చేయ దొడంగిరి. ఇట్లు కొంతకాలము క్రైస్తవులకును రామమోహనునకును వాదప్రతివాదములు పెచ్చుపెరిగి తుదకు త్రిమూర్త్యైక్యమునుగూర్చినవాదముక్రిందఁ బరిణమించెను. రామమోహనుఁడు బైబిలుగ్రంథమును నాంగ్లేయభాషయందే గాక యాదిమహీబ్రూగ్రీకుభాషలలోఁ గూడ జదివియుండుటచే, వారిత్రిత్వమును ఖండించుచుఁ దనయసాధారణపాండిత్యప్రభావముచేఁ దనయభిమాన సిద్ధాంత మైన యేకేశ్వరునే స్థిరపఱచుచును మూఁడుగ్రంథములఁ బ్రచురించెను.

## రామమోహనుఁడు యూనిటేరియన్‌సమాజమును స్థాపించుట.

స్థితిగతు లిట్లు లుండ, శ్రీరామపురమునందలిబాప్టిస్టుమతసంఘములో నొక్కరుఁడగు ఆదాము అనుతరుణవయస్కుఁడు రామమోహనునిబోధనలచే త్రిత్వమును బోధించు బాప్టిస్టుమతమును పరిత్యజించి యేకత్వమును బోధించు యూనిటేరియన్ మతమును బహిరంగముగ స్వీకరించెను. కర్ణకఠోర మగునీవార్త చెవిని సోకినతోడనే బాప్టిస్టుమత ప్రచారకులు తోక త్రొక్కినతాచులవలె మండిపడి 'సమాచారదర్పణ' మనుతమ బంగాళీపత్రికయందు రామమోహనుని, యాదామును నీచముగ నిందింప సాగిరి. రామమోహనుఁడు యుక్తియుక్తముగ వాదించువక్త కావున, వావాదములను నేర్పుతోఁ ఖండించుచుఁ బ్రత్యుత్తరముల వ్రాసెను. కాని యాక్రైస్తవమతప్రచారకులు దానినిఁ దమదర్పణపత్రికయందు బ్రచురించుసౌజన్యము లేనివారై నిరాకరించినందున, రామమోహనుఁడు 'బ్రాహ్మణపత్రిక' యనునొకమాసపత్రికను స్థాపింపవలసినవాఁడై యందు క్రైస్తవులత్రిత్వమును ఖండించుచు, నయ్యది హిందువులబహుదేవతారాధనముకంటె నేవిధమునను శ్రేష్ఠతర మైనది కాదని వాదించెను.

రామమోహనునిపై నిప్పుడు నూతనభారములు పడియెను. ఆదాము బాప్టిస్టుసంఘమునుండి సంబంధము వీడికొన్నందున నాతనికొఱకై రామమోహనుఁ డొకయూనిటేరియన్‌సంఘమును స్థాపించవలసి యుండెను. మఱియు నింతదనుక రామమోహనుని వ్యాసములఁ దమముద్రాశాలయందు బ్రచురించుచున్న క్రైస్తవమతప్రచారకు లిప్పుడు వానిని ముద్రింప నిరాకరించినందున నాతఁ డిప్పుడు తనవ్యాసములఁ బ్రకటించుటకై నూతనముద్రాయంత్రమును నెలకొల్పవలసి వచ్చెను. 1824 వ వత్సరమున రామమోహనుఁడు ఆదాముసాహాయ్యముచే హిందూదేశమున నొకయూనిటేరియన్‌సంఘమును స్థాపించెను. అందు రామమోహనుఁడును నాతనిమిత్రులలోఁ గొందఱును సామాజికులై తమ్ము హిందూయూనిటేరియను లని పిలుచుకొను చుండిరి. ఈసంఘమునకై యాదామొకమందిరము నద్దెకుఁ దీసికొని, యందు ప్రతియాదివారమున నుదయమున నుపాసనల జరపుచుండెను. ఆయుపాసనలకు రామమోహనుఁడు తనబంధుమిత్రులతోఁ దప్పక విచ్చేయు చుండెను. రామమోహనుఁడు యూనిటేరియనులయుపాసనామందిరమునకుఁ జనుచుండె ననువ్యాజమున నాతనిప్రతిపక్షు లది యొక నేరముగ నెంచి కలకత్తాపురమున బహుజనసంకీర్ణము లగుప్రార్థనాలయము లనేకము లుండ, నాతఁ డీయూనిటేరియనుల ప్రార్థనాలయమునకే ప్రత్యేకముగ నేల చనవలయు నని యాక్షేపింపఁ జొచ్చిరి. దాని కాతఁ డీక్రిందివిధమున సమాధాన మొసంగెను: —

"బ్రాహ్మణులచేఁ దమపురాణములయందు బ్రతిపాదింపఁబడిన 'మానవదేవుఁడు' 'దేవమానవుఁడు' అనుసిద్ధాంతముల విని విని వేసారి యుంటిని గావునను, బ్రాహ్మణుల కంటె విలువ గలవస్త్రముల ధరించినట్టియు, ధనాదిసాధనసంపత్తి గలిగినట్టియు, రాజ్య పరిపాలనాధికృతచే నున్నతపదవి వహించినట్టియు కొండొకమతగురువులచే నీసిద్ధాంత ములే మఱల మఱల బోధింపఁ బడినను, నయ్యవి నాహృదయమున కభినివేశము గాని యుత్సాహము గాని పురిగొల్పుట కెంతమాత్రము శక్తిమంతములు గాక పోవుటచేతను, మఱియు మనప్రాచీనఋషిప్రోక్తము లగు వేదములయందును, క్రైస్తవమతగ్రంథముల యందును ఘంటాపథముగ స్థిరీకరింపఁ బడి యున్నయేకేశ్వరసిద్ధాంతము యూనిటేరియ నులచే మనోవాక్కాయకర్మములఁ బ్రతిష్ఠింపఁ బడుచున్నది గావునను, నే నీయూని టేరియనులయుపాసనామందిరమున కేగుట నావిధి యని భావించి యట్లు చేయు చుంటిని."

రామమోహనుఁడు తనజీవితమునకు దేనిని బరమావధిగ నెంచి, దానిని నెలకొల్పు టకు బెక్కువత్సరములనుండి యాకాంక్షించుచుండెనో, యాయేకేశ్వరసిద్ధాంతమే యా తని కాదాముతోడను యూనిటేరియన్ సంఘముతోడను నెడతెగనిసంబంధము గలిగించె నని దీనివలనఁ దెలియ నగును.

రామమోహనుఁడు తనశక్తిని శ్రద్ధను యూనిటేరియన్ సమాజకార్యనిర్వాహము నందు వినియోగించుటచే, నాతనిచే నీవఱలో స్థాపింపఁబడిన ఆత్మీయసభ చాలింపఁ బడెను. తాను స్వయముగ ధనము నొసంగియుఁ దనమిత్రులకడ చందాలు సేకరించియు యూనిటేరియన్ సమాజనిధి యనుపేర నాతఁ డమితవిత్తమును జేకూర్చి తత్సమాజాభి వృద్ధికై నిరంతరము పాటుపడు చుండెను. కాని యాసమాజము దినదిన మభివృద్ధి నొందు టకు మాఱుగ క్షీణింపఁ జొచ్చెను. అందు తమత్రిత్వము ఖండింపఁ బడుటచే క్రైస్త వులును, అది క్రైస్తవమతములోనిదొకశాఖ యని యెంచుటచే హిందువులును, దాని యెడఁ దమసానుభూతి గనబఱచ రైరి. ఇట్లు కొంతకాలమున కాయూనిటేరియన్ సంఘము నానాఁటికి సన్నగిల్లఁ, దుద కాదా మొక్కఁడె యందు మిగిలినవాఁ డయ్యెను. దీని కెంతయు వగచి యాదాము రామమోహనునితోడ్పాటుచే దాని నెట్టు లైన నుద్ధరింప వలయు నని యనేకవిధములఁ బ్రయత్నించెను. కాని ప్రయోజనము లేక పోయెను. తుదకు 1828వ వత్సరమున బ్రాహ్మసమాజము స్థాపింపఁ బడునప్పటి కది నామమాత్రావశిష్ట మైన లేకుండఁగ నశించెను.

## రామమోహనుఁడు బ్రహ్మసమాజమును స్థాపించుట.

బ్రహ్మసమాజము స్థాపింపఁ బడుటకు ముఖ్యముగ రెండుకారణములు చెప్పఁబడు చున్నవి. అందు మొదటిది- ఆదాము తనయూనిటేరియన్ సంఘము క్షీణించిపోవుట జూచి దానికి బదులుగ నీబ్రహ్మసమాజమును స్థాపించు మని రామమోహనునకుఁ దానే సూచించె ననియు, రెండవది- రామమోహనుఁ డొకనాఁడు తనమిత్రులగు తారాచంద్రచక్రవర్తి, చంద్రశేఖరదేవుఁడు ననువారలతోఁ గలసి బండిపై నేగుచుండ వారు, క్రైస్తవమతసిద్ధాంతముల ననుసరించి యున్నయూనిటేరియనులయుపాసనముకంటె హిందూమతసిద్ధాంతముల ననుసరించి యున్నయుపాసనము హిందువులహృదయముల నాకర్షింపఁ జాలి యుండును గావున, నట్టి దేదేని నొకదానిని నెలకొల్పిన సమంజసముగ నుండు నని రామమోహనునకు నివేదించి రనియుఁ, జెప్పుదురు. ఈవాక్యములు రామమోహనునిహృదయమున గాఢముగ నాటినందునఁ, దోడనే యాతఁడు తనమిత్రుల నందఱ నొకసభయందు సమావేశము గావింప, నాసభయందు సత్యమై యద్వితీయమైనపరబ్రహ్మమును సర్వమతసమ్మతమైనరీతిని యారాధించుట కొకప్రదేశము నేర్పాటు చేయుటకుఁ దీర్మానింపఁ బడెను. అందున కగువ్యయముల భరించెద మని యాతనిమిత్రులలో ననేకులు వాగ్దానములు చేసిరి. తోడనే యొకగృహ మద్దెకుఁ దీసికొనఁ బడెను. అచ్చట 1828 వ సంవత్సరము, ఆగష్టు 20 వ తేదిని హిందూదేశమున మొదటియాస్తికసమాజము నెలకొలుపఁ బడెను. దానికి తారాచంద్రచక్రవర్తి కార్యదర్శిగ నేమింపఁ బడెను. ప్రతిశనివార ముదయమున సభలు గావింపఁ బడుచు నీక్రింది విధమున నుపాసనలు జరుపఁబడు చుండెను:—

ఉపాసనాస్థలమునకు ప్రక్క నున్నయొకగదిలో తెరచాటున నుండి యిరువురాంధ్రబ్రాహ్మణులు వేదమంత్రములఁ బఠించు చుండెడివారు. ఆగదిలోనికి బ్రాహ్మణేతరులు రాఁ గూడ దని నియమ ముండెడిది. ఉత్సవానందవిద్యావాగీశుఁ డనునతఁ డుపనిషత్తులలోనిశ్లోకములు జదువు చుండెడివాఁడు. వానికి రామచంద్రవిద్యావాగీశుఁడు బంగాళీభాషలో నర్థము చెప్పు చుండెడివాఁడు. గోవిందమాల యనునాతఁడు కీర్తనల గానము చేయు చుండెడివాఁడు. కడపట రామచంద్రవిద్యావాగీశుఁడు ధర్మోపదేశములఁ జేయు చుండెడివాఁడు. ఈధర్మోపదేశములలోఁ జాలవఱకు రామమోహనునిచే రచింపఁ బడు చుండెడివి.

బ్రాహ్మసభ స్థాపింపఁబడిననాఁటఁగోలె దినదినప్రవర్ధమాన మగుచు నానాఁటికి నూతనసభ్యుల నాకర్షించు చుండెను. దానియుపాసనామందిర మంత కంతకు బహుజనులచేఁ గ్రిక్కిఱిసి యుండు చుండెను. ఇట్లు రెండువత్సరములు గడచుసరికి రామమోహనుఁడు తత్సభకు శాశ్వత మైనయుపాసనామందిరము నొకదానిని గొనుటకుఁ దగినంత విత్తమును సమకూర్పఁ గలిగెను. తుద కాతఁడు 1830 వ సంవత్సరము జనవరిమాసములో చిత్పురవీధిలో నొకగృహమును గొనెను. 'బ్రాహ్మసభ' యని యప్పటిజనులచేఁ బిలువఁబడునీయేకేశ్వరోపాసనము పూర్వాచారపరాయణు లగుహిందువులకు మిగుల నప్రియమును వైమనస్యమును గలిగించెను. ఇంకను నాగృహమున బ్రాహ్మసభ బహిరంగముగఁ బ్రతిష్ఠింపఁ బడకుండఁగనె, రామమోహనునిశత్రుపక్షమువా రందఱు నొకపెద్దసభ గావించి, యందు 'ధర్మసభ' యనుపేర నొకప్రతిపక్షసమాజమును స్థాపించిరి. దానికి భవానీచరణబెనర్జీ యనునొకసుప్రసిద్ధబ్రాహ్మణపండితుఁ డధ్యక్షుఁడుగను రాధాకాంతదేవుఁ డనువిఖ్యాతయశుఁడు కార్యదర్శిగను నియమింపఁ బడిరి.

ఇట్లొక్కసారిగఁ గలకత్తాపురమున ప్రబల మైనరెండుపక్షము లేర్పడెను. అందు సంస్కారపక్షమున రామమోహనుఁడును, పూర్వాచారపక్షమున రాధాకాంతదేవుఁడును నాయకత్వము వహించిరి. ఇరుతెగలయందును కలకత్తాలో నున్నధనవంతులును నున్నతోద్యోగియులును సభ్యులుగఁ జేరిరి. ధర్మసభవారు తమపక్షమున 'సమాచారచంద్రిక' యనుపత్రికను నెలకొల్పి యందు సంస్కారపక్షమువారి నధిక్షేపించుచుండిరి. దానిపై సంస్కారపక్షమువారు 'కౌముది' యనుతమపత్రికయందు వానికిఁ దగినసమాధానముల నొసంగు చుండిరి. దీనితో కలకత్తాపట్టణమం దంతటను పెద్దకలకలము జనించెను. నదీతీరమునందవిస్నానఘట్టములచెంతను, బాజారులయందును, బహిరంగస్థలములయందును, విద్యార్థులగృహములయందును, వేయేల, నాపురమునం దెచ్చటఁ జూచినను, నీవిషయములే జనులకు సంభాషణము లయ్యెను. సంస్కారపరుల సిద్ధాంతముల నపహసించుచు ననామకులచే రచింపఁబడిననిందాపూర్వకము లైనపద్యము లొకరినోటనుండి యొకరినోటికి వెడలుచు జనులహేళనలతోడను నెగతాళులతోడను, వీధులు మాఱు మ్రోగు చుండెను. బ్రాహ్మసభాప్రతిష్ఠాపనాదినమున సంభావనలఁ గైకొనినబ్రాహ్మణులు బహిష్కరింపఁ బడిరి. వారిని బోషించుభారము రామమోహనునిపైఁ బడెను. ఆకాలమున ద్వారకనాథటాగోరు, కాళీనాథమున్షీ, మథురనాథమల్లికుఁడు నను మువ్వురు మితధనవంతులు రామమోహనునిపక్షమునఁ జెట్టనికోటలై, బ్రాహ్మసభకు మూర్తిత్రయమువలె నలరి, దానివ్యయముల లెక్క సేయక భరించుచు సర్వకార్యముల నత్యంతోత్సాహమున నిర్వహించు చుండిరి.

దీనినుండి దేవేంద్రనాథమహర్షి చక్కని జ్ఞానమును సంపాదింపఁగలిగెను. దిక్కు లేక నదీమధ్యమున మునిఁగిపోవుచుండఁగా నావికుఁడు భయపడవల దని యభయమిచ్చి తన్ను రక్షించినట్లుగా నీశ్వరుఁడు తన కేల యభయ మీయకుండును? త న్నేల రక్షింపకుండును? అని తనలోఁ దాను వితర్కించి "ఓపరమాత్మా! నాకు నీ వెప్పుడు భయపడవల దని యభయ మిత్తువో, అప్పుడే నేను ధన్యుఁడ నగుదును. దయామయుఁడ వగు నో తండ్రీ! న న్నీయజ్ఞానభయమునుండి విడిపింపుము. అజ్ఞానాంధకారములో మునిఁగిపోవుచున్న యీదీనున కభయమిచ్చి కాపాడుము. నీశరణము దక్క నాకు వేఱుగతి లేదు." ఇట్లతఁడు పరమేశ్వరుని ప్రార్థించుచుఁ గాలమును గడపుచుండెను. బ్రహ్మముతో నైక్య మై శాశ్వతానందము ననుభవించుటకుఁ బూర్వ మతఁ డెన్నిప్రయత్నములఁ జేసెనో యెన్నికష్టములు పడి యెంతసాధనము చేసెనో, యెల్లవారును దెలిసికొనుట ముఖ్యము గావున జ్ఞానదాయకము లగునతనివాక్యములే యుదాహరింపఁ బొందుపఱచుచున్నాను.

"ఆత్మాభివృద్ధికొఱకై యాప్రకారముగా నాయాత్మలోఁ బెద్దసంక్షోభము పుట్టెను. కరుణాళుఁ డైనయీశ్వరునిదివ్యసాన్నిధ్య మొక్కటియే నామనఃక్షోభము నడఁచి నాకుఁ దృప్తిని గలిగించి శాంతిని సమకూర్చుటకు శక్తి గల దని నేను దృఢనిశ్చయుఁడ నైతిని. ఇదియే నాజీవితముయొక్క ముఖ్య మైనలక్ష్యమును గమ్యస్థానము నయ్యెను. దీనిని బొందుటకే నాయెల్లకోరికలను నిల్పి, నాయావచ్ఛక్తులను వినియోగపఱచితిని. దినములును వారములును నెలలును సంవత్సరములును వేగముగాఁ బరుగెత్తఁ జొచ్చినకొలఁది, నాహృదయములో నంతరాత్మకు మనోవికారములకును, జ్ఞానతేజమునకు నజ్ఞానాంధకారమునకును బెద్దయుద్ధములు ప్రబలి తుదకు నాయాత్మ భీకరరణరంగము కాసాగెను. నాజీవితమును పవిత్రముగాఁ జేసికొని నేను చిరకాలమునుండి తదేకధ్యానముతోఁ గోరుచున్న శాశ్వతానందపదవి నందుటకై యనువగుశక్తిని రక్షణమును దయసేయు మని హృదయపూర్వకముగాఁ దద్దయుఁ బ్రార్థించుచుంటిని. ఏకాగ్రతఁ జెందినదృష్టితోడను, అద్వితీయ మైనసంకల్పముతోడను, అంతరాత్మమూలముగా బోధించెడియీశ్వరునియాజ్ఞల ననుసరించి నేను చరించితిని. ఏకార్యముఁ జేపట్టినను సఫలము కాఁ జొచ్చెను. నాలోపములనుండియుఁ బాపములనుండియుఁ గ్రమముగా నేను తొలఁగిపోయి మంచిమార్గమునఁ బడుచుంటి నని గ్రహింపఁజాలితిని. అపరమేశ్వరుని

పవిత్రసాహాయ్యమువలన నేను బాల్యమునఁ దెలియక చేసిన దట్టముగాఁ బెరిగియున్న పాపములనుండి నాయాత్మను మెల్లగాఁ దప్పించి, నామార్గములో నడ్డుగాఁ బ్రతిబంధకము లై పడియున్నకష్టశతములను జయించి, యెన్నిచిక్కుల నైనను బెట్టువిషయాకర్షకములనుండి విడివడి యెన్నరానియిక్కట్టులకు లోనగుచుఁ గ్రమక్రమముగా జయమును బొంద సాగితిని. నాదుస్స్వభావము లన్నియు లొంగఁదీయఁబడెను. అరిషడ్వర్గము యొక్క తీవ్రత యణంపఁబడెను. అంతరాత్మ తనయెప్పటియున్నతపదవియం దుంచఁబడెను. ఐహికవిషయములు బలవంతముగా నాకర్షించుట మానెను. పరమాత్మయే నాకు సౌఖ్యము నానందము నొసంగుపాత్ర పయ్యెను. ప్రియమాతవలె బ్రాహ్మధర్మము నాసత్యధర్మమును నాకు నేర్పి మానవవిధిని బోధించెను. ఈశ్వరునిదయయే, మనుజుఁడు చేయవలసినయథార్థకృత్యము లేవి యున్నవో వానిని నే జేయుటకు బురికొల్పెను. అదియే నాకార్యములలో నా కత్యంతసహాయముగా నుండెను. ఆయీశ్వరునిప్రేమయే సత్యమైనయీశ్వరభక్తు లగుమిత్రులను సమకూర్పఁగా వారిసంఘమే నాకు సంతోషదాయకమై కార్యాచరణమునకుఁ దగినశక్తి నీయఁగా వారితోఁ గూడి మాయందఱితండ్రియు నైన సర్వేశ్వరుని సంఘముగాఁ జేరి యానందములో మునిఁగి ప్రార్థనఁ జేయుచుంటిని. నాహృదయ మెంతో యెక్కువగా మాఱిపోయెను. సత్యమును నేను కనుగొంటిని కదా యని నాహృదయములోఁ గలిగినయానందమునకు మేర లేదు."

## ద్వితీయ ప్రబోధము.

ఇట్లుండఁగా దేవేంద్రనాథమహర్షిని సత్యాన్వేషణమున కై మేలుకొల్పిన వేఱొకసంగతి జరిగెను. స్వభావసిద్ధముగా నేదియో తలపోయుచు నొంటరిగాఁ గుర్చీలో నతఁడు కూరుచుండి యుండఁగా, వాయువశమున నొకసంస్కృతగ్రంథములోనిచినిఁగి పోయినపుట యెగిరిపోవుచుండెను. అం దేమి యున్నదో యని చూచుట కై దానిని బైకెత్తి చూచి దానియర్థమును బూర్ణముగా గ్రహింపఁ జాలక తనగృహాచార్యున కిచ్చి సాయంత్రము తాను వచ్చులోపల నర్థము వ్రాసి యుంచు మని చెప్పెను.

దేవేంద్రనాథుఁ డిప్పుడు తనబ్యాంకులో సహాయకోశాధిపతిగా నుండి వడ్డీవ్యాపారము చేయుచుండెను. ఇప్పటి యాతనివయసు పిర్వదియొక్కవత్సరములు. నాఁడు పదిగంటల కతఁడు తనపనినిమిత్తము పోయి సాయంత్రము వాడుకవేళకుఁ బూర్వమే కోశాధిపతిగా నున్న యాతనిపినతండ్రి యగుమహారాజా రామనాథటాగోరు సి. యస్. ఐ. అను నాతనికడ సెలవుఁ గైకొని వెంటనే తనపండితునికడకుఁ బోయి దానియర్థ మడుగఁగా నాతనికి బోధపడలే దనియు, బ్రహ్మసమాజకార్యదర్శి యగుపండితరామచంద్రవిద్యావాగీశునికడ కరిగిన సర్వమును సులభముగాఁ దెలియఁ గల దనియుఁ జెప్పఁగా నాతనికడకుఁ బోయి దేవేంద్రనాథుఁడు ప్రశ్నింపఁగా రామచంద్రవిద్యావాగీశుఁ డది చూచి ఈశోపనిషత్తులోనిశ్లోకము లని వెంటనే తెలియఁబఱచి వానియర్థమును స్పష్టముగాఁ దెలియఁ జెప్పి యీశ్వరతత్వమును నవి బోధపఱచు నని పలికెను. అందు మొదటిశ్లోక మీక్రిందిది:—

శ్లో॥ ఈశావాస్య మిదగ్ సర్వం యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుఞ్జీథాః మాగృధః కస్యస్విద్ధనమ్.

[జగత్తునందలిసర్వము నీశ్వరునిచే వ్యాప్తమై యున్నది. దానియందు మమత్వమును విడిచి యానందింపుము. ఎవరిధనము నపేక్షింపకుము.]

ఈశ్లోకార్థములు దేవేంద్రనాథునిహృదయము నాఁటెను. వెంటనే యతఁడు సంస్కృతవిద్యను జక్కఁగా నేర్వ నారంభించి యింతటిజ్ఞానధనముతో దులదూఁగుచున్న యుపనిషత్తులను సంపూర్ణముగా గ్రహించుకోరికతో రేయింబవళ్ళు మితిలేనివ్యాసంగముఁ జేయ మొదలుపెట్టెను. దేవేంద్రనాథుఁ డిదివఱకే పశ్చిమదేశతర్కశాస్త్రముల సారమును గ్రహియించి యుండి, యుపనిషత్తులు వేదములలోనిభాగములవలెనే యనేకదేవతారాధన మంగీకరించు నని భావించి వానిని జూచుటయే మానివేసెను. ఇప్పుడన్నతో రాజారామమోహనరాయలచే స్థాపింపఁబడినబ్రహ్మసమాజమున కాచార్యుఁడుగా నున్నపండితరామచంద్రవిద్యావాగీశులయనుగ్రహముచే నుపనిషత్తులు బోధించి చెప్పినజ్ఞానములో మునిఁగిపోయి, యంత్యకాలమువఱకును వానిని జదువుటయే జ్ఞానదాయకముగా నెంచి యతఁడు కాలముఁ బుచ్చెను. ఇది యంతయు జరిగినవత్సరము 1838.

## ప్రయత్నము.

దేవేంద్రనాథుఁ డిప్పటికే దైవావేశము గలమహనీయుఁ డనియు, సత్యమతబోధకుఁ డనియు నెల్లవారిచే నంగీకరింపఁబడి ప్రసిద్ధి కెక్కెను. 1839 వ సంవత్సరములో నతఁడు తత్త్వబోధినీసభ యనునొకసమాజము నేర్పఱచెను. ఇందు నిత్యమును పత్రికలఁ జదువుచుండుటయు, ప్రతివారమును వాదములు సల్పుచుండుటయు, నెల కొకసారి యీశ్వరప్రార్థనము చేయుచుండుటయు జరుగుచుండెను. మొట్టమొదట దేవేంద్రనాథుఁడును, అతనిబాల్యస్నేహితులు తొమ్మండ్రును గలిసి యొకచిన్నసమాజముగాఁ జేరి దేవేంద్రనాథునిగృహములోనే యొకగదిలో సమావేశమగుచుండిరి. అయినను కొలఁదికాలములోనే ఘనులు సంపన్నులు నగుప్రసిద్ధపురుషు లీసమాజోద్దేశములు విని యందుఁ జేర మొదలుపెట్టిరి. అందు వర్ధమానమహారాజాధిరాజబహదూరు, నవద్వీపరాజా శ్రీశచంద్రరాయలు, భూకైలాసపురీపరిపాలకు లగుశ్రీరాజా సత్యశరణఘోషాల్ మొదలగువారు ముఖ్యులు. ఆసమాజోద్దేశములను సర్వజనులకును దెలియఁజేయుటకై యతఁడు తత్త్వబోధినీపత్రిక యనుదానిని బంగాళీభాషలో నడుపసాగెను. అది యిప్పుడు సైతము మాసపత్రికగా నడుపఁబడుచునే యున్నది. ఇట్లుండఁగా నాసమాజమహోత్సవము మొదట 1842 వ వత్సరమునఁ గాని జరుగ లేదు. అప్పటియుద్యోగస్థుల కందఱకు నాహ్వానపత్రికలఁ బంపినప్పుడు కలకత్తానగరమున తత్త్వబోధినీసభ యనునొకసమాజము కూడ నున్నదా యని యాశ్చర్యపడఁ జొచ్చిరి. వారదివఱకు దానిపేరే విని యుండలేదు. ఈచిత్రమును వేడుకతోఁ జూచుటకైనను ననేకులు నాఁటిసభకు వచ్చి యుండిరి. అప్పటినుండియు సభ క్రమక్రమముగ వృద్ధి యయ్యెను.

## కార్యారంభము.

ఈసంవత్సరముననే దేవేంద్రనాథటాగోరు ప్రప్రథమమున బ్రహ్మసమాజమును సందర్శించెను. అప్పుడు బ్రహ్మసమాజము బలీయమగుసంఘముగా నుండలేదు. ప్రతివారమును వేదమంత్రములను గలిపి చదువుటకును, ప్రార్థన చేయుటకును మాత్రము కొందఱు కూడుచుండిరి. జనులు సమాజమునకే యుపన్యాసవాచనమునను, వేదపారాయణ

ణమును, ఉపన్యాసములను విరుచుండెడివారు. అందుఁ జేరినవారికిఁ బోయిన దేమియు లేదు. ఏవిధ మైనపరిమాణములు గాని నిబంధనలు గాని లేవు. అప్పుడు సమాజమునకు వచ్చెడివారిలోఁ జాలమంది తమయిండ్లకడ విగ్రహారాధన చేయువారుగానే యుండిరి గాని సత్యమైనయీశ్వరోపాసనను గ్రహించి యుండ లేదు. ఇట్లని ప్రస్తుత బ్రహ్మసమాజమతబోధకుఁ డగు శ్రీపండిత శివనాథశాస్త్రిగారు, ఆకాలమునందలిబ్రహ్మ సమాజస్థితిని గూర్చి వ్రాయుచున్నారు. మొట్టమొదట శ్రీరాజారామమోహనరాయలు బ్రహ్మసమాజమును 1828 వ వత్సరములో స్థాపించి రెండుసంవత్సరములవెనుక నొక మందిరమును గట్టించెను. అప్పటినుండియు నతనిసహాయిగా నున్నపండితరామచంద్ర విద్యావాగీశుఁడు తనశక్తికొలందిని బాటుపడి దానిని నిలువబెట్టెను. అతఁడెంత ప్రయత్నించినను సమాజము చురుకుఁదనము లేక యేయేటను హీనదశను బొందుచుండుటచే నెంతయు విచారించుచున్నయవసరమున, దేవేంద్రనాథుఁడు వచ్చి బ్రహ్మసమాజమునఁ జేరి తనసర్వస్వమును దానియధీనము జేసి తనయావచ్ఛక్తిని వినియోగించి సమాజాభివృద్ధికై పాటుపడెద నని వాగ్దానము జేసినప్పుడు విద్యావాగీశునకుఁ గలిగినయానందమునకు మితము లేకపోయెను. మతావేశమును, ధీరచిత్తమును, సత్స్వభావమును, శాంతహృదయమును, గాంభీర్యమును, పాండిత్యమును గలప్రసిద్ధిఁ జెందిన దేవేంద్రనాథ టాగోరు సమాజమున నెప్పుడు చేరెనో, యప్పుడే యది బాగుపడిన దనుటకు సందేహము లే దని విద్యావాగీశుఁడు తలంచెను. అంతకు ముందు బ్రహ్మసమాజ మున్న దనియే నల్వురకును దెలియకపోయినను, తత్త్వబోధినీసభకును, బ్రహ్మసమాజమునకును గూడ విద్యావాగీశుఁడే ప్రధానాచార్యుఁడుగా నుండుటచే దేవేంద్రనాథునికి దానివిషయము తెలిసి పోయి చూడఁగనే, తత్వబోధినీబ్రహ్మసమాజములముఖ్యోద్దేశము లన్నియు సమముగానే యుండినట్లు స్పష్టము కాఁగా నారెంటిని నతఁ డేకము చేసి తానే దానికి నిరంకుశాధికారి యై, కార్యనిర్వాహకుల నేర్పఱచి, తానే స్వయముగా నన్నివిషయములను బరీక్షించుచు, ముఖ్యకార్యముల నెల్ల నిర్వహించుచు, నెంతధనము కావలసివచ్చినను దానే దానిని భరించుచు, మాసపత్రికను సైతము తనయాజమాన్యముక్రిందనే నడపించుచు, నీవిధముగా సర్వవిధముల బాటుపడసాగెను. అప్పటిబ్రహ్మసమాజము మిక్కిలి తుచ్ఛదశలో నుండె నని యిదివఱకే వ్రాయఁబడి యున్నది కదా! దేవేంద్రనాథ

మహర్షియే యిట్లు వ్రాసియుండెను. "నేను మొట్టమొదట బ్రహ్మసమాజములోఁ జేరినప్పుడు, ప్రతిబుధవారమును గ్రమముగా సమాజమునకు వచ్చువారిలో నెవ్వరు గాని విగ్రహారాధనమును విడిచిపెట్టుటకుఁ దెగించియుండలేదని నాకుఁ దెలియవచ్చెను. ఇంతే గాక సమాజవిధిప్రకారముగాఁ దమతమయిండ్లకడ నీశ్వరోపాసనఁ జేయువారును నాకు గనఁబడ లేదు" ఆలోపములను సరి చేసి బ్రహ్మసమాజమును జక్కని పునాదిపై నిలువఁ బెట్టుటకై యతఁడు 1843 వ సంవత్సరములో నీక్రింది బ్రాహ్మికప్రమాణపత్రికను నిశ్చయముగా సామాజికుఁడుగా నుండఁ దలఁచినప్రతివానిచేతను సంతకము చేయించెను.

ఓం

నేఁటికి సరియైన ——వ సంవత్సరము ——వ నెల ——వ తేదిని నే నిందు మూలమున బ్రాహ్మమత మవలంబించుచున్నాను.

(1) సృష్టికర్తయు, రక్షకుఁడును, నాశకుఁడును, ముక్తిని బ్రసాదించువాఁడును, సర్వజ్ఞుఁడును, సర్వవ్యాపియును, ఆనందమయుఁడును, నిరాకారుఁడును, అద్వితీయుఁడును, అగుపరమేశ్వరుని ప్రేమించుచు, నతనికిఁ బ్రీతికరము లగుకార్యములు చేయుచు, నారాధన చేయుచుందును.

(2) సృజింపఁబడినయేపదార్థమును గాని సృష్టికర్తగాఁ దలఁచి నేను పూజింపను.

(3) నాకు దేహములో వ్యాధి కలిగి శక్తి లేక యున్నపుడును, లేక యేదియేని విపత్తు సంభవించినప్పుడును దప్ప, నేను ప్రతిదినమును, పరమేశ్వరునిమీఁది ప్రేమ గౌరవము గలహృదయముతోఁ బ్రార్థింపక యుండను.

(4) సత్కార్యములను జేయుటకుఁ బ్రయత్నింతును.

(5) నీతిబాహ్యమైనపాపకార్యములను వర్జించుటయందు నేను జాగరూకతఁ గలిగి యుందును.

(6) విషయప్రాబల్యముచే నే నేపాపకార్యముల నైనను జేయునపుడు పాపవిమోచనముకొఱకై పశ్చాత్తాపము పడి యిఁక ముందట్టిదుష్కార్యములను మఱలఁ జేయకుండుటకై ప్రయత్నముఁ జేయుదును.

(7) బ్రాహ్మమతాభివృద్ధికై ప్రతివత్సరమును బ్రహ్మసమాజమునకు శక్తికొలఁది దానము చేయుచుందును. ఓయీశ్వరుఁడా! ఈబ్రాహ్మమతధర్మముల ననుసరించి ప్రవర్తించుటకుఁ దగినశక్తిని నాకుఁ బ్రసాదింపుము.

## ఓం ఏకమేవాద్వితీయమ్.

మొట్టమొదట దేవేంద్రనాథుఁడును, అతనిప్రియమిత్రులు పందొమ్మండుగురును ఈప్రమాణపత్రికపై సంతకముఁ జేసిరి. వీరందఱును పండితరామచంద్రవిద్యావాగీశుఁడాచార్యుఁడుగా నుండఁగా బ్రహ్మసమాజమున నూతనపద్ధతులమీఁదఁ జేర్చుకొనఁబడిరి. నాఁటిచరిత్రను గుఱించి పండితశివనాథశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు:— "బ్రహ్మసమాజ మీశ్వరప్రేరితమైనయన్యోన్యసోదరభావము గలపారమార్థికసమాజముగాఁ జేయఁబడుటకిదియే ప్రథమప్రయత్నము గావున 1843 వ వత్సరము మిగుల ప్రసిద్ధి నందిన దయ్యెను. నాఁడీయిరువదిసామాజికులును, తత్పవిత్రసమయమున కర్హమగుదుస్తుల ధరించి, యాచార్యుని సమీపించి, భక్తిపూర్వకమైనభయముతో నాప్రమాణపత్రికలోనిపవిత్రవాక్యముల నొక్కరొక్కరుగా నేగి పఠించుచుండఁగా, వృద్ధుఁడైనయాయాచార్యునిమనసు కరఁగి, వర్ణనీయము కానిలోనియానందము పొంగి పొరలిపోఁగా దానిని పట్టఁజాలక బాలునిరీతిగా నతఁడు కన్నీరు పాఱుచుండఁగా విలపింపసాగెను. అందుచే నతఁడు తా నాదినమునఁ జెప్పఁ దలచుకొన్నమతవిషయికోపన్యాసము కొంత మాత్రము చెప్పఁ జాలక, వెక్కివెక్కి యాక్రందించుచు మఱేమియుఁ బలుక లేక, "ఆరామమోహనరాయలే యీదినమున నుండియున్న నెంతసంతోషముగా నుండును!" అని మాత్ర మామహానుభావుఁడు పండితరామచంద్రవిద్యావాగీశుఁడు వాపోయెను!

ఈతరుణమున 'రామమోహనరాయలు' అన్నతోడనే మే నెల్ల జలదరించుచున్నది కదా! తనసోదరు లందఱును విగ్రహారాధనలో మునిఁగి యుండి సత్యమైనయీశ్వరుని మఱచిపోయి యజ్ఞానాబ్ధిలోఁ బడి యుండఁగాఁ జూచి విచారించి తనమాతృదేశమున వేఱుపురుగై దొలిచి వేయుచున్నయీప్రతిమారాధనను నిర్మూలము చేయుటకై యహోరాత్రములు పాటుపడి, బ్రహ్మసమాజ మనెడిసద్బీజమును మాత్రము నాటి పిన్నమొలకను గావించి దానికి జిన్నతనములో సమస్తవిధోపచారములును జేయుమహాభాగ్యముఁ బొందకుండఁగనే యారాజారామమోహనరాయలు విదేశమున నస్తమించెను. ఆమహామహుఁడే యీసమయమున నున్నచో దేవేంద్రనాథునియొక్కయు, విద్యావాగీశులయొక్కయు సత్ప్రయత్నములఁ జూచి తాను వేసినమొక్కను పెంచెడిదక్షులు కలిగిరి కదా యని యెంత సంతోషించి యుండును! అది నాశము కాకుండునట్లు మిక్కిలి యపేక్షతోఁ బాటుపడి పెంచి తనవార్ధక్యమున బాలదేవేంద్రనాథున కొప్పగించిన విద్యావాగీశుని మనము వేనోళ్ళఁ బొగడినను తీరదు కదా!

# మహర్షి దేవేంద్రనాథచరిత్రము

ఇట్లుండఁగా 1844 వ సంవత్సరములో దేవేంద్రనాథటాగోరు వేదాంతమత మేర్పఱచుటయు, ఉపనిషత్తులసార మగుబ్రాహ్మమతమును జనులకు బోధించుబోధకుల కభ్యాసము చేయించుటకును 'తత్త్వబోధినీపాఠశాల' నొకదానిని స్థాపించెను. మఱుసటిసంవత్సర మతఁడు నల్గురువిద్యార్థులను జేరి యొకవేదమును బూర్ణముగాఁ బఠించి; తత్త్వశాస్త్రమును గఱచుటకై కాశీపురమునకుఁ బంపెను. ఇంతకుముందుఁ దెలిపినసంగతుల నన్నిటిని బట్టి యంతవఱకును బ్రహ్మసమాజము పూర్తిగా వేదము ననుసరించునది యని స్పష్టపడుచున్నది కదా. ఇప్పటిబ్రహ్మసమాజ మన్ననో ధారాళమై, యనేక మతములనుండి వాస్తవముల నేర్చి కూర్చినది యైనమత మై యున్నది. ఇంతవ్యత్యాస మునకు హేతు విప్పటివా రంథప్రాయముగా నేదియో యొకమతగ్రంథము దోషరహితమై యమోఘ మైనదని తలంచుటయే. ఈయభిప్రాయము దేవేంద్రనాథునిహృదయము నుండి తొలఁగించి నైచెమసమయమును వెంటనే సంప్రాప్త మయ్యెను.

ఈవిషయ మిట్లుండఁగా నాకాలములోఁ బశ్చిమదేశములనుండి యీదేశమునకు వచ్చియున్నక్రైస్తవమతబోధకులు తమయావచ్ఛక్తులను వినియోగించి హిందువులను దమమతస్థులనుగా మార్చవలెనని విశ్వప్రయత్నములను జేయుచుండిరి. ఇట్లు తమకార్యమందు వారు కూళతనమునఁ గొంత జంకు లేనివారై చోరకిరాతకృత్యములకు సైత మొడిగట్టి నీతివిదూరులై హిందూబాలకులను బాలికలను గూడ వారి వారి తల్లిదండ్రులయనుమతి లేకయే యెత్తుకొనిపోయి, ధనాదికములను జూపి యాశ గొల్పి తమమతములోఁ గలుపుకొనుచుండిరి. ఒకనాఁడు రాజేంద్రనాథసర్కారను నతఁడు దేవేంద్రనాథునికడ కరిగి తనభార్య ప్రోద్బలమునఁ గ్రైస్తవమతములోఁ గలుపుకొనఁ బడెనదనియు న్యాయాధికారులకడ కేగి విన్నవించినను న్యాయము దొరక లేదనియుఁ దనకుఁ గలిగినవిపత్తును గూర్చి తెలియఁబఱచి కన్నుల నీరు జొటజొట రాల విలపింపఁగా సహజకోమల మగుహృదయము గలదేవేంద్రనాథునిమనసు కరఁగఁగా హిందూసంఘమునకుఁ గలుగనున్నయీప్రత్యక్షక్షయరోగమును క్షతము గావింప నాతనికి వెంటనే దృఢనిశ్చయము కలిగెను. ఈక్రైస్తవదౌర్జన్యములను నిర్మూలించుటకై యతఁడు హిందూబాలురను మిషనరీపాఠశాలల కంపుచున్నంతకాలము నీదురవస్థ తొలఁగిపోనేరదని యెంచి 'హిందూహితార్థివిద్యాలయ' మనుపాఠశాలను స్థాపించుటకై పెద్దజమీందారులసాహాయ్యమునఁ జాల ప్రయత్నములు చేసి శీఘ్రకాలములోనే యాకార్యమును గొనసాగించెను. ఈసందర్భమునఁ బూర్వ మతనిమతాభిప్రాయములను జూచి పరమశాత్రవసమాను లైనపూర్వాచారపరాయణు లందఱు నీతని కమితసహాయ మొనర్చి రని తెలియ వచ్చుచున్నది.

# మానవ సేవ

సీ. [illegible]లేని యజ్ఞానజలధి దాటెడినావ, భావింప మానవసేవ సూవె
సదమలగుణరత్నసమితిఁ గూర్చినత్రోవ, భావింప మానవసేవ సూవె
నిర్వాణనగరికి నిర్మలం బగుత్రోవ, భావింప మానవసేవ సూవె
నిఖిలవిద్యాధరణీరుహంబులచేవ, భావింప మానవసేవ సూవె

గీ. ముదము లొదవించుమర్వంపుబువ్వుతీవ, యఖిలసుఖముల కాకర మైనకోవ
దేశపర మేశ సేవలఁ దెల్పుతోవ, చింత సేయంగ మానవసేవ సూవె.

సీ. దేశాభివృద్ధికి దివ్యసాధన మేది? భావింప మానవసేవ కాదె!
పరమాత్మఁ దెలిపెడిభవ్యసాధన మేది? భావింప మానవసేవ కాదె!
విద్యల నెలకొల్పువిమలసాధన మేది? భావింప మానవసేవ కాదె!
భాగ్యంబు లొనగూర్చుపరమసాధన మేది? భావింప మానవసేవ కాదె!

గీ. ఐకమత్యంబు ప్రబలించునట్టి దేది? ప్రజల నన్యోన్యమైత్రిని పఱచు నేది?
నిఖిలమతసామరస్యంబు నెరపు నేది? చింతసేయంగ మానవసేవ కాదె!

సీ. రాజ్యాధికారులై ప్రజల నేలెడివారు, పరుల సేవించుచు బ్రతుకువారు
అతిభోగభాగ్యంబు లనుభవించెడువారు, తిరిప మెత్తుచు నూరఁ దిరుగువారు
విజ్ఞానవేత్తలై వెలయుచుండెడివారు, కాయకష్టంబున గడపువారు
యాత్మాశ్రమముఁ బూని యలరుచుండెడివారు, సంసారయాత్రను జరపువారు

గీ. ఆర్య క్రైస్తవ బౌద్ధ మహమ్మదీయ, వివిధమతములఁ జేపట్టి వెలయువారు
స్త్రీలు, పురుషులు, వృద్ధులు, బాలకులును, సేయఁ దగినది మానవసేవ కాదె!

సీ. క్రూరదురాచారఘోరాకాంతారంబు భస్మీకృతము జేయు పావకంబు,
అజ్ఞాన మనియెడియంధకారంబును సదమదంబుగఁ జేయుచందమామ,
దారిద్ర్య మనియెడిధారాధరంబును దూరంబుగాఁ దోలుమారుతంబు,
వర్ణభేదంబు లన్ పర్వతపంక్తుల గులగుల్లగాఁ జేయుకులిశధార,
వ్యర్థపారీణతావ్యాధి కౌషధంబు, సోమరితనంబునకుఁ బెద్దసుత్తె పెట్టు
కష్టవారాశి దాటించునట్టినావ, జగతి మానవసేవకు సాటి గలదె?

# భారతోదయము

## ముఖపత్త్రప్రతిమాభివర్ణన.

సీ. ప్రకృతి పరిశ్రమ వ్యవసాయ చిత్రలేఖనములు గాఢనిద్రను వహించె;
వాణిజ్య మొక్కింత త్రాణం జెందిన దయ్యెఁ, బశ్చిమదిక్కునఁ బరపెఁ జూడ్కి;
సంగీత మిష్టపడ సగము మేల్కాంచియుఁ, గనుదమ్ముల నులుముకొనుచు నుండె;
భాగ్యదేవత దన్ను బాయ లేకుండియు, విధివశంబునఁ జేసి విడిచి చనియె;

గీ. తనదుకళ లిట్లు పరవశత్వంబు జెంది
కాంతిహీనంబులై యుండఁ గాంచి, "యకట!
యెట్టిదురవస్థ లాగెఁ జుట్టుముట్టె" ననుచు
భరతమాత కరంబును పరితపించి.

గీ. "అల్లదే! నాదుపాలిభాగ్యంపులక్ష్మి
కరుణఁ దెగఁ గోసి నను బాసి యరుగుచుండె,
దిక్కెవ్వరు నాకిప్డు తెరువు జూప?"
ననుచు నిట్టూర్పు విడుచుచు వనరుచుండె.

గీ. బ్రహ్మసుత మనుపుత్త్రికారత్న మంత
జననిమ్రోలకుఁ జనుదెంచి చనవు మెరయ
"మాతరో! నీదుతనయులు మత్సరంబు
బూనుటను గాదె యీపాట్లు బొందలె నీకు"

గీ. ననుచు, మతభేదములచేతఁ, బెనఁగులాడు
నార్య క్రైస్తవ పార్సి మహమ్మదీయ
నిఖిలజనులకు సఖ్యంబు నెరపుచుండ,
"నైకమత్యము ప్రేమయు నలరుగాత"

గీ. మంచు బుద్ధుఁ డొక్కెఁ డాశీర్వదించుచుండ,
దివిని 'మానవసేవ' యన్ దివిజకాంత
కుసుమమాలిక సద్భక్తి నొసఁగుచుండ,
ప్రవిమలానందమునఁ దేలె భరతమాత.